ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

30-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 360, పేజీలు : 12 వెల : 6.50

సిఎం జగన్ నేడు ఢిల్లీకి 2లో

హురియత్ కేంద్ర కార్యాలయానికి సీల్ 9లో



## ఒడిశా మంత్రిపై ఎఎస్ఐ కాల్పులు

### ఛాతీలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు

### చికిత్స పొందుతూ మంత్రి మృతి

**భువనేశ్వర్, జనవరి 29:** ఎఎస్ఐ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఒడిశా ఆరోగ్యశాఖమంత్రి నబకిషోర్‌దాస్ మృత్యువుతో పోరాడ్తూ తుది శ్వాస విడిచారు. ఝార్సుగుద జిల్లా బ్రజ్‌రాజ్ నగర్‌లోని గాంధీస్క్వేర్‌లో ఆదివారం ఉదయం నబకిషోర్‌దాస్‌పై ఆ రాష్ట్రానికి చెందిన ఎఎస్ఐ కాల్పులు జరిపాడు. ఓ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రి కారులోనుంచి దిగగానే ఎఎస్ఐ తుపాకీ తీసి నాలుగైదు రౌండ్ల కాల్పులు జరిపాడు. కిషోర్ ≫2

## టాప్ సిఎం నవీన్!

### రెండు మూడు స్థానాల్లో కేజ్రీవాల్, మమత

### తాజా సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలోని 30రాష్ట్రాల్లో ఉత్తమ, పరిపాలనా దక్షత కలిగిన సిఎంలను ఎంపికచేసే సర్వేలో ఒడిశాకు చెందిన నవీన్‌పట్నాయక్ ముందువరుసలో ఉన్నారు. ఈ 30 రాష్ట్రాల్లోను 14 రాష్ట్రాలు భారతీయ జనతాపార్టీ సొంతంగాను లేదా మిత్ర పక్షాల సాయంతో ప్రభుత్వాల్లో నడు ≫2

### గ్రామీణాభివృద్ధిలో

# ఉపాధి హామీ కీలకం

### ప్రతి పైరుకోసం బోరు ఏర్పాటు

### పటిష్టంగా మురుగునీటి పారుదల

### రహదారులకు వెంటనే మరమ్మతులు: సిఎం జగన్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ఉపాధి హామీకి పథకానికి కీలకంగా అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పథకం పరిధిలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నాడు, నేడు, రైతు భరోసా కేంద్రాలు, విలేజీ క్లినిక్‌లు తదితరపనులకు అవకాశం ఎక్కువగా ఇస్తోంది. గ్రామీణ కార్మికులు కచ్చితంగా పనిదినాలు కల్పించే దిశలో ఉపాధిహామీని అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంలో ఉపాధి హామీ పనులు అత్యంత నాణ్యాతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. పటిష్టమైన రహదారుల నిర్మాణం, మంచినీటి సరఫరా, గ్రామాల్లో పారిశుధ్యం, స్వచ్ఛా సంకల్పం కార్యక్రమాలు అన్ని నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో సాగునీటి కొరతను అధిగమించేందుకు చిన్న, సన్నకారు రైతాంగానికి చెందిన భూముల్లో జలకళ కింద బోర్లు విస్తారంగా వేయాలన్నారు. ఇందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున రిగ్గు అందుబాటులో ఉండాలన్నారు.

గ్రామీణ వికాసానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమంలో కార్యచరణలోఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్దిష్టవ్యవధిలో పూర్తికావాలన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ రహదారులను దారుణంగా నిర్వహించిందన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణంలోను అలసత్వం ప్రదర్శించిందన్నారు. ఇందుకు భిన్నంగా మన ప్రభుత్వం చేపట్టిన రహదారుల పనులు వేగవంతంగా పూర్తికావాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, జగనన్న పచ్చతోరణం, వైఎస్సాఆర్ జలకళ, గ్రామీణ ప్రాంతాల్లో క్లాప్ కింద కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మ ≫2






### మార్చి రెండోవారంలో

# అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు మార్చి రెండో వారంలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. తొలుత ఈ సమావేశాలను ఫిబ్రవరి నెలాఖరుకు ప్రారంభించి మూడు వారాలకుపైగా నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో మార్చి3.5 తేదిల్లో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ జరుగనుంది. ఈ హడావిడిలో ప్రభుత్వ అధికార యంత్రాంగం ఉంటుంది. ఈ క్రమంలో ఫిబ్రవరిలో సమావేశాలకు కొంత అధికారికపరమైన సహకారం లభించకపోవచ్చు. అందువలన గ్లోబల్ సమ్మిట్ తరువాతనే శాసన సభ సమావేశాలను పూర్తి స్థాయిలో చేపట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందంటున్నారు. మార్చి రెండవ వారంలో సమావేశాలను మొదలు పెట్టి నెలాఖరు వరకు కొనసాగించాలని ప్రభుత్వం అభిప్రాయడుతుంది. ఇందుకు అనుగుణంగా తాజా కార్యచరణను రూపొందిస్తున్నట్లు సమాచారం.

ఇందుకు సంబంధించి ప్రభుత్వరంగ శాఖల నుంచి నివేదికలను సీఎస్ కోరినట్లు సమాచారం ఈ సారి అసెంబ్లీ సమావేశాల్లో న్యాయశాస్త్ర సూచనలకు అనుగుణంగా రూపొందించిన పరిపాలనా వికేంద్రీకరణ బిల్లులతో సహా పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నది.


ఆదివారం శాంతిపురంలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

### జగన్ పాలనలో

## పెరిగిన ఆత్మహత్యలు

### టిడిపి నేత నారా లోకేష్

**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధిక ధరలు, పన్నులతో సిఎం జగన్‌రెడ్డి పేదవాళ్ల రక్తాన్ని పీల్చుతున్నారని రానున్న ఎన్నికల్లో ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం ≫2

## మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ కన్నుమూత


వట్టి వసంత్‌కుమార్ (ఫైల్)

**తాడేపల్లిగూడెం,జనవరి29,ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ (70) శనివారం అర్ధరాత్రి విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసారు. ఆదివారం ఉదయం ఆయన మృత దేహాన్ని స్వగ్రామమైన భీమడోలు మండలం పూళ్ల సమీపంలోని పల్లపూరు గ్రామానికి తీసుకువచ్చారు. పలువురు ప్రముఖులు, అభిమానులు వసంత్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లాలోని సుప్రసిద్ధమైన రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన

### పలువురు ప్రముఖుల నివాళులు

తాత పసల సూర్యచంద్రరావు 1952లో అలంపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా పని చేసారు. ఆంధ్రప్రదేశ్ సంగీత,నాటక అకాడమీ అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా సేవలు అందించారు. వసంత్ తండ్రి వట్టి వెంకటరంగ పార్థసారధి డిసిసిబి ఛైర్మన్‌గా సేవలందించారు. అగ్రికల్చర్ బి.ఎస్.సి.,ఎం.బి.ఏ. పూర్తి చేసిన వసంత్ కొంతకాలం అధ్యాపకునిగా పని చేసారు. రాజశేఖర్ రెడ్డి సహచరునిగా కాంగ్రెస్ పార్టీ రాజకీ ≫2

రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మల సంక్షేమం కోసం
మన జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక..

వరుసగా మూడో ఏడాది..

"జగనన్న చేదోడు"

రాష్ట్ర వ్యాప్తంగా 3,30,145 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ,
దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 330.15 కోట్ల ఆర్థిక సాయాన్ని
పల్నాడు జిల్లా, వినుకొండలో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఈ 3 ఏళ్లలో కేవలం ఈ పథకం ద్వారా మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం
రూ. 927.39 కోట్లు..
ఒక్కొక్కరికీ, ఇప్పటి వరకు అందించిన సాయం రూ. 30,000



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలకు ఏటా రూ. 10,000 చొప్పున నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటికే ఒక్కొక్కరికి రూ. 30,000 ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..




లంచాలకు, వివక్షకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా, గ్రామ/వార్డు సచివాలయాల్లో... అర్హుల జాబితా డిస్‌ప్లే చేసి, సోషల్ ఆడిట్ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక..

ప్రతి ఒక్కరికీ అర్హత ఉంటే మిస్ కాకుండా సాయం అందాలని తపన పడుతున్న జగనన్న ప్రభుత్వం..

అర్హులై ఉండి పొరపాటున, ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ జూన్, డిసెంబర్‌లలో లబ్ధిని అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం..

జగనన్న చేదోడు పథకం క్రింద ఇప్పటి వరకు అందించిన లబ్ధి..

| సంవత్సరం | లబ్ధిదారుల సంఖ్య | సాయం రూ. కోట్లలో |
| --- | --- | --- |
| 2020-21 | 2,98,122 | 298.12 |
| 2021-22 | 2,99,116 | 299.12 |
| 2022-23 | 3,30,145 | 330.15 |
| మొత్తం | | 927.39 |

జగనన్న చేదోడుకు సంబంధించిన సహాయం, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1902 కు కాల్ చేయండి..

వెనుకబడిన తరగతుల సంక్షేమం - జగనన్న ప్రభుత్వ లక్ష్యం...

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు

గమనిక: "జగనన్న చేదోడు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 30 జనవరి, 2023 నాడు ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా వినుకొండలో బటన్ నొక్కి ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం శ్రీనగర్‌లో జోడోయాత్రలో రాహుల్ తదితరులు

# పెరిగిన ఆత్మహత్యలు

≫నారా లోకేష్ శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా మహిళలు, రైతులతో జరిగిన సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతుల మోటర్లకు మీటర్లు తగిలించి రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తున్నారన్నారు. సిఎం జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యలో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. వైఎస్సార్సీ పాలనలో పాడి రైతులు కుదేలయ్యారన్నారు. సహకార డెయిరీలను మూసేశారన్నారు. 650కోట్ల ఆస్తులు గల చిత్తూరు డెయిరీని అమూల్ సంస్థకు కట్టబెట్టారన్నారు. ఆ సంస్థపై ఎందుకంత ప్రేమ? అని ప్రశ్నించారు. పాడి రైతుల పేరిట మూడు వేల కోట్లు అప్పులు తీసుకుని అమూల్‌కు కట్టబెడుతున్నారని విమర్శించారు. సంగం, విజయ, విశాఖడెయిరీలను సైతం అమూల్‌కు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. పాడి రైతులను అన్ని విధాలా గతంలో చంద్రబాబునాయుడు అండగా నిలిచారన్నారు. మరలా అధికారంలో వస్తే రైతులకు రెండురూపాయలకే కిలో గడ్డిని సరఫరా చేస్తామన్నారు.

**రోడ్లపై తిరగాలంటే మహిళలకు భయం**

సిఎం జగన్‌రెడ్డి పాలనలో మహిళలు రోడ్లపై తిరగాలంటే భయపడుతున్నారని నారా లోకేష్ పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో 900మంది మహిళలపై దాడులు జరిగాయని, దిశ చట్టం ఏమైందని ప్రశ్నించారు. అధికారంలో వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన సిఎం జగన్‌రెడ్డి తన బినామీలతో జె బ్రాండ్ మద్యాన్ని విక్రయిస్తూ మహిళల తాళిబొట్లు తెంచుతున్నారని ఆరోపించారు. సిఎం జగన్‌రెడ్డి దోపిడీ విధానాలతో పేద, మధ్యతరగతి మహిళలు ఇబ్బందులకుగురవుతున్నారన్నారు.

## సిఎం జగన్మోహన్‌రెడ్డి నేడు ఢిల్లీకి

**విజయవాడ,జనవరి 29,ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్ నేడు,రేపు ఢిల్లీ పర్యటించబోతున్నారు. ఈ నెల 31 సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి నివాసం నుండి బయలుదేరి 6.45కు ఢిల్లీ చేరుకొంటారు. అక్కడ 1 జనపథ్‌లోని అధికారిక నివాసంలో రాత్రికి బస చేస్తారు. మంగళవారం ఉదయం 10.30 నుండి 5.30 గంటల వరకు ఢిల్లీ లీలా ప్యాలెస్ హోటల్‌లో దౌత్యవేత్తలతో జరుగనున్న ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిడ్ రౌండ్ టేబుల్ సమావేశం-కర్టెన్‌రైజర్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 6.05 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి రాత్రి 8.50 గంగటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.31 ఉదయం నుంచి మధ్నాహం వరకు సీఎం జగన్ పల్నాడులో పర్యటిస్తారు. చేదోడు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 3గంటలకు తాడేపల్లి చేరుకుని కొంత విరామం అనంతరం ఢిల్లీ బయలు దేరతారు.

# చికిత్సకు స్పందిస్తున్న తారకరత్న

### బెంగళూరు నారాయణ.. నిమ్‌హాన్స్ వైద్యుల పర్యవేక్షణలో తారకరత్న

### ఆస్పత్రికి చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్.. కల్యాణ్‌రామ్

### కర్ణాటక ఆరోగ్యశాఖమంత్రి సుధాకర్.. వైద్య నిపుణులతో భేటీ !

**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త:** సినీనటుడు నందమూరి తారకరత్న బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో తీవ్ర గుండెపోటుకుగురై చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఆదివారం ఉదయం తారకరత్న సోదరులు నటులు జూనియర్ ఎన్టీఆర్, నందమూరి కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ సతీమణి నందమూరి ప్రణీత, నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణిలు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. అక్కడ నుంచి నేరుగా నారాయణ హృదయాలయ ఆస్పత్రికి కర్ణాటక సిఎం బొమ్మై సూచనలతో కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్‌తో సహా జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు చేరుకున్నారు. నారాయణ హృదయాలయ వైద్యులతో చర్చించారు. తారకరత్నకు నారాయణ హృదయాలయ వైద్యులతో పాటు నిమ్‌హాన్స్‌కు చెందిన వైద్య నిపుణులు చికిత్స అందిస్తున్నారు. తారకరత్నను కలసిన అనంతరం జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యుడిగా అన్నను చూశానన్నారు.అన్న తారకరత్న చికిత్సకు సహకరిస్తున్నారని అయితే ప్రమాదం నుంచి బయట పడినట్లు చెప్పలేమన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు. నారాయణ, ఎన్‌హెచ్ హాస్పిటళ్ల వైద్యులు అన్నకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన కూడా పోరాడుతున్నారు. వైద్యంతో పాటు ఆయన ఆత్మబలం, మనోబలంతో పాటు అభిమానులు, తాతగారి ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు. త్వరలోనే అన్న త్వరగా కోలుకుని ఇదివరకు లాగే అందరితో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామన్నారు. నటుడు కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ అందరి అభిమానంతో తమ్ముడు త్వరగా కోలుకుని అందరి ముందుకు రావాలని మీరంతా దేవుడ్ని ప్రార్థించాలని కోరారు. కాగా చిన్నపేగునుంచి అధికరక్తస్రావం అవుతుండడంతో పలుశరీర భాగాలకు రక్త ప్రసరణ ఆగినట్లు వైద్యులు పేర్కొన్నట్లు తెలిసింది. మరోపక్క మెదడుకు సంబంధించి సైతం తారకరత్నకు నిమ్‌హాన్స్ వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకు ముందు ఆదివారం ఉదయం నటుడు బాలకృష్ణ సైతం మీడియాతో మాట్లాడారు. ఇంటర్నల్ బ్లీడింగ్ కారణంగా స్టంట్ వేయడం లేదని వైద్యులు చాలా జాగ్రత్తగా మానిటరింగ్ చేస్తూ చికిత్స అందిస్తున్నారన్నారు. నిన్నటితో పోల్చితే ఇవాళ్టికి తారకరత్న మెరుగయ్యాడని మీ ప్రార్థనలు ఫలించి తారకరత్న త్వరగా కోలుకుంటాడని పేర్కొన్నారు.

**తారకరత్న ఆరోగ్యంపై కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

సినీనటుడు నందమూరి తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. స్వయంగా కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్ ద్వారా తారకరత్నకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీస్తున్నారు. ఆదివారం తారకరత్న సోదరులు, నటులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకోగా కర్ణాటక సిఎం ఆదేశాలతో కర్ణాటక ఆరోగ్య మంత్రి సుధాకర్ వారికి స్వాగతం పలికి వారితో పాటు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి వెళ్లారు. తారకరత్న ఆరోగ్యంపై వైద్యులతో చర్చించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న ఆరోగ్యంకు కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు తారకరత్న ఆరోగ్యంపై తెలుసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. నిమ్‌హాన్స్ నుంచి ప్రత్యేక వైద్యులను రప్పించి మంచి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నామన్నారు.

# టాప్ సిఎం నవీన్!

≫స్తోంది. తాజాగా ఇండియా టుడే, సిఓటర్ మూడ్ ఆఫది నేషన్ పోల్ సర్వేలో పదిమంది ముఖ్యమంత్రుల్లో ఆరుగురిపట్ల అత్యంత ఎక్కువ సంతృప్తితో ఉన్నట్లు తేలింది. బిజెపి చెందిన రాష్ట్రాల సిఎంల పనితీరుపై సంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆ తర్వాత బిజెపి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పాలిస్తున్న మూడు రాష్ట్రాల్లో బిజెపి జూనియర్‌భాగస్వామిగా ఉంది. ఇవి కూడా టాప్ రెండుస్థానాల్లో ఉన్నాయి. ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్ మొదటిస్థానంలో ఉంటే ఆయన ప్రాంతీయ పార్టీ బిజు జనతాదళ్‌ను కొనసాగిస్తున్నారు. ఢిల్లీ సిఎం ఆమ్ ఆద్మీపార్టీ సుప్రీమో అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో ఉన్నాడు. రాష్ట్రంలో ఆయనకు బహుళ మెజార్టీ ఉన్నట్లుతేలింది. 69.2 శాతంమంది ఆయన పనితీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. అదే కేజ్రీవాల్‌కు ఆగస్టులోనిర్వహించిన సర్వేలో 58.9శాతం మాత్రమే రేటింగ్‌వచ్చింది. ఇక ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో బిజెపి పరంగా యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ పనితీరుపట్ల పూర్తి సంతృప్తి వ్యక్తంఅయింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమంతా బెనర్జీ ఢిల్లీ, సిఎం కేజ్రీవాల్ లకు రెండుమూడుస్థానాలు లభించాయి. ఉత్తమ ముఖ్యమంత్రిగా వరుసగా నాలుగోసారి సిఎం యోగి నిలిచినట్లు బిజెపి నేత సత్యకుమార్ ట్వీట్‌చేసారు. తర్వాతస్థానాల్లో నితీష్‌కుమార్ కూడా నిలిచారు.



బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్

# ఒడిశా మంత్రిపై ఎఎస్ఐ కాల్పులు

≫ దాస్ ఛాతీలోకి బుల్లెట్లు దూసుకుపోయాయి. అధికారులు వెంటనే ఆయణ్ని ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో భువనేశ్వర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన ఐసియులో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన గుండెతోపాటు ఎడమ ఊపిరితిత్తిలో రక్తస్రావమైందని, దాంతో ఆయణ్ని బతికించేందుకు చేసిన చివరి ప్రయత్నాలు విఫలమయ్యాయని వైద్యులు తెలిపారు. ఎఎస్ఐ జరిపిన కాల్పుల్లో మంత్రి పక్కన ఉన్న ఓ పోలీస్ అధికారితోపాటు ఓ యువకుడికి కూడా బుల్లెట్ గాయాలైనట్లు తెలుస్తోంది. మంత్రిపై కాల్పులు జరిపిన ఎఎస్ఐ పేరు గోపాల్‌దాస్ అని అధికారులు తెలిపారు. అతడు యూనిఫాంలో ఉండి కాల్పులు జరిపాడని అధికారులు పేర్కొన్నారు. అయితే, అతడు కాల్పులు జరిపిన కారణమేమిటన్నది ఇంకా తెలియదు. ఎఎస్ఐని స్థానిక ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై క్రైంబ్రాంచ్‌లోని సీనియర్ అధికారులతో దర్యాప్తునకు ఆదేశించారు. కిషోర్‌దాస్ కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. కిషోర్‌దాస్ 2019 ఎన్నికల్లో ఝార్సుగుడ నుంచి బిజెడి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతకుముందు కిషోర్‌దాస్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. ఎన్నికలకు కొన్ని రోజులముందే ఆయన బిజెడిలో చేరారు.

# వసంత్ కుమార్ కన్నుమూత

≫యాలలో కొనసాగారు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాల పాటు ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గాలలో అనేక కీలక శాఖలకు మంత్రిగా వట్టి వసంత్ కుమార్ పని చేసారు. గ్రామీణాభివృద్ధి, పర్యాటక, యువజన సర్వీసులు శాఖ మంత్రిగా పదవులు నిర్వర్తించారు.

**డిప్యూటీ సిఎం కొట్టు దిగ్భ్రాంతి**

మాజీ మంత్రి వసంత కుమార్ మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వసంత్ ఎనలేని సేవలు అందించారని సంతాప సందేశంలో పేర్కొన్నారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక కీలక శాఖలకు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి జిల్లా అభివృద్ధికి విశేషమైన కృషి చేసారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం తనకుందన్నారు. వసంత్‌మృతితో తాను వ్యక్తిగతంగా మంచి మిత్రుడిని కోల్పోయానని విచారం వ్యక్తం చేసారు. జిల్లా రాజకీయాలకు ఆయన మృతి తీరని లోటని నివాళులు అర్పించారు. వసంత్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

**జర్నలిస్టుల స్నేహశీలి : సోమసుందర్**

మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ జర్నలిస్టుల స్నేహశీలి అని ఐ.జె.యు. జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎ.పి.యు.డబ్ల్యు.జె. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వాధ్యక్షుడు డి.సోమసుందర్ అన్నారు. వసంత్ మృత దేహాన్ని ఆదివారం ఆయన స్వగ్రామం మల్కిమహ్మద్‌పురం (పల్లపూరు)లోని ఆయన నివాసంలో సోమసుందర్ సందర్శించి ఏపీయూడబ్ల్యుజే తరపున ఘనంగా నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ మీడియాతో ఎంతో స్నేహ, సౌభ్రాతృత్వభావనతో ఉండేవారని, రాజశేఖర్ రెడ్డి హయాంలో జర్నలిస్టు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో ఏపీయూడబ్ల్యూజే చేసిన కృషికి నిరంతరం తోడ్పాటు ఇచ్చారని గుర్తు చేసారు. మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ మృత దేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు. సీనియర్ నేతలు కె.వి.పి.రామచంద్ర రావు, ఎన్.రఘువీరారెడ్డి, పితాని సత్యనారాయణ, పిల్లి సుభాష్ చంద్రబోస్; ఉండవల్లి అరుణ్ కుమార్, కొట్టు విశాల్ తదితరులు వసంత్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:29/01/23

| DAY - SINGAM SERIES Dr No:171 | DAY - KUIL SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 173649 | 1st Prize Rs.100000/- 936482 |
| 2nd Prize Rs.7000/- 58525 | 2nd Prize Rs.7000/- 37477 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06267 13293 35203 49372 66050 | 02287 08089 18483 23057 66932 |
| 68465 73053 87388 98430 99096 | 68745 68772 69111 70789 83382 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0283 2522 3044 3346 5593 6451 7239 | 2080 2809 4668 5646 6163 6479 6588 |
| 7531 8380 9944 | 8502 8634 9774 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1692 3464 3579 3910 4244 4612 5212 | 2741 2955 3250 4358 5160 6735 7025 |
| 5236 5366 8715 | 8379 8399 9308 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 1141 2636 4073 5902 7035 9046 | 0058 1549 3129 4300 6493 8302 9174 |
| 0172 1149 2655 4128 6052 7160 9071 | 0071 1570 3218 4451 6730 8323 9426 |
| 0219 1387 2874 4145 6054 7501 9291 | 0109 1575 3348 4583 6771 8420 9434 |
| 0334 1481 3079 4213 6135 7593 9427 | 0120 1613 3476 4710 6913 8436 9452 |
| 0338 1521 3113 4386 6255 7630 9548 | 0161 1844 3551 4819 7115 8477 9541 |
| 0394 1528 3115 4584 6309 7706 9638 | 0176 1858 3615 4849 7164 8520 9566 |
| 0395 1653 3121 4657 6376 7977 9719 | 0250 1963 3754 4999 7278 8542 9604 |
| 0550 1744 3266 4780 6463 8038 9880 | 0519 2109 3766 5187 7325 8589 9686 |
| 0675 1801 3507 4943 6507 8359 9957 | 0616 2386 3825 5199 7601 8606 9820 |
| 0806 1869 3510 5228 6612 8439 9995 | 0701 2446 3838 5390 7621 8693 9927 |
| 0874 1881 3525 5303 6697 8674 | 0793 2463 3957 5492 7783 8873 |
| 0878 1925 3708 5610 6772 8685 | 0907 2767 4052 5547 7802 8991 |
| 0908 1999 3754 5648 6819 8768 | 1103 2796 4140 6029 7903 9032 |
| 1045 2263 3872 5663 6944 8896 | 1121 2820 4181 6139 7941 9113 |
| 1108 2567 3959 5762 7017 8985 | 1309 3004 4206 6377 8272 9127 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:29/01/23

| DAY - ROSA SERIES Dr No:171 | DAY - DEAR SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 364894 | 1st Prize Rs.100000/- 863125 |
| 2nd Prize Rs.7000/- 55083 | 2nd Prize Rs.7000/- 62129 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02684 13664 16602 32617 39180 | 00028 25812 31231 32357 37878 |
| 60641 62667 64412 68516 71474 | 38275 41339 43869 55101 87263 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0092 0152 0171 2548 3840 4850 5381 | 1186 2014 2808 3219 3222 4056 4147 |
| 6239 7537 7881 | 5027 9039 9192 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0204 0751 1177 2540 2739 3413 3414 | 0448 1229 2588 3491 3688 4899 5667 |
| 5782 6594 8279 | 6784 6853 8531 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0199 1670 3009 4803 6294 7442 8838 | 0080 1653 2871 4451 6307 7593 9081 |
| 0272 1721 3125 4994 6483 7516 8996 | 0124 1657 2887 4597 6541 7697 9215 |
| 0348 1785 3200 4999 6537 7668 9093 | 0176 1696 2915 4637 6542 8038 9225 |
| 0351 1810 3647 5065 6681 7771 9150 | 0196 2054 2930 4845 6553 8114 9233 |
| 0379 2411 3669 5236 6685 7791 9215 | 0231 2075 3248 4908 6573 8153 9299 |
| 0394 2459 3682 5239 6716 7861 9424 | 0451 2097 3345 4978 6669 8159 9609 |
| 0663 2547 3700 5292 6972 7962 9428 | 0568 2273 3530 4990 6728 8209 9648 |
| 0749 2597 3724 5306 7056 8092 9455 | 0726 2334 3619 5042 6747 8220 9701 |
| 0913 2642 3808 5340 7086 8121 9491 | 0800 2411 3895 5168 6794 8280 9724 |
| 1034 2681 3847 5384 7174 8446 9561 | 0946 2429 3928 5322 7101 8329 9749 |
| 1089 2688 3910 5528 7213 8636 | 1176 2515 3943 5592 7195 8352 |
| 1091 2755 3975 6070 7286 8644 | 1329 2673 4058 5637 7217 8390 |
| 1182 2863 4346 6122 7299 8700 | 1415 2745 4132 5680 7330 8433 |
| 1517 2923 4472 6170 7302 8717 | 1526 2775 4320 5872 7344 8792 |
| 1524 2939 4584 6214 7418 8721 | 1564 2813 4349 6071 7436 9036 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:29/01/23

| DAY - THANGAM SERIES Dr No:171 | DAY - VAIRAM SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.100000/- 234267 | 1st Prize Rs.50000/- 457328 |
| 2nd Prize Rs.7000/- 33270 | 2nd Prize Rs.7000/- 14759 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05482 23208 27463 43106 63215 | 26270 30790 30966 33346 50887 |
| 68809 73395 73985 76504 97945 | 65469 68600 74404 77855 78323 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0584 0785 4229 4857 5578 5665 6367 | 0010 0256 0924 1164 1606 1697 4770 |
| 8523 9351 9883 | 5599 8916 9017 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1367 1408 1930 3169 3250 4749 5133 | 0029 0505 1116 2784 5353 6618 6654 |
| 5568 5687 6312 | 7143 8338 8781 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1856 3565 4605 5619 6799 9141 | 0200 1632 3662 4826 6602 7557 9047 |
| 0091 1947 3571 4632 5796 6840 9147 | 0235 1633 3778 4986 6759 7625 9297 |
| 0217 1973 3679 4707 5875 6960 9377 | 0384 1796 3813 5455 6802 7877 9363 |
| 0235 2264 3718 4764 6037 7182 9419 | 0552 1853 3821 5458 6836 7897 9409 |
| 0403 2363 3889 4890 6123 7347 9493 | 0565 2553 3939 5496 6837 8059 9435 |
| 0547 2554 3896 4906 6161 7408 9557 | 0737 2591 3999 5554 6850 8139 9442 |
| 0571 2665 3963 5049 6240 7577 9580 | 0769 2623 4117 5778 6874 8177 9619 |
| 0659 2771 4022 5071 6408 7822 9669 | 1137 2911 4150 5784 6895 8189 9626 |
| 1052 2824 4087 5199 6420 8089 9853 | 1187 3185 4194 5871 7154 8233 9636 |
| 1175 3185 4234 5217 6555 8141 9890 | 1315 3193 4220 6108 7161 8442 9902 |
| 1195 3187 4260 5297 6581 8256 | 1389 3235 4338 6225 7176 8557 |
| 1261 3246 4287 5406 6720 8470 | 1481 3387 4525 6345 7193 8559 |
| 1582 3257 4344 5497 6739 8588 | 1573 3426 4581 6449 7233 8610 |
| 1602 3272 4513 5515 6780 8848 | 1615 3515 4784 6543 7311 8891 |
| 1836 3559 4543 5541 6796 9037 | 1620 3599 4812 6569 7433 8912 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:29/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:171 | DAY - MANI SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 341811 | 1st Prize Rs.50000/- 983443 |
| 2nd Prize Rs.7000/- 81010 | 2nd Prize Rs.7000/- 10735 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09234 16093 20297 34363 44151 | 05008 10532 18191 28837 39691 |
| 64395 65231 84642 92911 95354 | 52284 56478 73633 80976 86016 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0816 1131 1238 1573 1616 2854 4658 | 0009 1882 3177 3286 5095 5815 7793 |
| 6891 6983 9025 | 9144 9699 9799 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0728 0885 1053 2466 4499 5121 5148 | 0619 1617 3272 5602 5816 6193 7402 |
| 5960 9222 9361 | 8238 8479 9926 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0115 1368 3227 4889 5998 7549 8924 | 0414 1836 3069 4772 7063 8861 9399 |
| 0265 1457 3359 4937 6064 7649 8925 | 0617 1900 3338 5035 7191 8890 9442 |
| 0424 1459 3363 4974 6156 7704 8940 | 0792 2080 3399 5071 7200 8981 9446 |
| 0440 1708 3737 5126 6202 7805 9013 | 0838 2211 3691 5131 7223 8987 9498 |
| 0579 1840 3826 5138 6242 7816 9028 | 0874 2234 3718 5239 7260 9010 9552 |
| 0592 2316 3953 5368 6415 7842 9212 | 0926 2332 3757 5615 7283 9060 9658 |
| 0635 2365 3988 5451 6567 7866 9580 | 0988 2396 3829 5797 7390 9152 9663 |
| 0745 2425 4035 5665 6782 8117 9871 | 1095 2425 3832 6131 7486 9182 9730 |
| 0754 2429 4141 5698 6796 8172 9923 | 1096 2507 4131 6373 7599 9211 9744 |
| 0887 2586 4183 5714 7064 8209 9968 | 1208 2684 4135 6420 7829 9214 9993 |
| 0896 2653 4184 5772 7092 8217 | 1357 2718 4299 6506 8040 9221 |
| 0969 2661 4331 5847 7100 8251 | 1482 2792 4324 6533 8216 9241 |
| 1019 2699 4353 5873 7244 8352 | 1524 2847 4374 6678 8509 9298 |
| 1128 2785 4386 5884 7313 8395 | 1544 2976 4588 6870 8589 9333 |
| 1340 3120 4854 5985 7383 8753 | 1832 3029 4619 6985 8637 9393 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:29/01/23

| DAY - KUMARAN SERIES Dr No:171 | DAY - VISHNU SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.50000/- 728722 | 1st Prize Rs.50000/- 847327 |
| 2nd Prize Rs.7000/- 53450 | 2nd Prize Rs.7000/- 63731 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06197 15386 44431 45592 64117 | 17999 26123 31146 58290 75837 |
| 68244 70696 73817 92914 96795 | 77827 82559 84720 87849 94945 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1411 1805 4096 6394 7358 7526 7531 | 1908 2368 2937 4431 5865 6569 7681 |
| 7658 8504 8984 | 9136 9518 9649 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0513 0673 2033 2345 3831 5734 5812 | 0086 3567 3643 4311 7355 8130 8256 |
| 7394 7725 9206 | 8342 8884 9262 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0262 1283 2507 4396 5954 7711 9103 | 0034 1406 2835 5068 6167 7835 9298 |
| 0429 1440 2520 4436 6281 7764 9228 | 0057 1528 2873 5168 6269 7880 9456 |
| 0485 1529 2561 4639 6287 7878 9322 | 0155 1620 2965 5322 6290 7924 9480 |
| 0796 1585 2726 4708 6539 8012 9420 | 0165 1817 3077 5383 6605 8086 9610 |
| 0814 1631 2896 4860 6738 8053 9427 | 0190 1819 3385 5494 6645 8106 9643 |
| 0829 1641 3176 4940 6781 8203 9497 | 0320 1880 3423 5541 6730 8233 9670 |
| 0924 1675 3447 5057 6810 8237 9761 | 0359 1902 3472 5554 6808 8251 9693 |
| 0938 1711 3559 5151 6933 8407 9909 | 0482 2255 3479 5596 6903 8413 9786 |
| 0946 1717 3724 5157 7130 8500 9940 | 0835 2264 3668 5605 6913 8446 9904 |
| 1010 1812 3886 5250 7316 8618 9960 | 1007 2332 3719 5828 7046 8605 9973 |
| 1061 1818 3891 5260 7422 8715 | 1010 2469 3727 5936 7114 8679 |
| 1128 1993 3971 5511 7479 8851 | 1011 2650 3900 5961 7297 8741 |
| 1182 2257 3977 5568 7555 8895 | 1082 2719 4246 5981 7598 8919 |
| 1237 2378 4250 5595 7564 8937 | 1243 2731 4693 6022 7718 9223 |
| 1239 2443 4281 5640 7585 8940 | 1353 2804 4993 6068 7784 9279 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:29/01/23

| SWARNALAXMI SERIES Dr No:171 | DAY - LION SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351760 | 1st Prize Rs.50000/- 237148 |
| 2nd Prize Rs.7000/- 84221 | 2nd Prize Rs.7000/- 72958 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16882 27103 27935 38202 49439 | 15436 26243 37539 48512 59159 |
| 51324 62475 73627 84579 95912 | 59459 61735 72482 83336 94367 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4479 5293 5404 5518 5537 6630 7664 | 0770 1889 2116 2492 5440 6028 6838 |
| 8006 8866 9768 | 7390 7652 9321 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1117 2902 4089 4198 4853 4872 6384 | 2869 2932 4898 4916 6743 6791 8573 |
| 8127 8286 9861 | 8619 8779 9795 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0155 1271 3273 4629 5929 7274 8620 | 0752 2079 3024 4719 6447 7611 8930 |
| 0157 1596 3436 4658 5953 7554 8663 | 0788 2146 3090 4944 6595 7674 9021 |
| 0249 1608 3447 4699 6176 7563 8829 | 0907 2181 3252 4994 6633 7887 9221 |
| 0452 1674 3537 4741 6195 7630 9078 | 0922 2211 3273 5118 6673 7904 9285 |
| 0458 1681 3606 4796 6336 7667 9317 | 0948 2217 3483 5277 6682 7963 9597 |
| 0527 1926 3634 4879 6350 7785 9563 | 1060 2357 3598 5550 6693 8110 9606 |
| 0538 2111 3728 4901 6490 7847 9637 | 1174 2370 3672 5577 6862 8165 9634 |
| 0544 2118 3849 4994 6703 7856 9745 | 1235 2478 3673 5656 6915 8332 9744 |
| 0570 2192 3909 5084 6851 7894 9808 | 1534 2484 3795 5828 6919 8408 9822 |
| 0710 2233 3963 5129 6878 7927 9895 | 1721 2691 3837 5920 7028 8590 9930 |
| 0869 2253 4042 5223 6883 8144 | 1760 2762 3945 5944 7122 8600 |
| 0936 2298 4295 5479 6976 8374 | 1762 2804 4277 5966 7287 8656 |
| 0991 2415 4452 5499 6987 8477 | 1844 2843 4554 6102 7497 8723 |
| 1142 2696 4526 5735 7041 8548 | 1869 2972 4601 6317 7585 8749 |
| 1217 3078 4558 5848 7238 8602 | 1875 3021 4636 6444 7605 8910 |

# ఉపాధి హామీ కీలకం

≫త్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర కార్యక్రమాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు పలు కీలకాదేశాలు జారీ చేసారు.ఎక్కడైనా ప్రాధాన్యతా క్రమంలో ఉపాధి హామీని చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైఎస్సాఆర్ హెల్త్‌క్లినిక్, వైఎస్సాఆర్ డిజిటల్ లైబ్రరీల నిర్మాణాల పూర్తికి ఉపాధి హామీ పథకం పరిధిలో పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.అమూల్ పాల సేకరణ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగన కార్యచరణతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.బీఎంసీయూలను పూర్తి చేయాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రయారిటీ క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగిన కార్యచరణతో ముందుకు సాగాలన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంపై సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహిస్తూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, ప్రాసెస్టలపై అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.వివిధ గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ప్రత్యేక సర్వే ద్వారా గుర్తించిన అధికారులు అటువంటి ప్రాంతాలు దాదాపు 500ల వరకు గతంలో అధికారుల ఇచ్చిన నివేదికలను అనుసరించి పురోగతి తెలిపాలన్నారు..ఇక్కడ సాయిల్ బయోట్రీట్‌మెంట్,వెట్ ల్యాండ్ ట్రీట్‌మెంట్, వేస్ట్ స్టెబిలైజేషన్ పాండ్స్ తదితర పద్ధతుల్లో శుద్ధికి ప్రణాళికను అధికారులు సిఎం జగన్మోహనరెడ్డి అధికారులు నివేదికలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. నిర్దేశిత పనులను వెంటనే చేపట్టాలన్నారు. వీటన్నింటిని పూర్తి చేయడానికి వ్యవధిని నిర్దేశించుకుని. పనులు పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. కమ్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ నిర్వహణపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.నివాస ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందాలన్నారు.ఎఫ్ఎస్‌టీపీ ప్లాంట్లు ఏర్పాటుపైన ప్రణాళికను సీఎం జగన్‌కు అధికారులు వివరించారు.వీటి నిర్వహణపైన దృష్టి పెట్టాలన్నారు.వైఎస్సార్ జలకళపైన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక రిగ్గును అప్పగించాలన్నారు. ఆ రిగ్గు ద్వారా రైతులకు బోర్లు వేయాలన్నారు. దీని వల్ల బోర్లు వేసే క్రమంగా ముందుకు సాగుతుందన్నారు. బోరువేసిన వెంటనే మోటారును బిగించాలన్నారు. రోడ్ల నిర్మాణ,నిర్వహణ చాలా కీలకంశంగా గుర్తించాలని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.గత ప్రభుత్వ హయంలో రోడ్ల నిర్మాణాన్ని, మరమ్మత్తులను పూర్తిగా గాలికొదిలేసారన్నారు. విస్తారమైన వర్షాలు కారణంగా తమ ప్రభుత్వం వచ్చిన తరువాతరోడ్లు బాగా దెబ్బతిన్నాయన్నారు. వాటిని తక్షణం మరమ్మత్తులు చేయించి,ఉపయుక్తంలోకి తీసుకుని వచ్చామన్నారు.గత ప్రభుత్వం క్రమం తప్పకుండా చేయాల్సిన రోడ్ల నిర్వాహణను వదిలేయడంతో అన్ని రోడ్లను ఒకే సారి నిర్మించి,మరమ్మత్తు చేయాల్సివచ్చిందన్నారు. ఈ సారి రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలన్నారు. భవిష్యత్తులో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వాహణపై అత్యుత్తమ కార్యచరణ ఉండాలన్నారు. ఏదశలో కుడా నిర్లక్ష్యానికి గురికాకుండా క్రమం తప్పకుండా మెయింటైనెన్స్ పనులు నిర్వహించాలన్నారు.

జగనన్న కాలనీల్లో రక్షిత మంచినీటి సరఫరా జరుగాల్సివుందన్నారు. ఇందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేనాటికి అక్కడ మౌళిక సదుపాయాలు ఏర్పాటుపైన ధ్యాస పెట్టాలన్నారు. గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. జగనన్న కాలనీల్లో అంతర్గత దారులు, ఇతర మౌళిక సదుపాయాలు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.ఈ కాలనీలన్ని ప్రత్యేక ఊర్లుగా అభివృద్ధి చెందాలన్నారు. పాఠశాలలు, విలేజీ క్లినిక్కులు,ఇతర సదుపాయాలు, ముఖ్యంగా డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా ఉండాలన్నారు.జాతీయ స్థాయిలో ఇప్పటికే లక్ష్యాలను అదిగమించి ఉపాధి హామీని నిర్వహిస్తున్నామన్నారు.

జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ(అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను,అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం,పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీలంటే ఇళ్ల సుముహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు.ఇవి ముమ్ముందు గ్రామాలు,నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్థ విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా కార్యచరణను చేపట్టాలన్నారు.ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.

## వారం - వర్జ్యం

**30-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
నవమి మ.01-50; కృత్తిక రా.01-23
వర్జ్యం మ.12-58 ల 02-37
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మిథునం:** భూ వివాదాలు తీరుతాయి. ప్రారంభించిన పనులు పూర్తవుతాయి.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆదాయానికి మించిన ఖర్చులు.

**సింహం:** సాహస నిర్ణయం అమలు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ వున్నా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**తుల:** స్థిరాస్థి కొనుగోలు చేసే సూచనలు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృశ్చికం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు.సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** సోదరుల మధ్య ఐక్యత లోపిస్తుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.120కోట్లతో ఎస్వీ మ్యూజియంలో 3డి ప్రదర్శన



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం, ఆనందనిలయంలో కొలువైన మూడునామాల శ్రీవేంకటేశ్వరుని లక్షలాదిమంది భక్తులు వీక్షించినంత అనుభూతి కలిగేలా తిరుమలలోని పురాతన ఎస్వీ మ్యూజియం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మ్యూజియంలో వడ్డీకాసుల వేంకటేశ్వరుడి వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపేందుకు టాటా సంస్థ సహకారంతో 120కోట్ల అంచనాలతో అభివృద్ధి పనులు మొదలయ్యాయి. పురాతనకాలం నాటి కళాకృతులు, యుద్ధసామాగ్రి, పాత్రలు, దేవదేవుడికి అలంకరించి కొంతకాలంగా భద్రపరిచిన ఆభరణాలను 3డి విధానంలో వీక్షించి అనుభూతిచెందేలా ఎంతగానో తీర్చిదిద్దుతున్నారు. శ్రీవారి ఆభరణాల విశిష్టత తెలిపేలా ఎస్వీ మ్యూజియాన్ని టిటిడి సరికొత్తగా తీర్చిదిద్దుతోంది. తిరుమలలోని ఎస్వీ మ్యూజియంలో వేలాది పురాతన కళాకృతులు ఉన్నాయి. వీటన్నింటినీ గురించి భక్తులకు తెలిపేందుకు వీలుగా కంటెంట్‌ను టాటా సంస్థకు అప్పగించారు. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులు ఇష్టదైవం వెంకన్న దర్శనానంతరం ఖచ్చితంగా మ్యూజియం సందర్శించేలా తీర్చిదిద్దుతున్నారు. మ్యూజియంలో గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి,రెండవ అంతస్థుల్లో కళాకృతులు ప్రదర్శనకు ఉంచనున్నారు. ఇప్పటికే ఈ పనులు విషయంపై పూర్వ టిటిడి ఇఓలు అనిల్‌కుమార్‌సింఘాల్, డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పూర్వ జెఇఓ కెఎస్ శ్రీనివాసరాజు,ప్రస్తుత ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులు మరింత వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. మ్యూజియంలో కొన్ని వందల సంవత్సరాలక్రిందటి పురాతన విలువైన వస్తువులు ఉండటంతో వీటిని భవిష్యత్ తరాలవారికి తతెలిసేలా భద్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. నిత్యం ఏడుకొండల వేంకటేశ్వర స్వామినిఆనందనిలయంలో దర్శించుకున్న భక్తులకు అదే అనుభూతి కలిగించేలా మ్యూజియం అభివృద్ధి చేయడం వల్ల ఆలయంలో చిన్నచిన్న అసౌకర్యానికి గురైన భక్తులకు ఆ లోటు కనిపించకుండా అనుభూతి చెందేలా మ్యూజియం ఉండేలా చూస్తున్నారు. దాదాపు నాలుగువేలవరకు పురాతన వస్తువులు మ్యూజియంలో ఉన్నాయి.

వీటన్నిటినీ ఎనిమిది గ్యాలరీల్లో ఉంచి ప్రదర్శనకు సిద్ధం చేస్తున్నారు. ఏడుకొండలవాడికి రాజులకాలం నుంచి బ్రిటీష్ ప్రభువులు ,భక్తులు పలురకాలుగా కానుకలుగా సమర్పించుకున్న బంగారు,వజ్ర ఆభరణాలను కూడా మ్యూజియంలో 3డి విధానంలో ప్రదర్శించనుండటం ప్రత్యేకతగా నిలవనుంది. దశావతారాల ప్రతిరూపాలు కూడా ఇందులో పొందు పరుస్తున్నారు. ప్రస్తుతం ఎస్వీమ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నారు. ప్రతిరోజూ కూడా స్వామివారి ఆభరణాల 3డి ఇమేజ్ ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. మరి రానున్న వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఈ మ్యూజియంను అధునాతనంగా తీర్చిదిద్దే పనులు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నారు.

# ఇస్రో సరికొత్త ప్రయోగానికి మళ్లీ ఏర్పాట్లు

## రీయూజబుల్ రాకెట్లలో ఇది మరో శకం

### మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి సిద్ధమవుతున్న శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), జనవరి 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రీయూజబుల్ రాకెట్ల తయారీకి కొన్ని సరికొత్త ముందస్తు ప్రయోగాలు చేపడుతోంది. ఇందులో భాగంగా మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. గత నవంబర్‌లోనే ఇటువంటి ప్రయోగం జరగాల్సి ఉండగా, అనివార్య కారణాలతో వాయిదా పడింది. ఇప్పుడు కూడా ఈ ప్రయోగం ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ఖచ్చితమైన తేదీ వివరాలు తెలియలేదు. అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన రాకెట్లను మళ్లీ పునర్వియోగించుకోవడానికి ఈ తరహా ప్రయోగాలు ఉపయోగపడతాయి. సమయంతో పాటు ఖర్చు కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్న కారణంగా పునర్వినియోగ రాకెట్ల వైపు ఇస్రో దృష్టిపెట్టింది. ఇప్పటికే నాసా అనేక రాకెట్ల ప్రయోగాలలో పునర్వినియోగ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఆ తరహాలోనే మనం కూడా ఇటువంటి రాకెట్ల తయారీ అవసరాన్ని గుర్తించి వివిధ పరిశోధనలు, ప్రయోగాలు చేపడుతోంది. ఇప్పటికే శ్రీహరికోట నుంచి ఆర్‌ఎల్‌వి టిడి తదితర ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది.

అయితే ఆ ప్రయోగాలు షార్ నుంచి చేపట్టినప్పుడు ఆకాశానికి వెళ్లిన రాకెట్ పరికరాలు సముద్రంలో క్షేమంగా పడితే షిప్‌ల ద్వారా వాటిని భూమికి చేరవేసి తిరిగి ఆ పరికరాలతో రాకెట్లు తయారు చేసుకునే అవసరాన్ని చాటిచెప్పారు. ప్రస్తుతం ఇలా కాకుండా రన్‌వే ల్యాండింగ్‌కి సిద్ధమవుతున్నారు. ఇస్రో ప్రధాన కార్యాలయం ఉన్న బెంగళూరుకు సమీపంలోని చిత్రదుర్గలో హెలికాప్టర్ ద్వారా రాకెట్ ప్రయోగం చేసి తిరిగి భూమికి క్షేమంగా చేర్చడం ఈ ప్రయోగ లక్ష్యం. రన్‌వే ఇందులో కీలక పాత్ర పోషిస్తుంది. హెలికాప్టర్‌ను ఇండియన్ నేవీ వారు సమకూర్చుతున్నట్లు తెలిసింది. రాకెట్ లాంటి పరికరాన్ని హెలికాప్టర్ ద్వారా ఆకాశంలోకి పంపించి తిరిగి పారాచూట్ల సహాయంతో అత్యంత నెమ్మదిగా భద్రంగా రన్‌వేకు చేర్చితే ఈ ప్రయోగం విజయవంతమైనట్లు లెక్క. అది జరిగితే రాకెట్లు కూడా అంతరిక్షంలో చేరిన తర్వాత ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన వెంటనే రాకెట్‌లోని కీలక భాగాలు తిరిగి క్షేమంగా భూమికి చేర్చే అవకాశం ఉంటుంది. ఈ విధంగా జరిగినప్పుడు మానవ సహిత ఉపగ్రహాల ప్రయోగాల సమయంలోనూ శాస్త్రవేత్తలకు ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని నమ్ముతున్నారు. దీనికితోడు ఇటీవల విభిన్న రాకెట్లను పదేపదే ప్రయోగించడం వల్ల క్షేమంగా వాటిని భూమికి చేర్చి ఎక్కువ సంఖ్యలో మళ్లీ రాకెట్లు దేశ విదేశీ ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్ల గలిగే సామర్థ్యాన్ని ఇస్రో అందిపుచ్చుకుంటుంది. ప్రైవేటు రాకెట్ల తయారీ, ప్రయోగాలు కూడా మొదలైన కారణంగా ఇటువంటి రీయూజబుల్ ప్రయోగాలకు భవిష్యత్‌లో మరింత ప్రాధాన్యత ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.



ఇస్రో జరపనున్న సరికొత్త ప్రయోగం ఇలా...

TTDevasthanams
TTD Official

## "టిటిదేవస్థానమ్స్" కొత్త మొబైల్ యాప్‌కు అనూహ్యస్పందన

### 24గంటల్లో 10లక్షల యూజర్లు డౌన్‌లోడ్

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చే దేశవిదేశాల్లోని భక్తులకు మరింత సులభంగా స్వామిదర్శనం, సేవలు, వసతి తదితర వివరాలు భక్తుల అరచేతిలో తెలుసుకునేలా రూపొందించిన "టిటిదేవస్థానమ్స్" కొత్త మొబైల్ యాప్‌కు అనూహ్యస్పందన లభించింది. ఈ యాప్ ఆవిష్కరించిన 24గంటల్లో సుమారు 10లక్షలపైచిలుకు యూజర్లు మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ఐటి చరిత్రలో ప్రత్యేకతగా చెబుతున్నారు. ఈ యాప్ ద్వారా సామాన్యభక్తులకు కూడా తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం, శ్రీవారి సేవ బుక్‌చేసుకునే వెసలుబాటు కల్పించారు. ఈ యాప్‌ను శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి,టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆవిష్కరించిన విషయం విదితమే. ఈ మొబైల్ యాప్‌ద్వారానే దర్శనం, వసతి సౌకర్యాలతో బాటు విరాళాలు కూడా అందించే సదుపాయం కల్పించారు. తిరుమలకు సంబంధించిన సమస్తసమాచారం ఈ యాప్‌లో ఉంది. భక్తులు లాగిన్ కావడానికి యూజర్ నేమ్‌తోబటు ఓటిపి ఎంటర్‌చేయాల్సి ఉంటుంది. కంప్యూటర్ వాడటం తెలియని వారు కూడా వినియోగించేందుకు వీలుగా ఈ ప్రపంచస్థాయి యాప్‌ను రూపొందించారు.

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరి 13 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో అధికారులు పరుగులు తీస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ఆచరిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయంలో ఆహ్వాన పత్రికలను ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు, కొందరు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాగా ఆవిష్కరించారు. సాధారణంగా ఈ కార్యక్రమాలను హంగామాగా గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా నిర్వహించటం ఆనవాయితి. గత ఏడాది శివరాత్రికి ముందు ధర్మకర్తల మండలి లేదు. దాంతో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఆవిష్కరించారు.ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉంది. అయితే ఇప్పటికే ఆలస్యం అయ్యిందని ఆహ్వాన పత్రికలను దూర ప్రాంతా ల్లోని వారికి అందజేయాలని శాసనసభ్యుడు కానీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ లేకుండానే నిరాడం బరంగా అదికారులు ఆవిష్కరించారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

### ఉత్తరభారత దేశ కల్కిభక్తులతో కిట కిట



**శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఓ వైపు ఆదివారం మరో వైపు శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని కల్కి ఆశ్రమంలో కల్కి, అమ్మాభగవాన్ దర్శనం అవకాశం (ఉత్తర భారత దేశం) కల్పించటంతో కిటకిట లాడారు. పక్కనే సోమవారం కావటంతో కావటంతో పూజలు చేయించుకోవటానికి భక్తులు కిటకిట లాడారు. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు సూచనలతో భక్తులకు ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా ఏర్పాటు చేసారు. ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు మరోవైపు ఉత్సవాలు ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు. అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా.

ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిటలాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ మోహన్ వారిసహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలిసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.ఆదివారం ఇఓ ఎఇఓ విశాఖపట్టణానికి వెళ్లగా ఇక్కడ టెంపుల్ ఇన్స్పెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు.

**భక్తుల ఇక్కట్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడిచేస్తున్నారు. ఆలయంలో అడుగుపెట్టినప్పటి నుంచి దళారులు జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్నారు. దళారి వ్యవస్థను కట్టడి చేసే పరిస్థితిలేదు. ఇక్కడి దళారులు రాజకీయ నాయకుల నీడలో ఉండటంతో అధికారులు స్పందించే పరిస్థితిలేదు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపులేదు. ఎవరికి తోచిన విధంగావారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృతప్రచారంఉన్నా భక్తులు గుర్తించలేకున్నారు. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

# గిరిజన విద్యార్థి వైద్యసేవలకు ఎమ్మెల్యే కృషి



కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గిరిజన విద్యార్థి

**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త:** పుట్టినప్పటి నుండి తలపెద్దదిగా అయ్యి హైడ్రోసిపలసిస్ వ్యాధితో బాధపడుతూ తల్లిదండ్రులు లేని గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన విద్యార్థి వైద్యసేవలకు సహకారం అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్రాసిన లేఖపై సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహకారం అందించడానికి స్పందించారు. గిరిజన విద్యార్థిని కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలాఉన్నాయి. రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి గ్రామానికి చెందిన తమదాల సంజీవరెడ్డికి తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. నానమ్మ సంరక్షణలో ఉంటూ ఇదే గ్రామంలో జిపియస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. గత డిసెంబరు 30 తేదీన ఇదే గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు తలపెద్దదిగా ఉంటూ ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థి అనారోగ్య పరిస్థితిని సర్పంచ్ తొంటా ఆదిరాజు స్వయంగా చూపించారు. విద్యార్థికి వెంటనే ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీకార్డు, రేషన్‌కార్డులో చేర్పించి నూతనంగా కొత్తకార్డులను తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ, యంపిడిఓ బాపన్నదొర ఏర్పాటు చేసారు.

జెడ్డంగి పిహెచ్‌సిలో జనవరి 19 తేదీన డా.యామిని ప్రియదర్శిని విద్యార్థికి వైద్యపరీక్షలను చేసి కాకినాడ రిఫర్ చేసారు. ఐటిడిఏ అంబులెన్స్‌లో ఎఎన్‌ఎమ్ కుమారి, ఆశవర్కరు రాజులమ్మ విద్యార్థి వెంట వెళ్లారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరాలజీ సర్జరీ వార్డులో విద్యార్థి సంజీవరెడ్డిని గిరిజనుల కోసం నియమించిన హెచ్‌వి నీలాద్రి లక్ష్మి ప్రత్యేకంగా చూసుకుంటున్నారు. కోసూరివారి వీధి పాఠశాల మిడ్డేమీల్స్ వర్కరు కోసూరి ధనలక్ష్మి, కుటుంబీకులు ప్రస్తుతం విద్యార్థి వద్ద ఉన్నారు. గత ఏడాది నవంబరు 18 తేదీన వార్తలో "తల్లి తండ్రి లేని గిరిజన బాలుడు వైద్యసమస్యను తీర్చరూ.."అంటూ కథనం వెలువడింది. విద్యార్థి ఆరోగ్య పరిస్థితులను మండల వైఎస్సార్సీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

# చేనేతల సమస్యలపై సమావేశం

**మంగళగిరి, జనవరి 29, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాలతో ఆదివారం సీఎంఓ అధికారులు చేనేతల అంశంపై చేనేత విభాగానికి చెందిన పలువురు నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేతకు సంబందించిన పలు అంశాలపై చర్చించడం జరిగిందని తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సింగరి సంజీవ్‌కుమార్, మంగళగిరి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పోతుల సునీత, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి,పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మీ, మాజీ ఆప్కో ఛైర్మన్ చిల్లపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (13-02-23): PX19GOL3535440 అక్కయ్యపాలెం జీఎల్ (13-02-23): PI90GOL3540223, 3500208, 3607441, 3599584 అమలాపురం (13-02-23): P5T2GOL3586947, 3659885, 3557580, 3618390, 3553328, 3660633, 3528125, 3635057 అనకాపల్లి (13-02-23): P570GOL3635581, 3558975, 3605831, 3605964, 3601037, 3601090, 3558797, 3535151 అనంత్‌పూర్ (13-02-23): P567GOL3584033, 3541511, 3530400, 3618600, 3646966, 3612178 చీరాల (13-02-23): P6R9GOL3635918, 3501019, 3500906, 3539621, 3539362, 3594520, 3634796, 3587616, 3633788, 3504310, 3601514, 3574445, 3499253, 3651409 కడప (13-02-23): P583GOL3612815, 3605739 ధర్మావరం (13-02-23): P6Z7GOL3511594 ద్వారకానగర్ జీఎల్ (14-02-23): PI52GOL3535351, 3566122, 3554463, 3660437, 3632727, 3553822, 3496773, 3577997, 3568539 ఏలూరు (14-02-23): P566GOL3626935, 3634805, 3629828, 3632692, 3530138, 3629636, 3551633, 3629623, 3554420, 3634466 గిద్దలూరు (14-02-23): PU35GOL3522638, 3640266, 3586913 గుడివాడ (14-02-23): P563GOL3634865, 3505782, 3573290, 3499944, 3559732, 3585895 గూడూర్ (14-02-23): P5N7GOL3555339, 3613299, 3654056 గుంటూర్ (14-02-23): P443GOL3501950, 3500519, 3567925, 3629752, 3527310, 3584842, 3614278, 3523156, 3545011, 3568053, 3567991, 3544765, 3584869, 3602223, 3606386 హెచ్‌బీ కాలనీ జీఎల్ (14-02-23): PI58GOL3571655, 3613312, 3539883, 3518183, 3560423, 3559024 హిందూపూర్ (14-02-23): P4J6GOL3551031, 3515678, 3620170, 3647289, 3605561, 3620494, 3640139, 3620628 జగ్గయ్యపేట (14-02-23): P6I2GOL3645197 జంగారెడ్డిగూడెం (15-02-23): PU29GOL3573762, 3564473, 3600868, 3544368, 3584413, 3593658, 3606452, 3528055, 3652680 కాకినాడ (15-02-23): P469GOL3620710, 3516958, 3573677 కంచర పాలెం జీఎల్ (15-02-23): PI54GOL3641648, 3629640, 3646494, 3506457, 3642251, 3636171, 3636472, 3636392 కాశీబుగ్గ (15-02-23): P6X9GOL3552075, 3606145, 3552176, 3551850 కావలి (15-02-23): P6L6GOL3607156, 3607386, 3640170, 3606672, 3566724, 3552363, 3566575 కొత్తపేట గుంటూరు (15-02-23): P73FGOL3530233, 3644981, 3645073, 3553687, 3499647, 3552437 కూర్మన్నపాలెం జీఎల్ (15-02-23): PI57GOL3539816, 3647004, 3551368, 3621522, 3529937, 3530071, 3611823, 3579921 కర్నూలు (15-02-23): P482GOL3560873, 3566803, 3560854, 3506200, 3619467, 3606677, 3579623, 3560815, 3605558, 3565237 మదనపల్లె (16-02-23): P6Q8GOL3554901, 3554947, 3614258 మధురవాడ జీఎల్ (16-02-23): PI93GOL3594279, 3515960, 3633036, 3632847, 3547126, 3575328, 3580586 మార్కాపూర్ (16-02-23): PW03GOL3518592, 3546110, 3546064, 3546164, 3572203 మద్రిపాలెం జీఎల్ (16-02-23): PI94GOL3651689, 3657899, 3657456, 3558710, 3621449, 3613340, 3605711, 3504834, 3541122, 3540943, 3545123, 3614342, 3595720, 3541442 నంద్యాల (16-02-23): P4J5GOL3645902, 3552812, 3641567, 3638744, 3574845, 3619743, 3558557, 3552612, 3552723 నరసారావ్‌పేట్ (16-02-23): P6W7GOL3500492, 3594444, 3594791, 3594623, 3509557, 3515707 నెల్లూరు (16-02-23): P468GOL3639714, 3547254, 3512724, 3512783, 3513007, 3557916, 3638639, 3546963, 3547398, 3513066, 3625872, 3512915, 3500820, 3547020, 3647587, 3599282, 3599203, 3608574, 3517865, 3557873, 3608510, 3575564, 3575595, 3572021, 3512678, 3551582 నెల్లూరు జీఎల్ (17-02-23): P19IGOL3546796, 3638454, 3618121, 3558456, 3540557, 3540491, 3510947, 3510866, 3580402, 3558370, 3606106, 3606300, 3540620, 3580643 కొత్త గాజువాక జీఎల్ (17-02-23): PI53GOL3506921, 3613476, 3639534, 3499520 పాత గాజువాక జీఎల్ (17-02-23): PB47GOL3601536, 3607727, 3645492, 3511433, 3639570, 3510419, 3512137, 3595520, 3574681, 3509334, 3500926, 3512205, 3512186, 3584355 ఒంగోలె (17-02-23): P564GOL3504861, 3647425, 3645256, 3564735, 3605339, 3653787, 3647262, 3592815, 3574512, 3592707 పాలకొల్లు (17-02-23): P6Y1GOL3510645, 3510595 పెద్దవాల్తైర్ జీఎల్ (17-02-23): PI56GOL3533428, 3564485, 3511610, 3568073 పెందుర్తి జీఎల్ (17-02-23): PI92GOL3502542, 3500755, 3509480, 3621140, 3521686, 3644921, 3658909, 3657480, 3510658, 3554208, 3632431, 3654548, 3528329, 3598681, 3635408, 3624900, 3524636, 3595680, 3533602, 3565705, 3645760, 3585892, 3552299, 3605873, 3602436, 3608391, 3510161, 3545250, 3516884 పిడుగురాళ్ళ (17-02-23): PT59GOL3566920, 3652461, 3652398, 3540790 పీలేరు (17-02-23): P6U9GOL3565458, 3577777, 3550808, 3579178 రైల్వే కోడూరు (17-02-23): PW04GOL3641693, 3625217, 3584659, 3641762 రాజమండ్రి (17-02-23): P467GOL3567405, 3573948, 3574006, 3567477 రాజం (18-02-23): PU36GOL3606370 రాజంపేట (18-02-23): PT66GOL3607558 రవీంద్ర నగర్ జీఎల్ (18-02-23): PI95GOL3533024, 3517350, 3506830, 3600251, 3605613, 3600632, 3565297, 3560261, 3517744 రాయచోటి (18-02-23): P6Y3GOL3632365, 3554233, 3564551, 3578643, 3653078, 3613807, 3658463, 3515363, 3578081, 3641634, 3564537, 3638908 శ్రీకాకుళం (18-02-23): P525GOL3510195, 3511021, 3504238, 3511136, 3620885, 3595042 శ్రీకాళహస్తి (18-02-23): PX96GOL3500830, 3517795, 3633530, 3606733, 3634143, 3585392 సూళ్లూరుపేట (18-02-23): PT47GOL3644654 తాడిపత్రి (18-02-23): P6F5GOL3579155, 3645172, 3578645, 3579941, 3635182, 3578757, 3585340, 3566673, 3547319, 3579044, 3577899, 3547460, 3579937, 3560539, 3577996, 3541015, 3580081, 3585303, 3578919 తణుకు (20-02-23): P6I4GOL3573922, 3620600, 3522335, 3620681, 3605820, 3573686, 3599338 తెనాలి (20-02-23): P5L0GOL3618903, 3504408, 3504482 తిరుపతి (20-02-23): P442GOL3652288, 3638413, 3621212, 3554670, 3510944, 3554047, 3659362, 3554136, 3554654 తుని (20-02-23): P6I3GOL3645708, 3502697, 3626686, 3607785, 3598903, 3614189, 3646442 విజయవాడ (20-02-23): P409GOL3526886, 3516935, 3529546, 3532903, 3523461, 3516035, 3529617, 3528323, 3632665, 3619759, 3579625, 3639770, 3516108, 3538419, 3551509, 3538788 విజయవాడ అడిషనల్ (20-02-23): PA76GOL3523592, 3550740, 3499907 వైజాగ్ (20-02-23): P408GOL3651678, 3619063, 3500839, 3619962, 3632384, 3530126, 3618302, 3612481, 3618918, 3551046, 3544482, 3544466, 3510847, 3614394, 3618206, 3551605, 3573287, 3515507, 3529899, 3528079, 3515959, 3528116, 3619178, 3613004, 3594463, 3634797, 3619092, 3544510, 3554960, 3518131, 3608671, 3559165, 3595360, 3506024, 3506108, 3635131, 3602425, 3534023, 3608546, 3632587, 3571717, 3560647, 3634235, 3572783, 3515621, 3515652, 3595519, 3558646, 3558688, 3510044, 3593405, 3510125, 3530008, 3602514, 3521940, 3527421, 3572213, 3524308, 3584521, 3544519, 3544543, 3620293, 3639331, 3618836, 3638422 వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (20-02-23): PB91GOL3629611, 3499268, 3660701, 3496791, 3505383, 3660713, 3645979, 3528856, 3660512, 3660620 విజయనగరం (20-02-23): P470GOL3510429, 3655187, 3655061, 3655064, 3655195, 3654517, 3523900, 3654960, 3654451, 3654753, 3627443, 3602020, 3601813, 3654575, 3654927, 3655134

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


వార్త

ముఖం ముడతలు పడినా,
హృదయం ముడతలు పడనీయకు.
-తోరుదత్

# దేవుడిపై భారం వేసిన పాకిస్థాన్!

ప్రభుత్వాల నిర్వాకమో,లేక పాలనా పరంగా ఉన్న వైఫల్యాలైనా కావచ్చు. అదీకాదనుకుంటే పెచ్చుమీరిన అవినీతి, అక్రమాలు,ఆశ్రిత పక్షపాతమైనా కావచ్చేమోకాని ప్రస్తుతం పొరుగుదేశం పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకునిపోయిఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సైతం ఆంక్షలు ప్రకటించి పరిమితులు విధించడంతో బెయిలౌట్ ప్యాకేజి అందుతుందన్న ధీమా కూడా ఎక్కడా కనిపించడంలేదు. నిత్యావసర వస్తువులు చుక్కలనంటాయి. పెట్రోలు,డీజిల్ ఇలా ఒకటేమిటి అన్నింటికి చెల్లింపుల్లో డాలర్‌నిధులు లేకపోవడంతో పాక్‌ఇపుడు ఇతరదేశాల ఉదారతపైనే ఆధారపడింది. అంతేకాకుండా పాకిస్థాన్ ఆర్థికమంత్రి అయితే ఏకంగా అల్లాపైనే భారం వేసి ముందుకుపోతున్నామని చెప్పారు. సంస్థాగత లోపాలను సవరించుకుంటూ, సమతుల్యం చేసుకుంటూ ముందుకు పోవాల్సిన తరుణంలో తమదేశం అల్లాపేరుమీద ఏర్పడినందున భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలంటే అల్లాయే ఏదో ఒకటి చేయకపోరని మరీ చెప్పుకొచ్చారు. అదికూడా ఒక కీలకమైన ముఖ్యులు, పలువురు మేధావులు వివిధ రంగాల నిపుణులు పాల్గొన్న సమావేశంలో ఆర్థిక మంత్రి ఇషాక్‌ధర్ చేసిన వ్యాఖ్యలు అందరినీ నివ్వెరపోయేలా చేసాయి. పాకిస్థాన్‌ను అభివృద్ధిపథంలోకి తీసుకురావడం అల్లాదే బాధ్యత అనిఅన్నారు. ప్రపంచంలో ఒక్కపాకిస్థాన్ మాత్రమే ఇస్లామ్‌పేరిట ఏర్పాటయిందని అందువల్ల అల్లా అనుగ్రహంతో వచ్చినందున దేశ అభివృద్ధికూడా ఆయనదే బాధ్యత, ఆయనపైనే భారం వేసామని చెప్పుకొచ్చారు. అల్లాపాకిస్థాన్ సృష్టించినట్లయితే ఆయనే పరిరక్షిస్తారని, అభివృద్ధిచేసి ప్రకాశింపచేస్తారని మరీ ఆర్థికమంత్రి కుండ బద్దలుకొట్టినట్లు చెప్పారు.ఒక ప్రభుత్వ కేబినెట్‌లో అత్యంత కీలకమైన ఒకవిధంగా చెప్పాలంటే నెంబర్‌టూ స్థానంలో ఉన్నమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రపంచం యావత్తూ నివ్వెరపోయేలాచేసింది. ప్రస్తుత ప్రభుత్వం ముందు అనేక సవాళ్లున్నాయని చెపుతూ ఇమ్రాన్‌ఖాన్‌పై విమర్శల దరువువేసారు. పనామా కుంభకోణాలపేరుతో నవాజ్‌షరీఫ్‌ప్రభుత్వాన్ని కూలదోసివచ్చిన ప్రభుత్వంఅనేక లోపభూయిష్ట విధానాలు అమలుచేయడంతో నేటి ఆర్థిక సంక్షోభానికి కారణమైందంటూ చెప్పుకొచ్చిన ఆర్థికమంత్రి తమ ప్రభుత్వం ఏంచేస్తుందన్నది మాత్రం స్పష్టంచేయలేదు.దక్షిణాసియాలో అద్భుత పనితీరు చూపిచేపాకిస్థాన్ స్టాక్ మార్కెట్‌లో స్టాక్స్ అన్నీ కుప్పకూలుతున్నాయి. నవాజ్‌షరీఫ్ కాలంలో ప్రపంచంలోనే ఐదోర్యాంకు సాధించింది. దిగుమతులు చెల్లింపులకు సైతం డాలర్‌కరెన్సీలేని పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో ఉంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు 923 మిలియన్ డాలర్లు క్షీణించి 3.68 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి 2019లో ఆరుబిలియన్ డాలర్లు బెయిలౌట్ ప్యాకేజిని అందుకోగలిగింది. మరో 1.1 బిలియన్ డాలర్లను గత ఏడాదే సాధించుకున్నప్పటికీ వరదల రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో పరిస్థితిలో ఎంతమాత్రం మార్పు రాలేదు. ఆర్థిక పునరేకీకరణలో విఫలం కావడంతో పాకిస్థాన్‌కు నిధులు పంపిణీని ఐఎంఎఫ్ నిలిపివేయడంతో మరోసారి దాయాది పరిస్థితి దిక్కుతోచని విధంగా తయారయింది. ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువలు 200కి చేరిందంటేనే పాకిస్థాన్ సంక్షోభ పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఒక్కరోజులోనే 12 రూపాయలు క్షీణించింది. ఇంటర్‌బ్యాంక్ మారకం విలువల రేటులో అన్ని కరెన్సీల కంటే అత్యంత తక్కువస్థాయికి పడిపోయింది. చుట్టుముడుతున్న పరిస్థితులవల్లనేమో ఏమోకాని ఆర్థిక మంత్రి ప్రస్తుతం పాకిస్థాన్‌ను అల్లాయే కాపాడతాడంటూ వ్యాఖ్యలు చేసారనిపిస్తోంది. ప్రపంచంలో తమ దేశం మాత్రమే ఇస్లాం పేరిట స్థాపితం అయిందని, అందువల్ల అల్లా తమ దేశంపట్ల ప్రత్యేక శ్రద్ధతో చూస్తారన్న ధీమాను వ్యక్తం చేయడం చూస్తుంటే పాలకుల వైఫల్యాల నుంచి గట్టెక్కేపరిస్థితులు కనిపించక, తీవ్ర అసహనంతోనే ఈ వ్యాఖ్యలు చేసారనిపిస్తున్నది. అందులోనూ ఆర్థిక మంత్రిత్వశాఖ లాంటి కీలక శాఖను పర్యవేక్షిస్తున్న మంత్రి స్వయంగా ఈ వ్యాఖ్యలు చేయడాన్ని చూస్తుంటే ఎంతో చేయాలని తపనఉన్నా ఏమీ చేయలేని పరిస్థితిని, నిస్సహాయతను స్పష్టంచేసినట్లుగా కనిపిస్తోంది. అదేమి దురదృష్టమోకానీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కింద పాలనాపగ్గాలు చేపట్టిన మరుసటిరోజు నుంచి పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి పెనుసవాళ్లు చుట్టుముట్టాయి. గల్ఫ్‌దేశాలనుంచి కానీ ఇస్లామిక్ దేశాల కూటమి నుంచి కూడా ప్రస్తుత పాలక ప్రభుత్వానికి అంతంతమాత్రంగానే సాయం అందుతోంది. నిన్నమొన్నటివరకూ పెద్దన్నగా అండగా నిలిచిన సౌదీ కూడా ఇపుడు ఆశించిన స్థాయిలో ఉదారతను చూపించడంలేదనే ఆక్రోశం పాక్ పాలకుల్లో కనిపిస్తోంది. మరో పక్క పెద్దదిక్కుగా నిలిచి ప్రాజెక్టులకు నిధులు సాయం చేస్తూ, భారీ ప్రాజెక్టులను ఆధునీకరించుకుంటూ స్వామి కార్యంతోపాటు స్వకార్యాన్ని కూడా చైనా చక్కబెట్టేసుకుంటున్నది. ఇచ్చిన రుణం, నిధులు ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. ఈతరుణంలో అలిసి సొలిసిన ఆర్థిక మంత్రికి దేవుడుగుర్తుకురావడం సహజపరిణామమే. అందువల్లనే పరిస్థితులకు అనుగుణంగా తీవ్ర అసహనం, సవాళ్లకు ఎదురీత వంటి వాటితో పాకిస్థాన్‌ను అల్లాయే పరిరక్షించకపోతాడా అంటూ ఆర్థికమంత్రి తన వింతవైఖరిని బయటపెట్టుకున్నారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడంతోపాటు అగ్రరాజ్యాల నుంచి రుణసమీకరణ పెట్టుబడుల సమీకరణతో దేశాన్నిగట్టెక్కించాల్సిందిపోయి అంతాఆయనే అన్నీఆయనే అంటూ దేవుడిపై భారంవేసి చేతులుదులిపేసుకుంటే పాలక ప్రభుత్వ మనుగడకు చివరిరోజులు దాపురిస్తాయని గుర్తెరగాలి.

కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.



మిల్టన్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

## ప్రజావాక్కు



### అధికారులపై దురుసు ప్రవర్తన?

ప్రభుత్వ పాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల పనితీరు ఎంతో ముఖ్యం. ఇరువురి సమన్వయంతోనే ప్రజాసమస్యలు, సర్కారు అభివృద్ధి పనులు ముదుకు సాగుతాయి. అయితే అక్కడక్కడ వీరిసమన్వయ లోపంతో అధికారులపై ప్రజాప్రతినిధులు దురుసుగా ప్రవర్తిస్తూ అవమానిస్తున్నారు. అందులో ఎక్కువగా మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు ఉండడం గమనార్హం. దీనికి గణతంత్ర దినోత్సవం రోజున కరీంనగర్ జిల్లా మానుకొండూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఏఇ తిరుపతిపై ఎంపిపి సులోచన భర్త శ్రీనివాస్ రెడ్డి దురుసుగా ప్రవర్తించి నీటిసీసా విసరడమేనిదర్శనం.పిహెచ్‌సి నిర్మాణ భూమి పూజ గురించి ఎఇని ఎంపిపి భర్త అడిగే హక్కు ఎక్కడిది. ఇది అధికారపార్టీ ప్రజాప్రతినిధుల దురహంకారంగా భావించవచ్చు. అధికారుల స్థాయిని మరచి చిల్లరగా ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ఇది ఎంతవరకు సమంజసం. వారి పట్ల దురుసు ప్రవర్తనా? అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, దూషించిన సామాన్యులపై కేసులు మోపుతున్నారు. మరి ప్రజప్రతినిధులపై ఎందుకు చర్యలు తీసుకోరు?

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ఎరువుల కొరత పట్టదా?

ముఖ్యమంత్రి సొంత జిల్లాతోసహా రాష్ట్రవ్యాప్తంగా రబీ పంటలకు కావల్సిన ఎరువులు లభించక రైతులు ఇబ్బందిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆర్‌బికెలు చేష్టలుడిగి చోద్యం చేస్తున్నాయి. వ్యవసాయశాఖలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య మరింత జటిలమయింది. పాలకుల నిష్క్రియాప్రియత్వంతో రైతులు అన్నివిధాలా నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కువగా నష్టపోతున్నది రైతాంగం అని చెప్పకతప్పదు. 70శాతం మంది వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రహస్యం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్‌కు జిఎస్టీ ఇతర రూపాల్లో వచ్చిన రూ.982 కోట్లు కేంద్రం వెనక్కి తీసుకోలేదని మంత్రి బుగ్గన వివరణ ఇచ్చారు. ఉద్యోగుల జీతాలు,పెన్షన్లు సాంకేతిక సమస్యల వలన వారం, పది రోజులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. పనిలో పనిగా గత ప్రభుత్వంపై బురద జల్లి, తాను తక్కువ వడ్డీకి అప్పు తీసుకువస్తున్నట్లు సమర్థించుకున్నారు. అయితే తీసుకువస్తున్న అప్పుల నుండి, విడుదల చేస్తున్న జి.ఓల వరకు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు.

-కె. అశోక్‌కుమార్, విజయవాడ

### ప్రాతిపదిక ఏది?

జనసేనతో పొత్తు కొనసాగుతుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. అయితే జనసేన పార్టీతో ఏ సందర్భంలోనూ రాష్ట్ర బిజెపి వారు కలిసిపాల్గొన్న దాఖలాలు లేవు. పొత్తుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ లేదు.కనీస ఉమ్మడి కార్యాచరణ లేదు. అలాగే బిజెపి వారు తెలుగుదేశంతో పొత్తు లేదంటుంటే అందుకు విరుద్ధంగా జనసేన పావులు కదపడం చూస్తున్నాం.ఈ పోకడ ఇరు పార్టీలకు మంచిదికాదు. ప్రజాక్షేత్రంలోస్పష్టత,పారదర్శకత లేకుండా ప్రజావిశ్వాసాన్ని పొందలేరు. బిజెపి విషయానికి వస్తే వారు అధికార పార్టీతో లాలూచీ రాజకీయం నెరుపుతున్నారన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. జనసేన పార్టీ వారు ఈ వాస్తవం పరిగణనలోకి తీసుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అహర్నిశలు శ్రమించాలి

భారత్‌లోని మొత్తం సంపదలో 40 శాతం కేవలం ఒక్క శాతం ధనవంతుల దగ్గరే ఉన్నదని, అట్టడుగున ఉన్న 50 శాతం జనాభా వద్దకేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉన్నదని ప్రముఖ హక్కుల సంస్థ ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ భారత్‌లోని ఆర్థిక అసమానతలపై సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా నివేదికను వెల్లడించింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా భారత్‌లో పరిస్థితి ఇంత దారుణంగా ఉండటం, ధనవంతులు మాత్రమే బాగుపడడం మిక్కిలి శోచనీయం. మేము అదిచేసాం, ఇదిచేసాం అని గొప్పలు చెప్పుకునే నాయకులు ఇకనైనా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టాలి. అట్టడుగున ఉన్న వారి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ప్రచార సాధనంగా రేడియో

మోడీ పాల్గొనే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తప్పనిసరిగా ప్రత్యక్ష ప్రసారం చేస్తుంటుంది ఆల్ ఇడియా రేడియో. జాతీయ వార్తల్లోనే కాక ప్రాంతీయ వార్తలు, గంట గంటకు ప్రసారమయ్యే వార్తల ముఖ్యాంశాల్లోనూ మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చెబుతుంటుంది. ఇవి చాలక ప్రత్యేక కార్యక్రమాలను కూడా ప్రసారం చేస్తుంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకేమో అంతగా ప్రాధ్యాత ఇవ్వడం లేదు. నామ్‌కే వాస్తేగా చెప్పి ఊరుకుంటోంది. మోడీ ప్రధాని అయ్యాక అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయాయి. విశ్వసనీయతను కోల్పోయాయి. ఆల్ ఇండియా రేడియో వాటిల్లో ఒకటిగా ఉంది.

-మిధునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యా ప్రగతిలో మన ప్రస్థానం?

**స్వాతంత్ర్యంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136 లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది.అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు.**



మేకిరి దామోదర్

ఆది మానవ దశ నుంచి ఆధునిక మానవుని సమకాలీన వికాసానికి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి, చైతన్యానికి ప్రధాన కారణం విద్య. లోకాలు నశించినా విద్యనశించదు. నిజంగా చెప్పాలంటే సంపద అంటే విద్య మాత్రమే. దీనిని పాలకులు, వారసులకు బాధ్యతతో అందించాల్సి ఉంది. మిగిలినది ఏది అసలైన సంపద కానేకాదు. అలా పూర్వకాలం నుండే మన భారతదేశం ప్రపంచ దేశాలకు విద్యాధామంగా విరాజిల్లింది. గణితం, ఖగోళం, ఆయుర్వేదం, తత్వశాస్త్రం వంటి వాటికి కేంద్రబిందువు.ఆ కాలంలో చైనా,ఇండోనేషియా, కొరియా, జపాన్, పర్షియా, మయన్మార్, టర్కీ మొదలగు దేశాల విద్యార్థులు ఇక్కడే విద్య నేర్చుకున్నారు. నాటి నుండి భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా మనదేశం నిలిచింది. స్వాతంత్ర్యానికి ముందే ఆంగ్లేయులు మద్రాస్, బొంబాయి, బెంగాల్ తదితర ప్రాంతాల్లో ఓ సర్వే చేశారు. ప్రాంతీయ భాషల్లో పాఠశాలలు విరివిగా ఉన్నాయని, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఆ సర్వేలో తెలుసుకున్నారు. అంతేకాదు ఐరోపా ఖండంలోని పాఠశాలలన్నీ కలిపినా భారతదేశంలోని బడులకు సరిపోవని ఆ సర్వే నిర్ధారించింది. ఒకసారి బ్రిటిష్ పార్లమెంట్‌లో 1835 ఫిబ్రవరి రెండున మైకేల్ అనే పార్లమెంటేరియన్ ప్రసంగిస్తూ నేను భారతదేశమంతటా పర్యటించాను, అక్కడ దారిద్ర్యమే లేదు. ఆ దేశంలో మహత్తర సంపద ఉండుటకు కారణం ఆదేశ విద్యావిధానమే అన్నారు. భారతీయ విద్యావిధానాన్ని ధ్వంసం చేయకపోతే దానిని బానిసగా మార్చలేం అన్నారు. అలా మొదలైన ఆంగ్లేయ పాలకుల కుట్రలు, కబంధహస్తాల్లో మన సంపద దోపిడీతోపాటు దేశంలో మెకాలే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి గురుకుల విద్యను ధ్వంసం చేశారు. ఆనాటి నుండి మొదలైన విద్యావిధ్వంసంతో మన చదువుల రూపురేఖలు మారిపోయి, భారతీయ సమాజాన్ని బానిస బతుకులుగా మార్చబడినాయి. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక విద్యావ్యవస్థను సరిదిద్దే క్రమంలో అనేక ఆటుపోటులు ఎదుర్కొని నిలదొక్కుకుంటుంది.ఓనమాల దశ నుంచి విశ్వవిద్యాలయ, సాంకేతిక విద్యల వరకు ఎన్నో విజయాలు సాధించాం. మేధాసంపత్తి, నైపుణ్యాలలో మన భారతీయులే ప్రముఖులై నేడు వారు ప్రపంచ దిగ్గజ సంస్థలకు, కంపెనీలకు అధిపతులైనారు. వారంతా మన దేశంలోనే విద్య నేర్చుకున్నారు, మనవారే. మనదేశంలో విద్యాభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ, ఇంకా చేరుకోవలసిన గమ్యాలు, ఛేదించాల్సిన సవాళ్లు చాలానే ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం దేశ విద్యారంగంలో మార్పుల కోసం విద్యాకమిషన్లు వేశారు. భారత ప్రభుత్వచట్టం 1935 ప్రకారం విద్యను అందించే బాధ్యత రాష్ట్రాలది. అలా కాకుండా దేశవ్యాప్తంగా ఒకే విద్యావిధానం ఉండాలని జాతీయ విద్యావిధానం నిర్దేశించడంతో 1976లోరాజ్యాంగ సవరణ చేపట్టి, విద్యను ఉమ్మడిజాబితాలో చేర్చారు. జాతీయ చట్టాల స్ఫూర్తి దెబ్బతినకుండా రాష్ట్రాలు తమ అవసరాల మేరకు వాటిని మార్పులతో అమలు చేస్తున్నాయి. ఇలా కేంద్ర,రాష్ట్రాల ఉమ్మడి కృషితో విద్యాభివృద్ధి కొనసాగుతున్నది. 1947లో విద్యకు కేంద్ర బడ్జెట్ రూ.1.38 కోట్లు కేటాయించగా నేడు రూ. 1.04 లక్షల కోట్లు. నాడు అక్షరాస్యత 12 శాతం ఉంటే నేడు 77.70 శాతం. విద్యార్థుల సంఖ్య నాడు (పాఠశాల, ఉన్నత విద్య కలిపి) 39.50 లక్షలుంటే నేడు అది30.29 కోట్లు. మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి 20 విశ్వవిద్యాలయాలుగా ఉండగా ఇప్పుడు అవి 1,055కు పెరిగినాయి. అలాగే నాడు ఇంజినీరింగ్ కళాశాలలు



కేవలం 33 ఉండేవి. ఇప్పుడవి ఏకంగా 3,600లకు చేరాయి. దేశంలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 44.50 కోట్లకు చేరినారు. ఇది రష్యా, పాకిస్థాన్, బ్రిటన్ల మొత్తం జనాభాతో సమానం. అలాగే 1947 లో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి చేసిన ఖర్చు రూ.1.38 కోట్లు. అదే నేడు రూ.1.04 లక్షల కోట్లు. అమెరికా తర్వాత ప్రపంచంలో అత్యధికంగా ఆంగ్లం మాట్లాడుతుంది మన భారతీయులే. మనదేశం తర్వాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు విద్యాపరంగా మనకంటే ముందున్నాయి. విముక్తిలో వెనుక, విద్యలో ముందు 1948లో విముక్తి పొందిన దక్షిణ కొరియా 100 శాతం అక్షరాస్యతకు చేరుకుంటుంది. ప్రతిష్టాత్మకంగా క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్ పొందిన తొలి వంద యూనివర్సిటీల్లో ఏకంగా ఆరు వీరివే. పరిశోధనలకు అత్యధికంగా జిడిపిలో 4.91 శాతం ఖర్చు చేస్తున్న రెండవ దేశం ఇదే. 1948లో విముక్తి పొందిన ఇజ్రాయిల్, బర్మా అలాగే 1961లో విముక్తి పొందిన దక్షిణాఫ్రికా దేశాలు సంపూర్ణ అక్షరాస్యత దిశగా పయనిస్తున్నాయి. పరిశోధనలపై జిడిపిలో అత్యధికంగా ఇజ్రాయిల్ 4.95 శాతం ఖర్చు చేస్తుంది. 19-24మధ్య వయసు భారతీయుల్లో ఐదుశాతం మంది వృత్తి విద్యను నేర్చుకుంటుండగా అదే అమెరికాలో 52 శాతం, జర్మనీలో 75శాతం, దక్షిణ కొరియాలో 96 శాతం మంది శిక్షణ పొందుతున్నారు.2021గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 132దేశాల్లో భారతదేశం 46వస్థానం. ఇలా ప్రపంచస్థాయిలో మనకంటే వెనుకకు విముక్తి పొందిన దేశాలు ముందడుగు వేయడం గమనార్హం. వారి విధానాల నుండి స్ఫూర్తి పొంది, మనం ముందుకు వెళ్లాల్సి ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాల అమృతోత్సవాలు జరుపుకున్నాం.వందశాతం అక్షరాస్యత సాధనలక్ష్యంగా సాగుతున్న దశాబ్దాల విద్యాకృషిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాం. సమర్థులైన బోధకులు, మౌలిక వసతులు, నిధుల కొరత వేధిస్తూనే ఉంది.అయినా దృఢ సంకల్పంతో మనదేశం ముందడుగు వేస్తుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాకేంద్రంగా మనదేశం పరిఢవిల్లుటకు నిపుణులు కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలి. విద్యావ్యవస్థలో అన్ని స్థాయిల్లో సమర్థులైన బోధకులను తయారుచేసుకోవాలి. అత్యుత్తమ పాఠ్యప్రణాళికలు, మూల్యాంకన పద్ధతులను పాటించాలి. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల్ని, నైపుణ్యాల్ని మెరుగుపరచాలి. శాస్త్ర,సాంకేతిక, ఇంజినీరింగ్, గణిత, సైన్స్‌రంగాల్లో బోధన, పరిశోధనల్లో బలోపేతం చేయాలి. యువతను ఉపాధి, ఉద్యోగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంస్కృతిని చదువుల్లో భాగం చేయాలి. ఇంటర్ విద్యలోని 27శాతం మందే ఉన్నతవిద్యలో అడుగుపెడుతున్నారు. దాన్ని 2035 నాటికి 50 శాతానికి పెంచాలి. అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చి 100 శాతం అక్షరాస్యత పాటించాలి. ప్రతి విద్యార్థికి ఉద్యోగ, ఉపాధులు లభించేలా దేశంలో వృత్తి విద్యల ప్రాధాన్యతపెంచాలి. దేశంలో పరిశోధన అభివృద్ధి పత్రాల సమర్పణకే పరిమితం కాకుండా ఉత్పత్తి దశకు తీసుకెళ్లేలా పారిశ్రామిక ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించాలి. ప్రపంచ ర్యాంకింగ్‌లో పటిష్ట ప్రణాళికలతో సమర్థ ఆచరణతో అంతర్జాతీయ సహకారం తీసుకొని విద్యానాణ్యత ప్రమాణాలు గణనీయంగా పెంచుకోవాలి. ప్రపంచదేశాల్లో విద్యాప్రగతి పథంలోని దేశాలస్ఫూర్తిని, విధానాలను, నిపుణుల సూచనలమేరకు మన పాలకులు అనేక సవాళ్లను అధిగమిస్తూ, మనదేశ విద్యారంగం గణనీయమైన ప్రగతిని సాధించాలి.స్వాతంత్ర్యంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషిచేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది.అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు. ●

# ఆర్థిక మాంద్యం ముంగిట యావత్ ప్రపంచం

ఐ.ప్రసాదరావు


ఈ సంవత్సరంలో, 2008 ఆర్థిక మాంద్యాన్ని మించిన మాంద్యం ప్రపంచాన్ని చుట్టనుందని ఐక్యరాజ్య సమితి, ఐ.ఎమ్.ఎఫ్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రపంచంలో పేరుపొందిన టెక్ కంపెనీలు వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నాయి.తాజాగా గూగుల్ సంస్థ 12వేల మందికి ఉద్వాసన పలకడంతో యావత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇటీవలకాలంలో మెటా, ట్విట్టర్, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, బైజుస్, అమెజాన్, సిగ్వీ వంటి సంస్థలు వేల సంఖ్యలో ఉద్యోగస్తులను ఇంటికి పంపుతున్నాయి.ఇప్పటికే అనేక మందిని క్యాంపస్ సెలక్షన్‌ద్వారా సెలక్షన్ చేసినా, కాల్ లెటర్స్,నియామక ఉత్తర్వులు ఇవ్వడం లేదు. చాలా మంది నిరాశలో ఉంటూ, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి. 2025 వరకూ ఈ ఆర్థిక సంక్షోభం కొనసాగుతుందని వివిధ అంతర్జాతీయ సంస్థలు అంచనా వేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం కొవిడ్‌కాలంలో అన్ని పరిశ్రమలు మూతపడ్డా, సాఫ్ట్‌వేర్ రంగం మాత్రం అన్నిదేశాల్లో ఊపందుకుంది. అన్ని పనులు ఆన్‌లైన్‌లో జరగడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగినాయి. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు కూడా భారీగా పెరిగాయి. ఆన్‌లైన్ ద్వారా విద్య,మెడిసిన్, మీటింగ్‌లు, రకరకాల సేవలు,వ్యాపారాలు భారీఎత్తున జరగడంతో ఉవ్వెత్తున సేవారంగం ఎగిసింది. ప్రస్తుతం సామాన్య పరిస్థితులు నెలకొనడంతో మిగిలిన వ్యవసాయం,పారిశ్రామిక రంగాలు యధావిధిగా పనిచేయడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు తీసేపనిలోవివిధ కంపెనీలు నిమగ్నమై ఉన్నాయి.దశలవారీగా ఇంటికి పంపే పనిలో ఉన్నాయి. దీనికితోడు ద్రవ్యోల్బణం, అధిక ధరలు, బ్యాంక్ వడ్డీరేట్లు, నిర్వహణాభారం పెరుగుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా ఉద్యోగాల కోతకు కారణం అని గుర్తెరగాలి. ఇక రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కూడా సప్లయ్ చైన్‌కు ఆటంకం, ధరలు పెరుగుదలకు కారణం అవడంతో చాలా టెక్ కంపెనీలు, ఖర్చుతగ్గించుకునే క్రమంలో వేలసంఖ్యలో ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్నాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ముప్పై లక్షల ఉద్యోగాలు గాలిలో కలిశాయి.దీంతో నిరుద్యోగం పెరిగి, కొనుగోలు శక్తి పడిపోతుంది. వస్తు ఉత్పత్తి తగ్గి, పారిశ్రామిక రంగం కుదేలైపోతుంది. ఈ విధంగా ఎగుమతులు తగ్గి దాదాపు అన్ని దేశాలు విదేశీ మారక ద్రవ్యం కోల్పోయి, ఆర్థికాభివృద్ధి రుణాత్మక దిశగా పయనించి, అనేక దేశాలు మరెన్నో శ్రీలంకలుగా కళ్లముందు కదలాడే పరిస్థితి దాపురించనుంది. ఈ ఆర్థిక సంక్షోభం ప్రస్తుతం యూరోప్ దేశాల్లో చురుగ్గా దావానలంలా చుట్టుముడుతుంది. ఈ పరిస్థితి మనకు కూడా ఈ సంవత్సరం జూన్ నెల తర్వాత నుంచి కనపడుతుంది అని పలువురు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికీ మనదేశంలో స్వాతంత్ర్యం అనంతరం నాలుగుసార్లు 1956,1966, 1973, 1980 సంవత్సరాల్లో వచ్చి, దేశ ఆర్థికాభివృద్ధి మైనస్‌లో పడినట్లు దేశ ఆర్థిక చరిత్ర చెబుతుంది. తస్మాత్ జాగ్రత్త. ప్రస్తుతం రాబోయే ఆర్థికమాంద్యాన్ని తట్టుకోవడానికి ప్రజలు తమవద్దఉన్న ధనాన్ని అనవసర, అనుత్పాదక, విలాస వస్తువులపై ఖర్చు చేయరాదు అని పలువురు ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ●

# తలరాతలు మార్చిన వరదాత గాంధీ!



రమాప్రసాద్ ఆదిభట్ల

'అహింసా పరమో ధర్మః' అనేది ఉపనిషత్ వాక్యం. ఈ మహత్తర ధర్మాన్ని తన జీవితంలో ఆచరించి, మానవాళిని పరిపుష్టం చేసిన మహోన్నత వ్యక్తి, మహత్తర శక్తిమహాత్మాగాంధీ. ఆయన జీవన తత్వం, జీవితతత్వం సర్వులకు స్ఫూర్తివంతం. దీప్తివంతం. అందుకే 'చరకా యంత్రం చూపించి / స్వదేశీ సూత్రం నేర్పించి/ గుప్పెడు ఉప్పుని పోగేసి/ నిప్పుల ఉప్పెనగా చేసి' అని కవితాత్మకంగా గాంధీజీని ఆవిష్కరించేరు సినీ గేయకవి సిరివెన్నెల సీతారామశాస్త్రి. గాంధీ పథాన్ని, విధాన్ని, విధానాన్ని, తత్వాన్ని, తాత్వికతను వివరిస్తూ 'రామ నామమే తలపంత/ ప్రేమ ధామమే మనసంతా/ కర్మయోగమే జన్మంత/ధర్మక్షేత్రమే బతుకంతా' అంటూ కవితాత్మకతతో, తాను గాంధీజీని దర్శించి లోకానికి దర్శనం చేయించేరు సీతారామశాస్త్రి. 'భరతమాత తలరాతను మార్చిన విధాతరా గాంధీ. తరతరాల యమ యాతన తీర్చిన వరదాతరా గాంధీ' అని గాంధీజీని అభివర్ణించేరు సిరివెన్నెల. 'ఆంగ్లేయుల రాక్షస అణచివేతకు వ్యతిరేకంగా గాంధీజీ ప్రదర్శించిన త్యాగనిరతి,అంకితభావం, దక్షిణాఫ్రికాకు, యావత్ ప్రపంచానికి గొప్ప వారసత్వం అని గాంధీజీని ప్రశంసించేరు నెల్సన్ మండేలా. అంతేకాకుండా 'లోకానికి మోహన్ దాస్ కరంచంద్ గాంధీని భారతీయులు ఇచ్చేరు. మహాత్మాగాంధీజీని లోకానికి దక్షిణాఫ్రికా వాసులు అందించేరు' అని శ్లాఘించారు మండేలా. అవును దక్షిణాఫ్రికా వెళ్లిన తర్వాతే కదా గాంధీజీలో విభిన్నమైన పెనుమార్పు వచ్చింది. నాయకత్వ పటిమ, కార్యదీక్ష, స్వాతంత్ర్యకాంక్ష, పరివర్తనా క్రమం వెల్లానుకుంది.'గాంధీజీ కళ్ల వెనుక ఏముందో, ఏ సుదూర నేల ఆ కళ్లను బంధించిందో తెలుసుకునేందుకు మేం ప్రయత్నిస్తూనే ఉన్నాం.ఆయన మాకు తరచూ అవగాహన అవుతుండురు. గాంధీజీతో మేం వాదిస్తాం. ఒక్కొక్కప్పుడు గాంధీజీపై కోపగిస్తాం కూడా.సమచిత్తం కోల్పోయినందుకు ఆ తర్వాత మేం చాలా సిగ్గుపడుతుంటాం అని అనంటారు గాంధీజీ గురించి చెబుతూ పండిట్ జవహర్‌నెహ్రూ. గాంధీజీ ఋజు వర్తనాన్ని, అంతర్గతశక్తిని, అంకితభావాన్ని, మనోధైర్యాన్ని, ఇతరులపైన వేసిన బలమైన ముద్రను, ఇతరులను ప్రభావితం చేసిన తీరును నెహ్రూజీ చెప్పిన ఈ మాటలు చెప్పకనే చెబుతాయి. ఆటంకాలు ఎన్ని ఎదురైనా ఒక దీక్షగా, మనో తపస్సుగా, సంకల్పబలంతో ముందుకు కదిలేరు గాంధీజీ. మానవాళికి ఆయన అందించిన విలువలు అప్పటికీ,ఇప్పటికీ, ఎప్పటికీఅందరికీ ఆరాధ్యనీయమైనవే. 'గాంధీ సమస్త మానవ కోటికి చెందినవారు. బుద్ధుని తర్వాత సకల మానవ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన మహాపురుషుడు గాంధీ ఒక్కరే. గాంధీజీ విధానం, గాంధీజీ జీవన తత్వం, జీవిత తత్వాలు, జాతికి అందించిన సందేశం, సమస్త ప్రపంచానికి, సర్వమానవ కోటికీ మార్గదర్శకమే అనంటారు రాహుల్ సాంకృత్యాయన్. 'పిడుగు పడితే పాడయ్యేది ఒక ఊరో ఒక వాడో. అగ్ని పర్వతం బద్దలైతే బూడిదయ్యేది ఒకటి, రెండు పరగణాలే.భూకంపం సంభవిస్తే ఒకరాష్ట్రమో ఒక దేశమో. ప్రకృతి ప్రదర్శించిన, ఈ భయానక రూపాల కంటే శతాధికంగా, సహస్ర విధాలుగా భయానకమైనది మహాత్మాగాంధీ హత్య అనంటారు గాంధీజీ హత్యమీద రాసిన సంపాదకీయంలో ప్రముఖ సంపాదకులు కీ.శే నార్ల వెంకటేశ్వరరావు గారు. సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింసలు,మానవ రూపం లో ఈ ధరాతలంలో నడయాడి, సమస్త మానవాళికి ఓ సందేశంలా నిలిస్తే, ఆ రూపం పేరు మహాత్మా గాంధీ. జీవితాన్ని సత్యం అహింసల జీవన వ్రతంగా సాగించి, తన జీవితమే తన సందేశమని, లోకానికి చాటి చెప్పిన జగజ్జేత మహాత్మాగాంధీ. అహింస అనేది ఓ తిరుగులేని బలమైన ఆయుధంగా,ప్రపంచానికి తెలిసి వచ్చింది గాంధీజీవలనే. అలాగే గాంధీజీ అస్పృశ్యత నివారణా ఉద్యమం చేపట్టిన తర్వాతే అంటరాని తనం అమానుషమైన సాంఘిక దురాచారంగా అంతా గమనించేటంతటి స్థాయిన ప్రజల దృష్టిలో పడింది. బాల్య వివాహాలను ఎదిరించేరు గాంధీజీ. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. బోధించిన ప్రతి విషయాన్ని ఆచరించి చూపించేరు గాంధీజీ. గాంధీజీ జీవించిన కాలంలోనే షిర్డీ సాయిబాబా, భగవాన్ రమణ మహర్షి, యుక్తేశ్వర బాబా మొదలైన ఆధ్యాత్మిక మహనీయులు జీవనం సాగించేరు. ఆధ్యాత్మిక జ్యోతులను మానవాళికి అందించేరు.కానీ వారిని ఎవ్వరినీ ఎప్పుడూ గాంధీజీ కలిసినట్లు కానీ, వారి సహకారం తీసుకున్నట్లు గానీ మనకు కనపడదు. అయితే రమణమహర్షి, గాంధీజీ ఇద్దరి ప్రయత్నాలు సంపూర్ణ విముక్తి కోసమే. సంపూర్ణ వికాస సమున్నత కోసమే అని చెప్పుకోవాలి. ఇద్దరూ బంధరహిత సత్య మార్గాన్ని అన్వేషించడం కోసమే తపించేరు.తేడా ఏంటంటే రమణ మహర్షిది అంతర్ముఖ యత్నం. గాంధీజీది దేశవ్యాప్త బహిర్ముఖ ప్రయత్నం అని పెద్దలు అంటారు. దీనికి రుజువుగా ఓ దృష్టాంతాన్ని చెబుతారు కొందరు పెద్దలు. అదేంటంటే ఓ పర్యాయం బాబూ రాజేంద్రప్రసాద్‌గారో, జమ్నాలాల్ బజాజ్‌గారో రమణ మహర్షిని కలిసి, గాంధీగారు చేస్తున్న పోరాటానికి ఆధ్యాత్మిక సహకారం ఇమ్మని అడిగేరట. దానికి రమణులు 'నేను ఇక్కడ చేస్తున్నదే, గాంధీజీ అక్కడ చేస్తున్నారని' అన్నారనేది. గాంధీజీ వ్యక్తిత్వంలో, జీవనంలో, సేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సేవకుడు కానివాడు నాయకుడు కాలేడు. కింకరుడు కానివాడు శంకరుడు కాలేడు. సేవే సర్వం.సేవే సకలం. సేవే సర్వస్వం అని ఆచరించి చూపేరు గాంధీజీ. నువ్వెలా జీవించేవో నీ చేతులు చెప్పాలి. నువ్వెలా మరణించేవో ఇతరులు చెప్పాలి అనంటారు గాంధీజీ. సామాజిక న్యాయం మార్గంలో అవరోధాలుగా మారే అనైతికమైన ఈ యేడు అంశాలను ఏడు సామాజిక పాపాలని చెప్పేరు గాంధీజీ. నియమాలు, నిజాయితీ నిష్టలు లేని రాజకీయాలు, మానవత లేని శాస్త్ర విజ్ఞానం, అంతఃకరణ లేని ఆనందం, త్యాగం లేని పూజ, నీతిలేని వాణిజ్యం, పనిలేని సంపద, శీలం లేని విద్య. మహాత్మాగాంధీ జీవనంలో రామనామానికి, నామస్మరణకు ఎంతో ప్రాముఖ్యత కనిపిస్తుంది.రామనా స్వరణతో సత్యశోధనా విధంలో, ఆత్మదర్శనాపథంలో, జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్నారు గాంధీజీ. మానవతా మూర్తిత్వంగా ఎదగగలిగేరు. సందేశ స్వరూపంగా నిలబడగలిగేరు. భగవద్గీతాసారం, భారతీయత, మానవత,దేశభక్తి, సత్యసంధత,జాతీయ భావాల కలబోత గాంధీతత్వం. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్బందర్లో కరంచంద్ గాంధీ, శ్రీమతి పుత్లీబాయి పుణ్యదంపతులకు గాంధీజీ జన్మించేరు. పూర్తిపేరు మోహన్‌దాస్ కరంచంద్‌గాంధీ. కస్తూర్బా గాంధీ గాంధీజీ సతీమణి. న్యాయవాద విద్యలో పట్టభద్రులయ్యేరు.1893లో దక్షిణాఫ్రికా వెళ్లి 21ఏళ్ల అక్కడే ఉన్నారు.తెల్లవాడు కాని కారణంగా దక్షిణాఫ్రికాలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు నాయకునిగా ఎన్నికయ్యేరు. 1948 జనవరి 20న ఢిల్లీలో నాథూరాం గాడ్సే చేతిలో 78 ఏళ్ల వయసులో హత్యకు గురయ్యేరు. 1914లో దక్షిణాఫ్రికాలో గాంధీజీని మొదటిసారి 'మహాత్మ' అని అన్నారు. మహాత్ముడు అనే బిరుదుతో రవీంద్రనాథ్ ఠాగూర్ భారత్‌లో మొదటగా గాంధీజీని ప్రస్తావించేరు.అలాగే అందరికన్నా ముందుగానే నేతాజీ గాంధీజీని 'జాతిపిత' అని సంబోధించేరు. వెరసి గాంధీ మహాత్ముని లాంటి నరుడు ఒక్కరు ఈ ధరాతలంలో నడయాడిన యూనాటి సంగతి, భావి తరాలకు నమ్మశక్యం కానిదిగా అనిపించవచ్చు అని గాంధీజీ గురించి ఐన్‌స్టీన్ మహాశయుడు చేసిన వ్యాఖ్య గాంధీజీ మహోన్నత వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. ●



నేడు మహాత్మాగాంధీ వర్ధంతి

# పేటలో గడప గడపకు మన ప్రభుత్వం

**చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త:** పట్టణంలో 23వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. సుబ్బయ్యతోటలో మంత్రి రజినికి వార్డులో యువకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ గత మూడున్నరేళ్లుగా వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు బుక్‌లెట్‌ను మహిళలకు అందించి సమస్యలు అడిగి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ నవరత్నాల ద్వారానే రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికూడా సాధ్యమవుతుందన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, విలేజిక్లీనిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, కాపు నేస్తం, పాఠశాలల అభివృద్ధికి నాడూనేడు, ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు, తదితర పథకాలన్ని జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు చేరుతున్నాయని, లబ్దిదారుల ఖాతాలో నేరుగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముఠా మేస్త్రి హనుమంతరావు ఆయన అనుచరులతో వైసిపి పార్టీలోకి చేరారు. మంత్రి విడదల రజిని వారిని వైసిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా 34,35 వార్డులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర వ్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొని ఇంటింటికి తిరిగి గత మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ది కరపత్రాన్ని వార్డు ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెటింగ్ యర్డ్ ఛైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, కౌన్సిలర్ కోటానాయక్, కోఆప్షన్ మెంబర్ పోలిసెట్టి మస్తాన్ తదితర వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**యడ్లపాడు, జనవరి 29, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని ఎర్ర కొండ పక్కన ఎస్టీ(సుగాలి)కాలనీలో ఉన్న మేరమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణం ప్రక్కన ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో అదివారం సంత్ సేవాలాల్ 284వ జయంతి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రిక అవిష్కరణ కార్యక్రమం



జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీను నాయక్ మాట్లాడుతూ సుగాలిలకు అత్యంత అరాధ్యదైవమైన సేవాలాల్ జయంతి కార్యక్రమం ఫిబ్రవరి 15వ తేదిన బోయపాలెంలోగల ఎస్టీ కాలనీలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తి తండాలో జన్మించిన సేవాలాల్ ఎస్టీలకు విద్యని నేర్పించటమే కాకుండా అనారోగ్య బారిన పడినప్పుడు నాటు వైద్యం ద్వారా అనారోగ్య బారి నుంచి కాపాడుకోవచ్చని తెలిపిన మహనీయుడు సేవాలాల్ అని నాయకులు కొనియాడారు. సంచార జీవులుగా ఉన్న ఎస్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వ్యవసాయం, సాంప్రదాయాలపై అవగాహన కల్పించిన వ్యక్తిఅని పేర్కొన్నారు. ప్రధానంగా నదీ పరివాహక ప్రాంతంలో జీవనం కొనసాగించడం వలన వ్యవసాయంతోపాటు ఇతర వనరులను సమకూర్చుకోవచ్చని తెలిపిన వ్యక్తిఅని, ఎస్టీల పైన బ్రిటీష్ ప్రభుత్వం క్రిమినల్ ట్రైబ్స్ అని ముద్ర వేసి నప్పుడు వారి కోసం వీరోచితంగా పోరాడిన మహనీయులని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర లాంటి పలు ప్రాంతాల్లో సేవాలాల్ జీవనం కొనసాగించి ఎస్టీలకోసం నిరంతరం పరితపించారని అయన జయంతి అయా రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. అయన చేసిన సేవా కార్యక్రమాలు మరువలేనిదని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రధాన కార్యదర్శి కుంభా నాగేశ్వరరావు, యడ్లపాడు మండల అధ్యక్షులు వి శ్రీనువాస్ నాయక్, చిలకలూరిపేట పట్టణ గౌరవ అధ్యక్షులు బి చిన్నా నాయక్, సహాయ కార్యదర్శి దేవవ డేవిడ్, మండల ఎస్టీ నాయకులు అర్ శంకర్ నాయక్, అర్ కన్నయ్య నాయక్, అర్ శివనాయక్, యం శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి మండల్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

**చిలకలూరిపేటటౌన్, జనవరి29, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 12వతేదీన గుంటూరులో జరిగే బిపి మండల్ విగ్రహవిష్కరణను జయప్రదం చేయాలని డాక్టర్ ఆలా వెంకటేశ్వరారవు కోరారు. ఆదివారం పట్టణంలోని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గోలి



భానుప్రకాష్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్య భారతదేశంలో బిసిలకు రాజ్యాంగపరంగా విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు కావాలని పోరాడి సాధించిన వ్యక్తి బిసి మండల్ అని కొనియాడారు. విగ్రహవిష్కరణకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలనుండి మాజీ ముఖ్యమం త్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర, జాతీయ నాయకులు, మేధావులు అందరిని ఆహ్వానించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో బిసి కులాల ఉద్యోగులను, ఉపాధ్యాయలను, విద్యార్దులను అన్ని కులాల సంఘ నాయకులను గ్రామగ్రామాన ఇంటింటికి వెళ్లి వ్యక్తగతంగా కలిసి ఆహ్వానించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, మాదాసు పృద్విసాయి, కస్తూరి వెంకటేశ్వర్లు, నిడమానూరు హనుమంతురావు, షేక్ సింగరయ్య, సిద్దు లక్ష్మణాచారి, కొండ్రముట్ల నాగేశ్వరరావు, వైదన వెంకట్, నన్నెబోయిన శ్రీనివాసరావు, దేవనబోయిన నాగరాజు, ఆలా శివగోపి, పోటు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

# నేడు వినుకొండకు సిఎం జగన్

## మూడో విడత జగనన్న చేదోడు పథకం ప్రారంభం

**వినుకొండ, జనవరి29, ప్రభాతవార్త:** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి వినుకొండకు విచ్చేయనున్నారు. జగనన్న చేదోడు పథకం మూడో విడత అందజేత కార్యక్రమం ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. హెలికాప్టర్



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మంత్రి, ఎమ్మెల్సీ



ద్వారా ఉదయం 10 గంటలకు పట్టణంలోని జూనియర్ కాలేజి మైదానంకు సీఎం చేరుకుంటారు. అనంతరం వెల్లటూరు రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రులు, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి......ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ సభకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. ఆదివారం మంత్రి విడుదల రజిని, ఎమ్మెల్సీ తలసిల రఘురాం తదితర నేతలలో కలసి సభాస్థలి పరిశీలించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ విధానంపై సమగ్ర పరిశీలన జరగాలి

**గుంటూరు కల్చరల్, జనవరి 29, ప్రభాతవార్త :** వలస ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములను చేయాలన్న ఆలోచనతో భారత ఎన్నికల సంఘం రూపొందించిన రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ విధానంపై సమగ్ర చర్చ, పరిశీలన జరగాల్సిన అవసరం ఉందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో ఆర్ఇవిఎం విధానం ప్రజాస్వామ్య పరిరక్షణ అంశంపై జరిగిన చర్చకు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ యుఎస్, యూరప్, గల్ఫ్ దేశాల్లో మూడుకోట్ల యాభైలక్షల మందికి పైగా ఓటుహక్కును ఈ విధానం ద్వారా వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు సమర్థులేనన్నారు. అయితే అన్ని విషయాలు కూలంకుషంగా ఆలోచించాల్సి ఉందన్నారు. చర్చలో వాణిజ్యవేత్త వెంకటరత్నం, అధ్యాపకులు సుబ్బారెడ్డిలు ప్రసంగించారు.

# రైతుల సమైక్య జీవనానికి దర్పణం నాగలికి నమస్కారం

## -ప్రముఖ కవయిత్రి డాక్టర్ చిల్లర భవానీదేవి

**గుంటూరు కల్చరల్, జనవరి 29, ప్రభాతవార్త :** సగటు రైతు శ్రమను, చెమట చుక్కను గౌరవించిన నాడే మట్టిబంగారం అవుతుందని అన్నంముద్ద ఆకలి తీరుస్తుందని తన నానీల కవిత్వం ద్వారా చాటి చెప్పిన సహృదయ సంపన్నులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య అని ప్రముఖ రచయిత్రి డాక్టర్ చిల్లర భవానీదేవి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేటలోని సీపిఎం కార్యాలయం జాషువా కళాప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖకవి సోమేపల్లి వెంకటసుబ్బయ్య కలం ద్వారా జాలువారిన "నాగలికి నా నమస్కారం" అన్న పుస్తకాన్ని ముఖ్యఅతిధిగా పాల్గొని ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర వెలువోలు నాగరాజ్యలక్ష్మీ మాట్లాడుతూ వ్యవసాయ నేపథ్యమే వెంకటసుబ్బయ్యలోని కవితా తృష్ణకు అద్దం పడుతుందన్నారు. నానీల కవిత సంపుటిపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎన్.వి.కృష్ణారావు, రమ్య భారతి పత్రికా సంపాదకులు చలపాక ప్రకాష్‌లు సమీక్ష గావించారు. సభా కార్యక్రమాన్ని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.సుభాని, ఎన్.వి.సత్యనారాయణ నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అరసం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ పలు సాహిత్యవేత్తలు, సాహిత్యాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్ ప్రీఫైనల్ పరీక్షలు

**గుంటూరు విద్య, జనవరి 29, ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లాలో ఇంటర్ విద్యార్థులకు సోమవారం నుంచి ప్రీఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఇంటర్‌బోర్డు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆర్ఐ జి.సునీత వెల్లడించారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరం 49,485మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 49,875మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మరోవైపు ఫిబ్రవరి 20నుంచి వృత్తి విద్యాకోర్సుల విద్యార్థులకు, ఫిబ్రవరి 26నుంచి ఎంపిసీ, బైపీసీ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ప్రయోగ పరీక్షలు గతంలో మాదిరి 20రోజులు కాకుండా 10రోజుల్లోగా పూర్తిచేయాలని ఇంటర్ బోర్డు నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఒక్కో కేంద్రంలో రెండు ప్రయోగ పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఇంటర్‌బోర్డు అధికారులు యోచిస్తున్నారు. ప్రయోగ పరీక్షలు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తారు.

# యువగళం పాదయాత్రతో వైసిపి అడ్రస్ గల్లంతు

## మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రతో వైసిపి అడ్రస్ గల్లంతు అవుతుందని, వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయే రోజులలో టిడిపి ముఖ్యమం త్రి ఎవరూ అని అడుగుతున్నారని మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు గారేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. అధికారపార్టీ అరాచరకాలకు, అధికారపార్టీ నాయకుల మాఫియాను తుదముట్టించటానికి లోకేష్‌బాబు పాదయాత్రగా ప్రజలలోకి వస్తున్నారని అన్నారు. సర్వేరిపోర్ట్‌లు చూస్తే వైసిపికి మతిపోతుందన్నారు. బుల్‌డోజర్లు పెట్టిలేపినా వైసిపి పార్టీ లేచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "సి ఓటర్" ఇండియా టుడే సర్వేలో వైసిపి ఓటమి ఖాయమని స్పష్టమైన రిపోర్ట్‌లు వచ్చాయన్నారు. ఐప్యాక్ సర్వేలో ఇప్పుడు పల్నాడు జిల్లాలో పనిచేస్తున ఇద్దరు మంత్రులుకూడా ఇంటికి వెళతారని తెలిపిన విషయాన్ని ప్రత్తిపాటి గుర్తుచేశారు. లోకేష్‌బాబు యవగళం పాదయాత్రలో స్దానిక మంత్రి కూడా ఇంటికి పోతుందని అన్నారు. ఇప్పుడు అమలులో ఉన్న పథకాలు ఏవి టిడిపి అధికారంలోకి వస్తే రద్దుచేసేది లేదని, వాటిని ఇంకొంచెం మెరుగుగా చేసి, రాష్ట్ర ఆదాయం పెంచిప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం కొనసాగితే ఉద్యోగస్తులకు జీతాలుకూడా రావని, పెన్షనర్లకు పెన్షన్లుకూడా రావన్నారు. ఇప్పటికే వైసిపి అరాచకాలు, వైసిపి మాఫియాతో పార్టీ ప్రజలలో విశ్వాసం కోల్పోయిందన్నారు. వైసిపి సర్వేసంస్థ "ఐప్యాక్" సర్వే రిపోర్ట్ ప్రకారం వైసిపికున్న 31 మంది మంత్రులు ఓడిపోవటానికి సిద్దంగా ఉన్నారన్నారు. రాబోయే రోజులలో వైసిపికి డిపాజిట్లు దక్కేలా లేవని తెలిపారు. ఇప్పటికైనా అధికారపార్టీకి డిపాజిట్లు దక్కాలంటే మీ అరాచకాలు, అవినీతి, అక్రమాలు ఆపితే అవి దక్కుతాయన్నారు. లోకేష్‌బాబు యువగళం పాదయాత్రకు ప్రతి జిల్లాలో పర్మిషన్ తీసుకోవాలా అని జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. గతంలో జగన్ పాదయాత్ర చేసినప్పుడు ఎలాంటి పర్మిషన్స్ తీసుకున్నారో తెలపాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. పాదయాత్రకు ప్రతిజిల్లాలో పర్మిషన్లు తీసుకోవాలంటే ఏదోలా పాదయా త్ర ఆటంకాలు సృష్టించే ఉద్ధేశంతోనే ఇలా చేస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రం మొత్తం కదలివస్తుందని జగన్‌పాలన భరించలేక ప్రజలు రోడ్లుఎక్కుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు 30లక్షల టన్నులు పండితే అందులో 28లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. వాటికి గిట్టుబాటు ధర ఇవ్వలేదని, కొన్నవాటికి సరిగా డబ్బులు చెల్లించలేదని ప్రత్తిపాటి ఆరోపించారు. తెలంగాణలో కోటి లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఈ సందర్భంగా వివరించారు. నాడు అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవటానికి చంద్రబాబునాయుడు వస్తున్నాడని తెలిసి హడావుడిగా ఇక్కడి మం త్రి అధికారులతో కలసి మిర్చి పంటలను పరిశీలించారన్నారు. కానీ వాటికి ఇంతవరకూ నష్టపరిహారం అందించలేదని అన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

నష్టపోయిన మిర్చిపంట అంచనాలు కూడా తయారుచేయలేదన్నారు. ఇప్పటికైనా మిర్చి, ప్రత్తి పంట నష్టాలను అంచనాలు వేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే ఈ రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని రాష్ట్ర ప్రజలకు అర్దమైపోయిందని ప్రత్తిపాటి అన్నారు. ఈ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకంటే ఇంకా మెరుగుగా సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రజలకు అందిస్తారన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతరం ఎంతమందికి అందిస్తున్నారో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అధికారపార్టీకి రోజులు దగ్గర పడ్డాయని, ఈ పార్టీని బంగాళాఖాతంలో కలపటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వం పూర్తిస్దాయి అధికారంలో ఉంటే డిపాజిట్లుకూడా రావని గ్రహించిన జగన్‌రెడ్డి ముందస్తు ఎన్నికలకు వచ్చేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపించటానికి సిద్దంగా ఉన్నారని ప్రత్తిపాటి వివరించారు.

# ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 29, ప్రభాతవార్త :** వర్సిటీలోని మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్యము-పరిశుభ్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమాని న్ని నిర్వహించారు. గుంటూరులోని పెదపలకలూరులో ఉన్న తురకపాలెం, జన్మభూమి నగర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శాంతిశ్రీ ముఖ్యఅతిధిగా పాల్గొని వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిశుభ్రమైన నీరు, స్వచ్ఛమైన గాలి, శుద్దమైన ఆహారము, పరిసరాల పరిశుభ్రత ఇవన్నీ ఆరోగ్యానికి నిదర్శనమన్నారు. ప్రతిఒక్కరూ చేసే పనుల



నుంచి తీసుకొని ఆహారం వరకు పరిశుభ్రం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్యం పాటించకపోతే అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయన్నారు. వాటి నివారణకు ముందుగానే ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. ముఖ్యంగా కుటుంబ నిర్వహణలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. ఆహారం తయారు చేసే సమయంలో ఆహార పదార్థాల మీద మూతలు సరిగా ఉండేలా చూసుకోవాలని లేకుంటే ఈగలు వారి డయేరియా, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వా ్యధులు వచ్చే అవకాశాలుంటాయి తాగునీరు కూడా కాచి చల్లారి ్చన తర్వాత సేవించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.సౌమ్య, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి రోషణ, అంగన్వాడీ నిర్వాహకులు ఎం.శివలీల తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సినీ మధురగీతాలు

**గుంటూరు కల్చరల్, జనవరి 29, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం మహతీ స్వరసుధ అధ్యక్షురాలు పత్రి నిర్మల ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలాపన జరిగింది. గాయనీ గాయకులు పత్రి నిర్మల, సిహెచ్ ఉమాదేవి, రాజ్యలక్ష్మీ, జరీనా, సువర్ణ విద్య, డాక్టర్ ముకుంద ప్రియ ప్రద్యుమ్న, స్టాలిన్ బాబు, వీరయ్య, తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మధుబాబు, శివప్రసాద్, రమేష్, సాంబశివరావు తదితరులు ఆలపాటి ఘంటసాల, సుశీల



పాడిన మధుర గీతాలను శ్రావ్యంగా గానంచేసి ప్రేక్షకులను అలరించారు. కీబోర్డుపై వై.ప్రసాద్, తబలపై ఎస్ వెంకట్, ప్యాడ్స్‌పై బి.జోసఫ్, చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఏవికే సుజాత వ్యాఖ్యానంతో మదనో ్మహన్ రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ధర్మజ్యోతి పురస్కార గ్రహీత ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు. అతిధులుగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాదరావు, కన్నా విద్యాసంస్థల కన్నా మాస్టారు పాల్గొని కళాకారులను అభినందించారు.

# ఆహారపద్ధతి మార్చుకుందాం...ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**గుంటూరు కల్చరల్, జనవరి 29, ప్రభాతవార్త :** ఆహారాలకు, జబ్బులకు మద్యగల సంబంధాన్ని గురి ్తంచిన ప్రపంచ వ్యాప్త పరిశోధనలు, అధ్యాయనాలను గురించి తెలుసుకుని ఆహార పద్దతిని మార్చుకుంటేనే మంచి ఆరోగ్యాన్నిపొందగలమని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో గుంటూరు మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక ్టర్ శంకర్ అన్నారు. సంస్థ కార్యాలయంలో "ఆహారమే ఔషదం-సమతుల ఆహారం" అంశాలపై జరిగిన ఆరోగ్యసభకు ప్రొఫెసర్ కె.రత్నారావు అధ్యక్షత వహించారు. ఆరోగ్యసభలో డాక్టర్ కె.శంకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార పరిశ్రమలైన మందుల, ఆహార పరిశ్రమలు ప్రజల్ని ఎలా దోపిడీ చేస్తున్నాయో తెలిసి కూడా నిస్సహాయ స్థితిలో ఉంటున్నామన్నారు.

# సంబంధిత శాఖలకు ఆ రక్షకదళం పనితీరు మింగుడు పడటం లేదా?

**వట్టిచెరుకూరు, జనవరి 29, ప్రభాతవార్త :** వారుంటే గ్రామస్తులు ప్రశాంతంగా నిద్రపోయేవారు. వారుంటే ఊళ్ళకు వెళ్ళేవారు ఎటువంటి గాబరా లేకుండా ప్రశాంతంగా వెళ్ళి వచ్చేవారు. తెల్లరేషన్ కార్డుదారులకు ప్రభుత్వాలు అందించే రేషన్ బియ్యం సన్నబియ్యంగా మిల్లుల్లో పాలిష్ పట్టించి దొడ్డిదారిలో అక్రమార్కుల పాలవుతున్న బియ్యం లారీలను అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయి. పోలీస్టేషన్‌లలో కూడా క్రైమ్‌రేటు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఇంతకీ వారు ఎవరు అనుకుంటున్నారా? వారే గ్రామ రక్షకదళం.

--ఆయా గ్రామాల్లో రాత్రుళ్ళు జరగుతున్న చట్టవ్యతిరేక కార్యకలాపాల పట్ల పోలీసు వ్యవస్థతోపాటు స్పందించడానికి గ్రామ గ్రామానికి రక్షక దళాలను కొంతకాలం క్రితం అప్పటి గుంటూరు జిల్లా ఎస్పి అమ్మిరెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. అప్పట్లో ఒక్కో గ్రామానికి 10మంది సభ్యులు గ్రామ రక్షకదళంగా ఏర్పడి, వారానికి 2గ్రూపులుగా ప్రతిరోజు 3గురు సభ్యుల టీం రాత్రి 10గంటల నుండి ఉదయం 4గంటల వరకు వారి గ్రామంలో వీధి వీధికి పహారా తిరుగుతుండేవారు. జీవన పరిస్థితుల రీత్యా చదువు లేకపోయినా, ఉన్నత చదువులు చదివినా ప్రతికూల స్థితుల్లో గ్రామంలోనే స్థిరపడ్డ యువకులు, పెద్దలు తమ గ్రామాభివృద్ధి కొరకు తమ వంతు ప్రయత్నం చేద్దామన్న అభ్యుదయభావాలతో స్థానిక పోలీస్టేషన్ ఎస్సై సూచనలు, సలహాల మేరకు గ్రామ రక్షకదళంలో సభ్యులుగా చేరారు.

--అప్పట్లో పోలీస్ శాఖ గ్రామ రక్షక దళం సభ్యుడికి లాటీ, హై ఫోకస్ టార్చిలైట్, గుర్తింపుగా జత టీ షర్టులు ఇవ్వడం జరిగింది.

--అప్పట్లో గ్రామ రక్షక దళం సేవలు పోలీస్‌శాఖకు అద్భుతంగా ఉపయోగపడినా, మండల పరిధిలోని సౌపాడు గ్రామంలో ఒకరోజు రాత్రి సమయంలో రేషన్ బియ్యంతో వెళ్తున్న లోడు లారీని ఆ గ్రామ రక్షణ దళ సభ్యులు అడ్డగించి పోలీస్‌స్టేషన్ కు తరలించడం జరిగింది. ఆ తర్వాత కొద్దిరోజులకే మండల వ్యాప్తంగా గ్రామ రక్షక దళాలు స్తబ్ధుగా ఉండిపోయారు. ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా మెయిన్‌రోడ్డు వెంట పాకాలలో, ప్రభుత్వ మద్యం దుకాణాల వెంట గల కిరాణా, కూల్‌డ్రింక్ షాపుల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని సమాచారం, మినిలోడ్ ఆటోల్లో గుంటూరువైపు నుండి మండలంలోని ఓ ప్రముఖ రైస్‌మిల్లుకు రేషన్ బియ్యం రావడం, బియ్యం పాలిష్ అనంతరం రాత్రి 11గంటల తర్వాత ఉదయం 2గంటల్లోపు పెద్దపెద్ద లారీల్లో 2వేర్వేరు దారుల్లో నల్లబజార్లకు వెళ్తున్నట్లు గ్రామస్థుల సమాచారం. పేకాటలు, మర్డర్లు, కొట్లాటలు, దేవాలయాల్లో దొంగతనాలు, పెరిగిపోయాయని అయా గ్రామాల గ్రామస్తులు వాపోతున్నారు. మరి రెవెన్యూ, సివిల్ సప్లయి పోలీస్ అధికారులు స్పందించనున్నారా? లేక ఎప్పటిలాగే స్తబ్ధుగా ఉంటారా?

# వేడుకగా శ్రీరుక్మిణీ కృష్ణుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, జనవరి 29, ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత ఓంకారక్షేత్రంలో శ్రీ సీతారామాంజనేయ నగర సంకీర్తనా సంఘం, శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి వారి ఆద్వర్యంలో కార్యదర్శి నంబూరి శ్రీవేంకట నారాయణమూర్తి పర్యవేక్షణలో జనవరి 26నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 89వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు -93వ సంఘ వార్షికోత్సవాలు విశేసంగా నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం



ఉదయం తొలుత వల్లభామ్బ సమేత మహాగణపతి, శ్రీకృష్ణ భగవానుడికి విశేషార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు బుజ్జి వారి బృందం వారి వేదమంత్రాల నడుమ రుక్మిణి కృష్ణుల విశేషాలను వివరిస్తూ కళ్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. దంపతుల ముత్యాల తలంబ్రాలు, మహాహారతి, మంత్రపుష్పం, అర్చకుల ఆశీర్వాదం అనంతరం విశేషంగా పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 4గంటలకు ముప్ప హరగోపాల్ సోదరుల భక్తిసంగీతం, 6గం టలకు మంచికంటి వెంకట సత్యవతి శ్రీ మద్రామాయణ ప్రవచనం భక్తులను అలరిస్తుంది. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ సోమవారం ఉదయం శ్రీ హనుమత్ లక్ష్మణ సీతా సమేత కోదండరామస్వామి వారి తులసీ అర్చనలు, శ్రీ సీతా రాముల వారి కళ్యాణం విశేషంగా జరుగుతుందని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


**శ్రీ భావనారాయణ స్వామి - శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వార్ల దేవస్థానము**
పొన్నూరు పట్టణం - 522124, గుంటూరు జిల్లా (ఆం.ప్ర)
**టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన**
గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణములో వేంచేసియున్న శ్రీ భావనారాయణ స్వామి వారి దేవస్థానములో శిధిలావస్థలో ఉన్న పాఠశాల కళ్యాణ వేదిక, హాస్టల్‌రూమ్స్, ఆఫీసు బిల్డింగు, గ్రంధాలయము మొదలైనవి పడవేసి మెటీరియల్ తీసుకొనిపోయి గ్రౌండ్ క్లియర్ చేసి ఇచ్చుటకు 07/02/2023న ఉ॥9.00గం॥లకు అధికారుల సమక్షంలో బహిరంగ వేలము జరుగును. పాటలో పాల్గొన దలచినవారు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, చిరునామా వివరములతో రూ.1,00,000/- రు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. ఆసక్తి కలవారు ఈ క్రింది నెం. 8187027365 సంప్రదించగలరు.
**సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి**

# రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి

**--కృష్ణా,గుంటూరు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్లు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి,మర్రి రాజశేఖర్**

**మంగళగిరి, జనవరి 29, ప్రభాతవార్త :**

రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు కృషిచేయాలని గుంటూరు,కృష్ణా జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్లు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి,మర్రి రాజశేఖర్‌లు పేర్కొన్నారు.నగరంలోని తెనాలి రోడ్డు మార్గంలోని పద్మశాలీయ కళ్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గ వైసీపీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్యే ఆర్కే అధ్యక్షతన జరిగింది.తొలుత




దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో రీజనల్ కో-ఆర్డినేటర్లు అయోధ్య రామిరెడ్డి,మర్రి రాజశేఖర్‌లు మాట్లాడుతూ..దేశంలో ఇప్పటివరకు ఎంతోమంది ముఖ్యమంత్రులయ్యారని,ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌లా పరిపాలన ఎవరూ చేయలేదన్నారు.మూడున్నరేళ్లలోనే ఏకంగా 98.44శాతం హామీలు అమలుచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని కొనియాడారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరుచెబితే ఆరోగ్యశ్రీ గుర్తుకు వస్తుందని,జగన్ పేరుచెబితే నవరత్నాలు గుర్తుకు వస్తాయన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీని,సీఎం జగన్‌ను ప్రతిఒక్కరూ ఆదరించి,ఆశీర్వదించాలని కోరారు.నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజు నారాయణ మాట్లాడుతూ నీతి,నిజాయితీలతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న ఎమ్మెల్యే ఆర్కే 2024ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యే కాబోతున్నారన్నారు.ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ గత మూడున్నరేళ్లలో నియోజకవర్గం ప్రజలకు రూ.800కోట్ల సంక్షేమ పథకాలను అందించామన్నారు.రూ.300కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.మాజీముఖ్యమంత్రి చంద్రబాబు,మూడు శాఖల మంత్రిగా పనిచేసిన ఆయన తనయుడు లోకేష్‌లు నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు.లోకేష్ 4వేల కిమీ కాదు కదా 40వేల కిమీ పొర్లు దండాలు పెట్టినా రాష్ట్రంలో టిడిపి ఓటమి తప్పదన్నారు.ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని కొనియాడారు.పేద,మధ్య తరగతి ప్రజలు మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని మరలా సీఎంగా గెలిపించుకోవాలన్నారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు గజమాలలు వేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పలువురు నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చక్రాయపాలెంలో ఘనంగా శ్రీగంగానమ్మ కొలుపులు

**కొల్లిపర,జనవరి 29 ప్రభాతవార్త:**

తప్పెట్లు...మేళతాళాలు...టపాసులు మోత...కళాకారుల విన్యాసాలు చేస్తూ..సంబరాలు చేసుకుంటూ అట్టహాసంగా...ఆదివారం శ్రీగంగానమ్మ కొలుపులు మండల పరిధిలోని చక్రాయపాలెంలో ఘనంగా నిర్వహించారు.గ్రామం అంతా కలసికట్టుగా ఒకే త్రాటిపై నిలబడి



కొలుపులను జరిపారు.కొలుపులకు దూర ప్రాంతాలలో ఉన్న గ్రామస్తులు సైతం హాజరవటం విశేషం..పెద్దలు..పిల్లలు..మహిళలు మెడలో గారెలు..బూరెలు దండలు వేసుకుని మొలకెత్తిన గింజలు మూకుళ్లను..అడుగులు మడుగులు పాటిస్తూ శ్రీగంగానమ్మ ఆలయం వద్దకు చేరుకుని సుఖశాంతులతో ఉండాలంటూ పూజలు నిర్వంచారు.మహిళలు పొంగళ్ళు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శ్రీగంగానమ్మ తల్లి కొలుపుల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొలుపులు సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.భక్తులు అధిక సంఖ్యలో హాజరయి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.ఎస్ఐ రవీంద్రరెడ్డి ఆద్వర్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.గ్రామపెద్దలు అంతా ఐకమత్యంతో కొలుపులు ఘనంగా నిర్వహించటం చూస్తే చక్రాయపాలెం గ్రామం ప్రక్క గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది.కార్యక్రమంలో సర్పంచ్ చందు బాబూరావు,మాజీ మండల ఉపాధ్యక్షుడు అడపాల నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ రెడ్రౌతు వెంకటేశ్వరరావు,రెడ్రౌతు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

**-- అప్రమత్తంతో ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు**

**గుంటూరు విద్య, జనవరి 29, ప్రభాతవార్త :**

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాలను అనుసరించి సోమవారం నుంచి ఉప విద్యాశాఖాధికారులు,ఎంఈఓలు,సెక్టోరియల్ అధికారులు,జిల్లా మండల బృందాలు పాఠశాలలను ఆకస్మిక విజిట్స్ జరపనున్నారు.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలలకు సంబంధించిన రికార్డులను సిద్ధంచేసుకొని ఉండాలని సూచిస్తూ పలు ఉపాధ్యా సంఘాల నేతలు దిశానిర్ధేశం చేశారు.

పాఠశాలకు సమయానికి వెళ్లడం,ఉదయం,సాయంత్రం ఫేషియల్ అటెండెన్స్ నమోదు చేయడం ప్రతిరోజు అసెంబ్లీని అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నిర్వహించడం.స్టూడెంట్స్ అటెండెన్స్,ఎండిఎం ఫోటోలు,టాయిలెట్స్ ఫోటోలు,ఇన్‌టైంలో ఫేషియల్ అటెండెన్స్ అన్ని యాప్స్‌లో చేయడం,టీచింగ్ నోట్స్ రాయడం,పాఠశాల,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచటం,నాడు నేడు పాఠశాలల్లో లైటులు,ఫ్యానులు కండిషన్‌లో ఉండడం,మధ్యాహ్నం భోజనాన్ని కట్టెలు ఉపయోగించరాదు,గ్యాస్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి లర్న్ ఏ వర్డ్‌ఎ డే రిజిష్టర్ ,విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఇచ్చిన ట్యాబ్‌ల వివరాలు విద్యార్థులకు ఇచ్చిన టెక్ట్స్ బుక్స్ వివరాలు కరోనాకాలంలో విద్యార్థులకు అందించిన డ్రైనేషన్,కందిపప్పు వివరాలు,తీసుకునే బియ్యం బస్తాలకు గ్రీన్ కలర్ లేబుల్ ఉందా లేదా అని సరిచూసుకోవాలని,గ్రీన్ కలర్ లేబుల్ ఉంటే అవి పోర్టిఫైడ్ రైసు కలిపిన బస్తా అని,స్వేచ్ఛ ప్రోగ్రామ్ కింద 8,9,10తరగతి బాలికలకు ఇచ్చే శానిటరీ న్యాప్‌కిన్స్‌కు సంబంధించి రిజిస్టర్ సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ సంఘం నేతలు సూచించారు.

# మానవ అక్రమ రవాణా నివారణకు సమాజభాగస్వామ్యం కీలకమైంది

**గుంటూరు విద్య, జనవరి 29, ప్రభాతవార్త :**

మానవ అక్రమ రవాణా నివారణకు సమాజభాగస్వామ్యం కీలకమైందని మైచాయిస్ ఫౌండేషన్ నేషనల్ డైరెక్టర్ వివిఎన్ ఐజక్ పేర్కొన్నారు.ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో మైచాయిస్ ఫౌండేషన్ సహకారంతో మానవ అక్రమణ రవాణా నివారణపై భాగస్వాములకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

నీడ్స్ సంస్థ డైరెక్టర్ సార్కుదేశాల బాలల హక్కుల సమితి వైస్ ఛైర్మన్ రోషన్‌కుమార్ మాట్లాడుతూ వలస కార్మికులు ఎందరో ఆచూకి లభించకపోవడం,అదృశ్యమవడం నిత్యం మనం చూస్తూంటామని వీరిలో ఎక్కువశాతం అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు.శిక్షణా కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుండి 40మంది ఉపాధ్యాయులు,గ్రామమిత్ర,గ్రామరక్షక్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# మొసలిపాడులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**కొల్లూరు, జనవరి 29, ప్రభాతవార్తః**

మండలంలోని మొసలిపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహంను రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆవిష్కరించారు. ఆదివారం గడప గడపకు కార్యక్రమంలో మంత్రి మేరుగ నాగార్జున ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



ఏర్పాటు చేసిన సభకు సర్పంచ్ కట్టుపల్లి అనిత అధ్యక్షత వహించారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్మోహనరెడ్డితోనే సాధ్యమన్నారు. పేద బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశ్యంతో అమ్మఒడి ద్వారా చదువుకుంటున్నవారికి ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు. కాపు నేస్తం, రైతు భరోసా , ఆటో రిక్షాలవారికి సహాయం వంటి అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోగంటి లవకుమార్, బొల్లిముంత ఏడుకొండలు, గంట రంగారావు, వైసిపి అధ్యక్షుడు సూర్యదేవర రామకృష్ణ, మండల వైస్ ఎంపిపి మురాల రాంబాబు, తహశీల్థార్ ఎ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సత్యనారాయణరావు, మొసలిపాడు గ్రామ సర్పంచ్ కట్టుపల్లి అనిత, సోమయ్య, ఎంపిటిసి సభ్యులు మాజీ ఎంపిపి పెరికల పద్మారావు, గ్రామ అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో మార్పులకు అనుగుణంగా వ్యవహరించాల్సిన బాధ్యత వైద్యులదే

**--డాక్టర్ అనగాని మంజుల**

**మంగళగిరి, జనవరి 29, ప్రభాతవార్త :**

మంగళగిరి ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ మినీ ఆడిటోరియంలో ప్రసూతి,గైనకాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి డాక్టర్ ప్రభాదేవి,డాక్టర్ గంగాధర్‌రావు ఆధ్వర్యంలో "వివిధ" లా ్యప్ వింగ్ వర్క్‌షాప్ ఘనంగా



జరిగింది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ అనగాని డాక్టర్ మంజుల విచ్చేశారు.గైనకాలజీ విభాగానికి సంబంధించి లైవ్ లా ప్రోస్కోపీ పాల్గొన్న వైద్యులను ఆకట్టుకుంది.డాక్టర్ మంజుల మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వైద్యరంగంలో అనేక మారు ్పలు వచ్చాయని,వాటిన అందిపుచ్చుకొనే బాధ్యత వైద్యులపై ఉందన్నారు.కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుండి డాక్టర్లు,వైద్య విద్యార్థులు వచ్చారు.సీనియర్ వైద్యులు పర్యవేక్షణలో లైవ్‌లో లాప్రోస్కోపీ ప్రాముఖ్యతను ప్రదర్శించారు.కార్యక్రమానికి వాగ్స్ ఆర్గనైజేషన్ సహకారం అందించారు.కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి,డాక్టర్ రామలింగం,డాక్టర్ ఉమా,డాక్టర్ సునీత,డాక్టర్ మౌనిక,డాక్టర్ బహదూర్మరియు వోగ్స్ ప్రతినిధులు,వైద్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత కళాకారుడి కుటుంబానికి అండగా జనసేన

**-ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు**

**మంగళగిరి, జనవరి 29, ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని రత్నాలచెరువు 6వలైనులో నివసిస్తున్న చేనేత కళాకారుడు వల్లెం వీరవెంకట సత్యనారాయణ,సత్యవతి దంపతులకు జీవనోపాధి కోసం తోపుడు బండి (ట్రాలీ రిక్షా)ని జనసేన పార్టీ రత్నాలచెరువు జన సైనికుల సౌజన్యంతో ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగింది.ఆదివారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర ్మన్,మంగళగిరి ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రత్నాలచెరువు చెందిన చేనేత కళాకారుడు సత్యనారాయణ జీవనోపాధి కోసం తోపుడు బండిని జనసేన కార్యాలయంలో అందించడం జరిగిందని చెప్పారు.ఆంధ్రరాష్ట్రంలో చేనేత కళాకారుల పరిస్థితి ఎలా ఉందంటే అనారోగ్యం వస్తే సరైన ఆరోగ్య బీమా లేదు,సరైన ఫించన్,అలాగే ప్రమాదవశాత్తు చేనేత కార్మికులు చనిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే భరోసా కూడా రావట్లేదు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తుందని విమర్శించారు.కార్మికులకు అందించే పథకాలూ వారికి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవట్లేదని ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు ఆరోగ్యభీమా,సరైన ఫించన్,పనిచేయలేని స్థితిలో ఉన్నవారికి జీవనోపాది కోసం ఆసరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి నగర పాలక జనసేన అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు,చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు,మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జొన్నాదుల పవన్‌కుమార్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్నిస్ టోర్ని విజేతలు వీరే

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 29, ప్రభాతవార్త :**

గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్,గ్లోబల్ స్పోర్ట్స్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్.స్టేడియంలోని టెన్నిస్‌కోర్టుల్లో జరిగిన ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్-12,బాలుర విభాగంలో కె.విన్సెంట్ (విన్నర్), వేదాంత్ చిన్నహాస్(రన్నర్స్), అండర్-16 బాలుర విభాగంలో ఈషాన్ (విన్నర్), విన్సెంట్ (రన్నర్) లు గెలుపొందారు.అండర్16 బాలికల విభాగంలో జి.శ్వేత (విన్నర్) సిహెచ్ గీతప్రియ (రన్నర్) విజయం సాధించారు.అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ పిటిఓ,శివారెడ్డి విచ్చేసి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ మాటా ్లడుతూ ఈ పోటీలకు గుంటూరు,విజయవాడ క్రీడాకారులు పాల్గొనా ్నరని ప్రతినెలా తమ ఫౌండేషన్ ద్వారా ఈ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.సి.ప్రసాద్,డాక్టర్ రవిశంకర్,టెన్నిస్ కోచ్‌లు రజనీ,అహ్మద్,అరుణ్‌కుమార్,పి.ఆనంద్ కుమార్,బ్రహ్మం పాల్గొన్నారు.




# వీరాంజనేయునికి కలెక్టర్ ప్రత్యేక పూజలు

**పొన్నూరు, జనవరి 29,ప్రభాతవార్త:** టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అర్చకులు



కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో శ్రీ వీరాంజనేయస్వామివారికి సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, విశేషార్చనలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ప్రాంగణంలో ఉన్నటువంటి సహస్రలింగేశ్వరస్వామివారిని, సహస్రలింగాలను, కాళభైరవస్వామివారిని, దశావతారముల దేవాలయాన్ని, అతి పెద్ద గరుత్మంస్వామివారిని, స్వర్ణ వెంకటేశ్వరస్వామివారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణపురి పట్టణంలో ఇన్ని దేవాలయాలున్నాయా..? ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా ఉందనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకొన్నానని చెప్పారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొని కలెక్టర్ దంపతులకు అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌బాబు, కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్‌లు ఏర్పాట్లు చేశారు.

# భక్తిశ్రద్ధలతో గాయత్రీ మహాయజ్ఞం

**పొన్నూరు, జనవరి 29,ప్రభాతవార్త:**

"ఓం భూర్భువ: స్వ: తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్" అనే గాయత్రీ మంత్రంతో స్వర్ణపురి పట్టణం మహాతీర్థంగా మారింది. పొన్నూరు గాయత్రీ పరివార్ శాఖ



గాయత్రీ మహా యజ్ఞ విశేషాన్ని వివరిస్తున్న గాయత్రీ పరివార్ రుత్విక్కులులు

ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి జరిగిన 24కుండముల గాయత్రీ మహా యజ్ఞం ఆదివారం పూర్ణాహుతి, ఇతర సంస్కారములతో ముగిసింది. రుత్విక్కులు గాయత్రీ మహా మంత్రాన్ని జపిస్తూ 24 కుండములతో ఏర్పాటు చేసి యజ్ఞ వేదికల వద్ద భక్తులతో యజ్ఞాన్ని నిర్వహింపచేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గాయత్రీ మాత ఆశీస్సులు అందుకొన్నారు. గాయత్రీ మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అగ్ని దేవునికి హోమద్రవ్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు రుత్విక్కులు మాట్లాడుతూ ఇలాంటి యజ్ఞాలు, యాగాలు, జపాలు నిర్వహించడం ద్వారా సమస్యలు, బాధలు, కష్టాలు తీరి సుఖశాంతులతో ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ క్రతువులో భక్తులు పెద్ద ఎత్తున భాస్వాములు కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు దేవాలయాల దర్శనంతో పాటు ఇలాంటి క్రతువులు, యజ్ఞాలు నిర్వహించాల్సి ఉందన్నారు. పూర్వ కాలంలో ఎందరో మునులు, ఋషులు తపస్సు చేసి, వివిధ రకాల మంత్రాలను జపించి, వాటికి సంబంధించిన యజ్ఞాలు నిర్వహించేవారన్నారు. అవన్నీ లోక కళ్యాణార్థమే చేసేవారన్నారు. నిజమైన భక్తి, సంకల్పంతో అందరూ గొంతెత్తి ఇలాంటి వాటిని నిర్వహిస్తే ప్రస్తుత విషమ పరిస్థితుల నుంచి అధిగమించవచ్చన్నారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, భవనం వంశీరెడ్డి, వట్టిప్రోలు రంగారావు, నాగసూరి ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొల్లూరు, జనవరి 29, ప్రభాతవార్తః**

మండల కేంద్రమైన కొల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల 1997 పూర్వవిద్యార్థుల ఆత్మీయ



సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం స్థానిక జడ్‌పి ఉన్నతపాఠశాలలో జరిగిన పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో 70 మంది పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులందరూ పాత తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుంటూ చిన్ననాటి స్నేహితులను కలుసుకున్నారు. భవిష్యత్‌లో కొల్లూరు జడ్‌పి ఉన్నతపాఠశాలలో చదివే విద్యార్థులకు వీలైనంతవరకుఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

# వైకాపా నాయకుడు మోపర్తి సుధాకర్ మృతి

**పొన్నూరు, జనవరి 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోళ్ళమూడిపాడుకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు మోపర్తి సుధాకర్(35) హఠాన్మరణం చెందారు. మోపర్తి సుధాకర్ మొదటి నుంచి కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా ఎదిగారు. వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీని స్థాపించాక పార్టీలో చేరి క్రియాశీలకంగా ఉండి. పార్టీ పటిష్టతకు కృషి చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ పొన్నూరు నియోజకవర్గంలో తొమ్మిది సంవత్సరాలు సమన్వయకర్తగా పనిచేసిన సమయంలో రావి వెంట నడిచారు. సుధాకర్ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి నాయకులను కలిసి నియోజకవర్గ సమస్యల గురించి వివరించేవారని పలువురు కార్యకర్తలు చెప్తున్నారు. మోపర్తి సుధాకర్ మృతి విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే



రావి వెంకటరమణ హుటాహుటిన గోళ్ళమూడిపాడు వచ్చి సుధాకర్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్ మంచి యువజన నాయకుడిగా పనిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. జగన్మోహనరెడ్డి అన్నా, వైకాపా అన్న మరింత అభిమానంగా ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి డక్కుమళ్ళ రవి, బీసీసెల్ అధ్యక్షుడు దొంతిబోయిన నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా బూత్ కమిటి కన్వీనర్ అన్నవరపు కృష్ణ చైతన్య, మాజీఎంపిటిసి అంకమ్మరావు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ చింతలపూడి మురళీకృష్ణ, ఆప్తమిత్ర సేవా సమితి అధ్యక్షుడు నన్నపనేని అంకినీడుచౌదరి, నాయకులు షేక్ సుల్తాన్, తజ్ముల్‌బేగ్, షేక్ చాన్‌బాషా, మర్రెడ్డి సురేందర్‌రెడ్డి, గుమ్మడి రోశయ్య, చల్లా రవితేజ, మొద్దు రమేష్, నాగళ్ళ శ్రీనివాసరావు, కంచర్ల మహేష్‌పాల్, మునిపల్లెరవి తదితరులున్నారు.

# పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం

## ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**వెల్దుర్తి, జనవరి 29 ప్రభాతవార్త:** తమను నమ్మి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం కల్పిస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని



మిట్టమీదపల్లె, శిరిగిరిపాడు గ్రామాలకు చెందిన 20 టీడీపీ కుటుంబాలు ఆదివారం పార్టీని వీడి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. రానున్న ఎన్నికల్లోనూ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. పార్టీలో చేరిన వారిలో తమ్మిశెట్టి చిన సత్యం, ఉప్పుతోళ్ల ఆంజనేయులు, చల్లా వెంకటనారాయణ, వల్లెపు కృపారావు తదితరులు ఉన్నారు.

# సంతకాలు చేసి వెళ్లిన బ్రహ్మారెడ్డి, టీడీపీ నేతలు

**మాచర్ల, జనవరి 29 ప్రభాతవార్త:**
నెల రోజుల క్రితం మాచర్ల పట్టణంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యాన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేస్తున్న సమయంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి



టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు 33 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో కండీషన్ బెయిల పొందిన టీడీపీ నేతలు ప్రతి ఆదివారం మాచర్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంతకాలు చేయాల్సి ఉంది. ఈ ఆదివారం కూడా బ్రహ్మారెడ్డితోపాటు 33 మంది టీడీపీ నేతలు మాచర్లకు తమ వాహనాల్లో వచ్చారు. ఐదు నిమిషాల్లో స్టేషన్‌లో సంతకాలు ముగించుకొని బయటకు వచ్చారు. బయటకు వస్తూ బ్రహ్మారెడ్డి పార్టీ నేతలకు అభివాదం చేసుకుంటూ తన వాహనం ఎక్కారు. ఆయన వెనుకాలే మిగిలిన నేతలు కూడా తమ వాహనాల్లో గుంటూరుకు బయలుదేరారు. బ్రహ్మారెడ్డిని చూసేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. వీరిని పోలీసులు బ్రహ్మారెడ్డి వద్దకు వెళ్లకుండా పక్కకు తోసేశారు. తమ వాహనాల్లో టీడీపీ నేతలు గుంటూరుకు వెళ్లారు.

# జాతీయ జూనియర్ క్యారమ్స్‌పోటీలకు ఎంపిక అయిన విద్యార్థినికి అభినందనలు

**చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఎయంజి విద్యార్థిని ఎం హర్షిత విజయవాడలోని ఇందిరాగాంధి స్టేడియంలో రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. కాగా హర్షితను ఆదివారం ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరి ్షత చదువులోకే కాకుండా ఆటలపోటీలలో కూడా ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి పోటీలకు ఆర ్హత సాధించడం గర్వించదగినదని అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీనుండి 4వ తేదీవరకు 47వ జూనియర్ నేషనల్ క్యారమ్స్ ఛాంపియన్ షిప్ మహరాష్ట్ర ముంబయిలోని దార్‌వాడ్ భారత స్పోర్ట్స్ గైడ్స్ హాల్‌నందు జరుగుతుందన్నారు. ఎంపిక అయిన హర్షితను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిఎిఓ మాశిలామణి, జిల్లా క్యారమ్స్ లసోసియేషన్ కార్యదర్శి




జలీల్, ఎయంజి హైస్కూల్ ప్రధానపాధ్యాయురాలు పి మేరి, ఎలిమెంటరి హెచ్‌యం కె కృపాదానం మరియు ఎంజి వ్యాయామ ఉపద్యాయులు రాజా, డి రాజేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని హర్షితను అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు టెన్‌పాయింట్ ఫార్ములా అమలుచేయండి

## -మంత్రికి లోక్‌సత్తా నాయకుల వినతిపత్రం

**చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త:** పట్టణంలో రోడ్ ప్రమాదాల నివారణకు టెన్‌పాయింట్ ఫార్ములా అమలుచేయాలని కోరుతు ఆదివారం లోక్‌సత్తా నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజినికి వినతిపత్రం అందించారు. మంత్రి విడదల రజిని సానుకూలంగా స్పందించి తగిన



చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా రాష్ట్ర కమిటి సభ్యుడు మాదాసు భాను ప్రసాద్ మాట్లాడుతూ తిమ్మాపురం సెంటర్‌నుండి గణపవరం వరకు డివైడర్లపై మొక్కల కుండీలను గానీ రేకులుగానీ ఏర్పాటు చేయాలని, కళా ్యణి సెంటర్, నరసరావుపేట సెంటర్, విజయబ్యాంక్ సెంటర్, ఆర్టిసిబస్టాండ్ వద్ద విధిగా ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా వేకువజామున జరుగుతున్నాయని కాబట్టి నాలుగు ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్ పోలీసులు ఆయా సమయాలలో ఉండే విధంగా చేయడంతో పాటు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కూడా ఏర్పాటుచేయాలన్నారు. వాహనాలను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకునే విదంగా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారికి సంబందించిన సర్వీస్ రోడ్ ఆక్రమణలకు గురిఅయిందని, మరమ్మత్తులు నిర్వహించి అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని ప్రధాన కూడలులు వద్ద పాదాచారులు రోడ్ దాటేందకు పూర్తి స్థాయిలో వ్యవస్థను అందుబాటులోకి తేవాలన్నారు. హైవే పెట్రోలింగ్ వారు రోడ్డు ప్రమాదాలు తరచూ జరిగే ప్రాంతాలలో నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా రోడ్ సెఫ్టీ కమిటి ఏర్పాటుచేసి కమిటిలో స్వచ్ఛంద సేవాసంస్థలలో పనిచేసేవారిని, రోడ్డు ప్రమాదాల నివారణకోరకు పనిచేసే వారికి కూడా సభ్యులుగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ టి కృష్ణ ప్రసాద్, మురకొండ వెంకట్రావు, కందా భాస్కరరావు, వెంకటేశ్వరరెడ్డి, హరిప్రసాద్, తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

# సాయిప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో బ్యాంక్ కాలనీలో ఉన్న సాయిప్రశాంతి వృద్ధాశ్రమంలో ఆదివారం డొక్కా సీతమ్మ పేరుమీద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ పాల్గొని మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎస్‌పికె కుకింగ్ ఛానల్‌వారు డొక్కా సీతమ్మ పేరుమీద అన ్నదాన కార్యక్రమాలు చేసు ్తన్నందుకు అభినందనలు తెలియచేశారు. రాష్ట్రంలో అసమర్ధ, చేతకాని పరిపాలనవల్ల రోడ్డునపడ్డ భవననిర్మాణ కార్మికులకోసం డొక్కా సీతమ్మ క్యాంటిన్ పవన్‌కళ్యాణ్ ఏర్పాటుచేసి ఆకలితీర్చిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజీ, పఠాన్ ఖాదర్‌భాష, మునీర్‌హసన్, స్టీల్‌అంజి సాంబశివరావు, సుభాని, పసుపులేటి సాయి, జానీభాషా, కిషోర్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, యోబు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పల్నాడులో త్రాగునీటి పథకాలకు మోక్షం కల్పించాలి

## -టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో మూలన పడి ఉన్న త్రాగునీటి పథకాలకు సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మోక్షం కల్పించాలని, ఈ ప్రాంతానికి ప్రభుత్వం చేసింది ఎమీ లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. ఆదివారం



స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సియం జగన్ ఏమి సాధించారని వినుకొండకు వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నేరవేర్చలేదని విమర్శించారు. టిడిపి హాయంలో వాటర్‌గ్రిడ్ పథకం కోసం రూ.600కోట్లు మంజూరు చేసారని, వినుకొండకు శ్వాశత త్రాగునీటి సమస ్య పరిష్కారం కోసం రూ.159కోట్లు నిధులు తీసుకుని రావటం జరిగిందన్నారు. గోదవరి-పెన్నా నదుల అనుసంధానం పథకం పూర్తిగా కనిపించకుండా చేసారని ఆరోపించారు. వాలంటీర్‌ల ద్వారా సర్క్యులర్ జారీ చేసి తప్పనిసరిగా సియం సభకు రావాలని ప్రచారం చేస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీలు, వాలంటరీలు, క్షేత్రస్థాయిలో పని చేసే వారిని బలవంతంగా సభకు తరలిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసమే లోకేష్ యువగళం

## : డాక్టర్ అరవిందబాబు

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** రాష్ట్ర భవిష్యత్ కోసమే టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ యువగళంతో పాదయాత్ర చేస్తున్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబు అన్నారు. ఆదివారం స్థానిక 10వార్డులో పర్యటించిన ఆయన స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.



ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ప్రభుత్వం పై ప్రజలు ఎంతో ఆగ్రహంగా ఉన్నారో తెలుసుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రభుత్వానికి పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో యువశక్తి నిర్వీరం చేసారని, వారి కుటుంబాలకు భరోసా కల్పించి అండగా నిలిచేందుకు నారా లోకేష్ తన పాదయాత్రలో ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, కేసులు పెట్టే వారితో పాటు తప్పుడు కేసులు నమోదు చేసే అధికారులను రాబోయే రోజుల్లో వదలి పెట్టాబోమని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు ఆశయంతో ముందుకు పోతున్న యువనేత లోకేష్‌కు ప్రజలు తమ మద్దతు తెలపాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పుదోట రాయన్న, హనుమంతురావు, పులిమి రామిరెడ్డి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారి దేవస్థానముకు రూ.65వేల విరాళం


**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి దేవస్థానానికి ఆదివారం హైదరాబాద్‌కు చెందిన నివాసితులు రూ.65వేలు విరాళంగా అందించారు. వివరాలను ఆలయ ఇవో టి సుధాకర్‌రెడ్డి తెలిపారు. అమ్మవారి భక్తులు అల్లూరి పేరయ్య, సుమతి దంపతులు అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపానికి విరాళం అందించారని పేర్కొన్నారు. దేవస్థానం అనుబంధంగా ఉన్న కళ్యాణమండపమునకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం భక్తులు తమ వంతు సహాయం అందించాలని ఈ సందర్భంగా ఇవో టి సుధాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. విరాళం అందించిన అల్లూరి పేరయ్య దంపతులకు ఆయన భక్తుల తరుపున కృతఘ్నుతలు తెలిపారు.

# సియం జగన్‌కు లోకేష్ పోటి కాదు

## - పాదయాత్రకు పూర్తి అనుమతులు

### -ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి టిడిపి నాయకులు నారా లోకేష్ ఎంత మాత్రంపోటీ కాదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కోటప్పకొండ రోడ్డులో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అడిగి



తెలుసుకున్నారు. మేనిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసిన ఘనత సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిది అని తెలిపారు. లోకేష్ పాదయాత్ర అంతాఅయోమయంగా ఉందని, అస్సలు తెలుగుబాషను సక్రమంగా మాట్లాడటం రాని ఆయన రోజుకోక జోక్ పేలుస్తున్నాడని తెలిపారు. ఎన్నిమార్లు ట్యూషన్‌లు పెట్టిన ఫలితం లేదని, కనీసం కౌన్సిలర్‌గా సైతం గెలిచే పరిస్థితి లోకేష్‌కు లేదన్నారు. కొన్ని బుర్రాలు మ్యానిఫ్యాచరింగ్ డిఫాక్ట్ అని లోకేష్ వలన వైకాపాకు ఇంకా మైలేజ్ పెరుగుతుందన్నారు. ఆయన పాదం ఎటువంటిదో ఇప్పటికే తొలిరోజున జరిగిన అపశృతి చెప్పకనే చెపుతుందన్నారు. సియం వైఎస్ జగన్ దమ్మున్న నాయకుడు అని ఒంటిరిగా కాంగ్రెస్ నుండి బైటకు వచ్చి పార్టీ స్థాపించి 67మంది ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించుకుని ప్రతిపక్ష నాయకునిగా నిలిచారని తెలిపారు. ముఖ్యమంత్రిగా తిరిగి 151మంది ఎమ్మెల్యేలతో ఆయన ఆ స్థానానికి చేరుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలోపార్టీ నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు

# ఉచిత వాస్క్యులర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

**దాచేపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హైదరాబాదుకు చెందిన ఏషియన్ వాస్క్యులర్ హాస్పటల్ వారి ఆధ్వర ్యంలో ఆదివారం



నిర్వహించిన ఉచిత వాస్క్యులర్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వాస్క్యులర్ వైద్య శిబిరంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి సుమారు 200 మంది రోగులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకొన్నారు. అవసరమైన వారికి 4500 రూపాయలు పరీక్షలు నిర్వహించి లేజర్ ట్రిట్‌మెంటు కోసం 60 మందికి హైదరాబాదు హాస్పటల్‌కు రావాలని డా.ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా డా.ప్రవీన్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ నొప్పి రావడం రక్తనాళాలు కనిపించడం, నయంకాని పుండ్లు వంటివాటిని ఎటువంటి శస్త్రచికిత్స అవసరం లేకుండానే లేజర్ ట్రిట్‌మెంటు ద్వారా మూడు రోజులలో ఆరోగ్య శ్రీ ద్వారా ఎటువంటి నగదు లేకుండా చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

**దాచేపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి మరొకరికి గాయలైన సంఘటన అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారి భవ్య పెట్రోల్ బంకు వద్ద ఆదివార చోటుచేసుకొంది. స్థానిక ఎస్ఐ సంధ్యారాణి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. భవ్య పెట్రోల్ బంకు వద్ద ఆగి దున్న లారిని వెనుక వైపు నుండి ద్విచక్ర వాహనంతో ఢీ కొనడంతో వారాపురానికి చెందిన సంగారావు(45) హస్పటల్‌కు తీసుకెల్తుండగా మృతి చెందాడని, మరొరికి



తలకు తీవ్ర గాయలవడంతో గుంటూరు జిజిహెచ్ కు తరలించడం జరిగింది. పిడుగురాళ్ళ నుండి ద్విచక్ర వాహనంపై దాచపల్లికి వస్తున్న 65 సంవత్సరాల వృద్ధినికి కంటైనర్ డీ కొట్టడంతో టూ వీలర్‌పై ప్రయాణిస్తున్న గుర్తుతెలియని వృద్ధుడు మరణించడం జరిగింది. మృతుని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సంధ్యారాణి తెలిపారు.

# ఈశ్వర్ కళాశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం

**రొంపిచర్ల, జనవరి 29 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం షేక్ దాదా సాహెబ్ 9వ వర్ధంతి సందర్భంగాఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన్నట్లు కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా న్యాయమూర్తి షేక్ జంగు మహబూబ్‌సుభాని హాజరయ్యారు. వైద్య శిబిరంలో 758మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 346మందికి శ స్త్ర చికిత్సలు చేయాల్సి ఉంటుందని, శంకర్ కంటి వైద్య శిబిరంలో వారికి అవకాశం కల్పిస్తారని ఛైర్మన్ మీరావలి పేర్కొన్నారు. శస్త్రచికిత్సకు వెళ్లే వారికి కళాశాల తరుపున బసు ్స సౌకర్యం కల్పిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరీం, డైరెక్టర్ షరీఫ్, డాక్టర్ అకాంక్ష, డాక్టర్ దీక్ష, సైదులుతో పాటు అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదానానికి రూ.25వేలు అందించిన జనసేన నాయకులు


**నకరికల్లు, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని చెంచులక్ష్మి ఆదిలక్ష్మి సమేత లక్ష్మినరసింహ స్వామి వారికి మండల జనసేన పార్టీ నాయకులు బొర్ర వెంకట అప్పారావు ఆదివారం రూ.25వేల



కానుక అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి5న అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. అదే విధంగా పార్టీ మండల పార్టీ కార్యాలయం ప్రారంభించి స్వామికి కానుక అందించామని నాయకులు అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధిగా రఫీ

**నరసరావుపేట టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన మహమ్మద్ రఫీ నియమితులయ్యారు. ఆదివారం పట్టణంలో ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన



కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబు ఆయనను ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలుప్రజలలోకి తీసుకుని వెళ్లి వారిలో చైతన్యం తీసుకుని రావాలని సూచించారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో లోకేష్ సంచలనం సృష్టిస్తున్నారని తెలిపారు. సన్మానగ్రహీత రఫీ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన డాక్టర్ అరవిందబాబుతో పాటు పార్టీనాయకులకు కృతఘ్నుతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బడే బాబు, మీరవలి, కడియాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన వేద హాస్పిటల్స్ ఉచిత గుండె వైద్యశిబిరం

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** పల్నాడు బస్టాండ్‌లోని వేద హాస్పిటల్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతమైంది. వివరాలను హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ నవులూరి క్రాంతి కుమార్‌రెడ్డి తెలిపారు. వైద్యశిబిరాన్ని డాక్టర్ వెంకట లక్ష్మి పర్యవేక్షించారు. వైద్య శిబిరానికి వివిధ ప్రాంతాల నుండి 120మందికి పైగా రోగులు తమ



గుండె సంబంధిత వ్యాధి సమస్యల పరిష్కారం కోసం హాజరయ్యారు. వారికి అపోలో హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ పివి నరేష్ పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా ఈసీజి, ఎకోలను ఉచితంగా చేసారు. రోగులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ప్రతి నెల వేద హాస్పిటల్స్‌లో గుండె వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో అపోలో హాస్పిటల్స్ వారి సహకారంతో శస్త్రచికిత్సలు చేయటం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ క్రాంతి కుమార్‌రెడ్డి వివరించారు.


## వినరో భాగ్యము విష్ణుకథ లిరికల్ సాంగ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరోభాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రంతో మురళీ కిషోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో కిరణ్ సరసన కశ్మీర్మ పర్దేశీ నటిస్తోంది. ఇదివరకే



విడుదల చేసిన పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి దర్శన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతగా బాబు వ్యవహరిస్తున్నారు.. సత్యగమిడి, శరత్ చంద్రనాయుడు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఫిబ్రవరి 17న విడుదల కానుంది.

## మాస్ మహారాజా రవితేజ 'రావణాసుర' స్పెషల్ సాంగ్ రిలీజ్ డేట్



మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగం గా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. అభిషేక్ నామా, రవితేజ నిర్మాతలు. ఫస్ట్, స్పెషల్ ట్రాక్ గురించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ కలిసి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని మొదటి పాటను భీమ్స కలిసి సంగీతం అందిస్తున్న ఈచిత్రంలోని మొదటి పాటను పాపులర్ మ్యూజిక్ వేదిక్ బ్యాండ్ శాంతి పీపుల్ చేతుల మీదుగా ఫిబ్రవరి 5న హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్ వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈచిత్రం లో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కార్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవికి రావణాసుర ను థియేటర్లలో విడుదల చేయనున్నారు.

## హీరో అరవింద్ కొత్త చిత్రం ఎస్.ఐ.టి ఫస్ట్‌లుక్

అరవింద్ కృష్ణ రతజ్ రామన్ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటించిన చిత్రం ఎస్ఐటి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఎస్ఎన్ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వైజాగ్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై అరవింద్ కృష్ణరజత్ రాఘవ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటిస్తున్నారు..



విబిఆర్ దర్శకత్వం వహిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. స్క్రీన్‌ప్లే హైలెట్‌గా నిర్మితం అవుతోంది.. కౌశిక్ మేకల అనిల్ రాథోడ్,రుచిత సాదినేని ముఖ్యపాత్రలు పోషించారు.. ఇప్పటికే విడుదలైన ఈ సిసిమా టైటిల్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# గుండెల మీద చెయ్యేసుకుని వచ్చేయచ్చు ఈసినిమాకు: విశ్వక్‌సేన్

vaartha.com

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓవైపు భారీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ చిన్న సినిమాలతో పెద్దవిజయాలను అందుకుంటుంది.. దానికి ఉత్తమ ఉదాహరణ డీజే టిల్లు.. గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన ఈచిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే.. ఈ ఏడాది కూడ ఆ స్థాయిలో అలరించటాఇకి సితార సంస్థ రెడీ అవుతోంది.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా 'బుట్టబొమ్మ'.. సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య నిర్మాతలు.. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన వినోదంలో కథేముందో పాటకు ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది.. యువత ఈసిఇమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది.. ఈనేపథ్యంలో ఇప్పటికే ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్న యూనిట్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది.. హైదరాబాద్‌లోని ఎఎంబి మాల్‌లో జరిగిన ట్రైలర్ లాంచ్ వేడకకు యువసంచలనం విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా విడుదలైన ట్రైలర్, టైటిల్‌కు తగ్గట్టే అందంగా ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. బుట్టబొమ్మ కథ ఆరకు ప్రాంతంలో జరుగుతుంది.. అరకులోని అందమైన లొకేషన్స్‌ను చూపిసూత్త ట్రైలర్ ఆహ్లాదకరంగా ప్రారంభమైంది.. ఇందులో అనిఖా సురేంద్రన్ ఒక సాధారణ మధ్యతరగతి యువతిగా కన్పిస్తోంది.. చిన్నచిన్న కోరికలు , కొన్ని బాధ్యతలు, వయసొచ్చిన ఆడపిల్ల ఉన్న తండ్రి పడే ఆందోళన మధ్య ఆమె పాత్ర పరిచయమైంది.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, నిజానికి ఈ చిత్రంలో తాను నటించాల్సి ఉందన్నారు. కానీ డేట్స్ కుదరకపోవటంతో చేయలేకపోయానని అన్నారు. ఇది నాకు




చాలా ఇష్టమైన కథ అన్నారు. గుండెల మీద చేయివేసుకుని వచ్చేయొచ్చు ఈసినిమాకు అంత బాగుంటుందని అన్నారు. అనిఖా, సూర్యలకు మొదటి సినిమాకే సితార బ్యానర్‌లో వంశీగారి నిర్మాణంలో నటించే అవకాశం రావటం అదృష్టమని అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ఇది ఒక మంచి పల్లెటూరి కథ అన్నారు. అయిదేళ్ల క్రితం ఉయ్యాల జంపాల అనే సినిమా చూశామని, అలాంటి సినిమాలో సస్పెన్స్‌లు, ట్విస్టులు ఉంటే ఎలా ఉంటుందో అలా ఉంటుందన్నారు. ఈ సినిమా ఈ మధ్య చిరంజీవి గారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరసింహారెడ్డి ఇలా ఎక్కువగా మాస్ చిత్రాలు చూశామని, ఇపుడు క్లాస్ సినిమా చూస్తారన్నారు. సస్పెన్స్‌తో కూడిన ఒక విలేజ్ లవ్‌స్టోరీ అన్నారు. కార్యక్రమంలో అనిఖా సురేంద్రన్, , సూర్య వశిష్ట, నటి నవ్యస్వామి మాట్లాడారు.




## వైరల్ అవుతున్న 'మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ' కవర్‌సాంగ్

పెళ్లిసందడి సినిమాలోని మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ... అనే పాట ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. వేటూరి రచన, కీరవాణి సంగీతంలో చిత్ర ఆలపించగా, అప్పట్లో కె.రాఘవేంద్రరావు అద్భుతంగా తెరకెక్కించారు. అప్పటి హీరోయిన్ రవళి అందంతోపాటు తన అభినయాన్ని కూడ




అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు.. దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఇదే పాటను మళ్లీ వర్ధమాన నటి రేఖా భోజ్ రీక్రియేట్ చేశారు.. అంతేకాకుండా ఈ కవర్ సాంగ్‌ను రాఘవేంద్రరావు చేతులమీదుగానే లాంచ్ చేయగా, యూట్యూబ్‌లో విడుదలైంది.. ఆ పాట పాట ఫ్లేవర్ ఎక్కడా పోకుండా చాలా అందంగా చిత్రీకరించిన ఈ పాటలో నటి రేఖా భోజ్ అభినయం , అందం హైలెట్‌గా నిలిచాయని నెటిజన్లు అంటున్నారు. స్వల్ప వ్యవధిలోనే ఈ పాట సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది..

## ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ బంపర్ ఆఫర్

ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న దహనం అనే సినిమా మార్చి రెండో వారంలో విడుదలకు సిద్ధమైంది.. ఒక నాలుగు దశాబ్దాల క్రితం జరిగిన కొన్ని యదార్ధ సంఘటనలు ఆధారంగా నిర్మించబడిన ఈచిత్రం ఇప్పటికే ఆరు అంతర్జాతీయ ఫిల్మ్‌ఫేర్ అవార్డులను అందకుంది.. ఈచిత్రంలోని గరళం తాగినోడు గంగమ్మ మొగుడు అనే పాట పాట మంచి సాహిత్య విలువలతో ఆలోచింపజేసేలా ఉంది.. ఈ పాటను రిలీజ్ చేస్తూ పాడితే లక్ష, ఆడితే లక్ష మరియు తదుపరి



చిత్రంలో అవకాశం అనే పోటీని నిర్వహిస్తున్నట్టు నిర్మాత డాక్టర్ సతీష్ తెలిపారు. ఈ పాట ఒఎఫ్ఎం యూట్యూబ్ ఛానల్‌లో ఉంచటం జరిగింది.. ఈపాటను డౌన్‌లోడ్‌చేసుకుని తమదైన బాణీలో పాడి లేదామంచి డ్యాన్స కంపోజ్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు.. ఎవరి పోస్ట్‌కు ఎక్కువ వ్యూస్ వస్తే వారిని విజేతలుగా ప్రకటిస్తామన్నారు.. హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు.. ఫిబ్రవరి 28 వరకు పోటీ దారులు వారి పాటను పంపొచ్చని అన్నారు. కార్యక్రమంలో హీరో ఆదిత్యఓం. డైరెక్టర్ మూర్తిసాయి పాల్గొన్నారు.

## చెడ్డిగ్యాంగ్ తమాషా.. సంగతులు



అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ కానుంది.. ఈసినిమా టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ విడుదల చేశారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మా మూవీ టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ , టీజర్‌ను దర్శకుడు నాగ్‌అశ్విన్ , ట్రైలర్‌ను హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రిలీజ్ చేశారని తెలిపారు. టీజర్ ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. బిజినెస్ పరంగా కూడ చాలా హ్యాపీగా ఉన్నామన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకన్న ఈసినిమాను ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే 'గణతంత్ర'వ్యవస్థ శక్తిమంతం

మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, జనవరి 29: దేశ ప్రజలు గణతంత్ర స్ఫూర్తిని మరింతపటిష్టంచేసేందుకు నిరంతరం కృషిచేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే మరింతగా శక్తివంతం అవుతుందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. నెలవారీ 97వ మన్‌కీబాత్‌లో మోడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని, దేశం కోసం ప్రతి ఒక్కరూ పని చేసినప్పుడే మన గణతంత్రవ్యవస్థ శక్తివంతం కాగలదని అన్నారు. ఇటీవల పద్మా అవార్డులు సాధించిన విజేతల నుప్రశంసించారు. వారంతా కూడా 'మొదట దేశం' అన్న స్ఫూర్తితోనే ముందుకు నడిచారని గుర్తుచేసారు. పద్మా విజేతల్లో ఈసారి గిరిజన ప్రాంతంనుంచి ఎక్కువమంది సాధించుకున్నారని ఇది ఎంతో గర్వకారణమన్నారు. తోతో, హోక్యుయి, కువి, మండా తెగల గిరిజనులకు పద్మా అవార్డులు లభించడం దేశంలో వారుచేస్తున్న నిరంతర కృషికి నిదర్శనమన్నారు. దేశప్రజలందరికీ ఎంతో గర్వకారణం అన్నారు.వారి జీవితాలను మొత్తం 'మొదట దేశం' అన్న నినాదంతోనే అంకితంచేసారని అంకితభావంతో పనిచేసి ఎన్నడూ అవార్డులు రివార్డులజోలికి పోలేదని మోడీ అన్నారు. తాము చేపట్టిన పని పూర్తి అయిన తర్వాత లభించే సంతృప్తిని వారు పెద్ద అవార్డుగా పరిగణించారని గుర్తుచేసారు. ఇలాంటి గర్వకారణమైన ప్రముఖులను గౌరవించుకోవడం ద్వారానే దేశప్రతిష్ట కూడా మరింత ఇనుమడిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా 1200 ఏళ్లనాటి గ్రామంలో మినీ రాజ్యాంగ పీఠికను ఈసందర్భంగా ప్రస్తావించారు. తమిళనాడు లోని ఉతిర్మేరూర్ గ్రామంలో 1200 ఏళ్లనాటి మినీ రాజ్యాంగం ఉందని, గ్రామ సభను ఎలా నిర్వహించాలి, సభ్యులను ఎలా ఎంపిక చేయాలి అన్నవి వీటిలో పూర్తిగా వివరించిన శిలాశాసనం అక్కడ ఇప్పటికీ దర్శన మిస్తుందన్నారు. అదే విధంగా 12వ శతాబ్దంనాటి బసవేశ్వరుని అనుభవమండపం కూడా చరిత్రాత్మకమని అన్నారు. స్వేచ్ఛగా వర్చలు జరిగేవని గుర్తుచేసారు. కాక తీయ రాజుల కాలంలోని వరంగల్‌రాజులు కూడా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పశ్చిమదేశంలో భక్తిమార్గాలు దేశ సంస్కృతిని మరింత ప్రతిబింబించేలా చేస్తున్నారు. యోగా, చిరుధాన్యాలకున్న ప్రాధాన్యత తెలుసు వివరించిన మోడీ మనం చేసిన విస్తృతప్రచారంవల్లనే నేడు అంతర్జాతీయంగాప్రజలు యోగాను అనుసరిస్తున్నారని, ఫిట్‌నెస్ అనేది వారి జీవితాల్లో భాగంగా మారిందన్నారు. అదేవిధంగా చిరు ధాన్యాలను కూడా భారీ ఎత్తున వినియోగిస్తున్నారన్నారు. వారి ఆహారంలో చిరుధాన్యాలు ఒక భాగం అయ్యాయన్నారు. వీటివల్ల ఇపుడు సన్న చిన్నకారు రైతులకు ఎంతో మేలుజరుగుతున్నదన్నారు. నూడిల్స్,తృణధాన్యాలు, చిరుదాన్యాలనుంచి తయారయిన ఆరోగ్య రసాలు ఇపుడు జి20 వేదికల్లో ప్రదర్శనకు ఉంచుతున్నట్లు మోడీ వివరించారు. రీసైకిల్ అండ్ రీయూజ్ వ్యవస్థలో ఇవేస్ట్ ఇపుడు కీలకంగా మారుతోందన్నారు. ఇ వ్యర్థాలద్వారా 17 రకాల విలువైన ఖనిజాలను వెలికి తీస్తున్నారని, వాటిని విభిన్న పద్ధతుల్లోశుద్ధిచేస్తున్నారన్నారు. వాటిలో బంగారం, వెండి, రాగి, నికిల్ వంటివికూడా ఉన్నాయని గుర్తుచేసారు. కచరేకో కంచన్‌గా నేడు ఇవేస్ట్ మారిందన్నారు. వచ్చేనెల రెండవ తేదీన ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఈ భూములుఇపుడు అంతర్జాతీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయ న్నారు. రానురాను వీటిప్రాధాన్యత పెరిగిందని, స్థానికప్రభుత్వాలు, స్థానిక ప్రజాబృందాలే వీటిని పరిరక్షించడంలో ముందున్నారని, విభిన్నవైవిధ్యాలతో కూడిన ఈ చిత్తడి నేలల పరిరక్షణ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నదన్నారు.



## పాకిస్థాన్‌లో లోయలో పడిన బస్సు, 42మంది మృతి

ఇస్లామాబాద్, జనవరి 29: పాకిస్థాన్ నైరుతిప్రాంతంలో ఓవంతెనపైనుంచి బస్సు లోయలో పడిన ఘటనలో 42మంది మృతి చెందారు. ప్రమాదం అనంతరం బస్సులో మంటలు లేవడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని లస్బెల్లా జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ముగ్గురు సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 48మంది ప్రయాణికులున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్షలు చేయిస్తామని లస్బెల్లా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ హమ్జా అంజుమ్ తెలిపారు. బస్సు క్వెట్టా నుంచి కరాచీకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వంతెనపై ఓ స్తంభాన్ని ఢీకొట్టి లోయలో పడిందని చెబుతున్నారు. అతివేగం కూడా ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.


# 62మందితో సమాజ్‌వాది జాతీయ కార్యవర్గం

## అధ్యక్షుడుగా అఖిలేష్, ప్రధానకార్యదర్శిగా శివ్‌పాల్ యాదవ్




లక్నో, జనవరి 29: సమాజవాది పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. 62మందిసభ్యులున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్‌ను జాతీయ అధ్యక్షుడుగాను, ఆయన మేనమామ శివపాల్ యాదవ్‌ను ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకుంది. ఆదివారం మొత్తం జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. 14 మంది ప్రధాన కార్యదర్శుల్లో స్వామిప్రసాద్ మౌర్య, సీనియర్‌నాయకుడు అజామ్‌ఖాన్‌లు కూడా ఉన్నారు. శివపాల్, అఖిలేష్ యాదవ్‌లు 2016లోనే వేరుకుంపట్లు పెట్టుకున్నారు. తర్వాత మైయిన్‌పురి లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా మళ్లీ ఒక్కటి అయ్యారు. పార్టీ వ్యవస్థాపకులు ములాయంసింగ్‌యాదవ్ మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నిక సందర్భంగానే ఆయనమళ్లీ అఖిలేష్‌యాదవ్‌ను కలిసారు. 62 మంది సభ్యుల జాతీయ కార్యవర్గాన్ని పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటించింది. 2016లో శివపాల్‌యాదవ్ పార్టీ యుపి యూనిట్ అధ్యక్షుగా పనిచేసారు. ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్‌పై బహిరంగంగానేయుద్ధంప్రకటించారు. దీనితో యుపి కేబినెట్‌నుంచి ఉద్వాసనకు గురయ్యారు. ఆ తర్వాత శివ్‌పాల్‌యాదవ్ ప్రగతిశీల్‌సమాజ్‌వాదిపార్టీ (లోహియా)ను 2018లో స్థాపించారు. ఫిరోజాబాద్ నుంచి తన మేనల్లుడు అక్షయ్‌యాదవ్‌పై పోటీచేసారు. మోయిన్‌పురిలో ఐక్యతా రాగం వినిపించారు. మళ్లీ ఆయనకు పార్టీలో ప్రవేశం కల్పిస్తారని అప్పుడే వినిపించింది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగాపనిచేసిన మౌర్య బిజెపినుంచి ఎస్‌పిలోకి 2022 యుపి ఎన్నికల సందర్భంగానే వచ్చారు. అంతే కాకుండా ఫాజిల్‌నగర్‌స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఇతర ప్రధాన కార్యదర్శులపరంగా రవిప్రకాష్ వర్మ, మల్‌రామ్‌యాదవ్, విశ్వంబర్‌ప్రసాద్ నిషాద్, అవధేష్‌ప్రసాద్; ఇంద్రజీత్‌సరోజ్, రాంజీలాల్ సుమాన్, లాల్జీవర్మ, రామ్ అచల్ రాజ్‌బర్; జె ఆంథోని, హరేంద్రమాలిక్, నీరజ్‌చౌదరిలున్నారు. అఖిలేష్ జాతీయ అధ్యక్షుడుగానే కొనసాగుతారు. కిరణ్మయినందా జాతీయ ఉపాధ్యక్షులుగాను, రామ్‌గోపాల్‌యాదవ్ జాతీయ ప్రధాన ప్రత్యేకకార్యదర్శిగాను కొనసాగుతారు. సుదీప్ రంజన్‌సేన్ పార్టీ కోశాధికారిగా ఉంటారు. అలాగే 19 మంది జాతీయ కార్యదర్శులుంటారు. వారిలో మధు గుప్తా, కమల్ అఖ్తర్, రాజేంద్రచౌదరి, రాజీవ్‌రాయ్, అభిషేక్‌మిశ్రాలుంటారు. జయాబచ్చన్, అబూసిమ్ అజ్మి, రామ్‌గోవింద్‌చౌదరి, పవన్‌పాండే, లీలావతి కుష్వాహ్, ఉజ్వల్‌రమణ్‌సింగ్, అక్షయ్‌యాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, రాజ్‌కుమార్‌మిశ్రాలు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

## ఆస్పత్రిపై ఉక్రెయిన్ రాకెట్ దాడి, 14మంది మృతి



మాస్కో, జనవరి 29:ఉక్రెయిన్ జరిపిన రాకెట్‌దాడిలో 14మంది చనిపో యారని రష్యా రక్షణశాఖ వెల్లడించింది. లుగాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌లోని ఓ ఆస్పత్రిపై ఈదాడి జరిగిందని తెలిపింది. అమెరికాలో తయారైన హిమార్స్ రాకెట్ లాంఛర్లతో ఈ దాడి జరిపినట్లు పేర్కొంది. భారీగా పేలుడు పదార్థా లున్న రాకెట్లను ఉపయోగించడంతో ఆస్పత్రిలోని రోగులు, వైద్య సిబ్బందిలో మరో 24మంది గాయపడ్డారని రష్యా తెలిపింది.

**మూడో ప్రపంచ యుద్ధం వస్తే మిగిలేది బూడిదే : మరోసారి హెచ్చరించిన రష్యా**

మూడో ప్రపంచమనేది వస్తే అది యుద్ధ ట్యాంకులతోనో, విమానాలతోనో మొదలు కాదని, అదే జరిగితే ప్రపంచంలోని ప్రతిదీ బూడిదవుతుందని రష్యా భద్రతామండలి డిప్యూటీ చైర్మన్ మెద్వెదేవ్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తున్న దేశాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన టెలిగ్రాం అకౌంట్‌లో మెద్వెదేవ్ ఈ హెచ్చరికల్ని పోస్ట్ చేశారు. ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో చేసిన ప్రకటనను ఉటంకిస్తూ మెద్వెదేవ్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. రష్యా యుద్ధ ట్యాంకులు కీవ్‌నుగానీ, యూరప్ సరిహద్దుల్నిగానీ చేరుకుంటే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందని అంతకుముందు గైడో వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే మెద్వెదేవ్ తాజా వ్యాఖ్యలు చేశారన్నది గమనార్హం.

# హురియత్ కేంద్రకార్యాలయానికి ఎన్ఐఎ సీల్!



శ్రీనగర్, జనవరి 29: జాతీయ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద శ్రీనగర్‌లో ఉన్న హురియత్ కేంద్ర కార్యాలయాన్ని ఎన్ఐఎ అధికారులు ఆదివారం సీల్‌వేసారు. ఢిల్లీకోర్టు యుఎపిఎ పరిధిలో ఈ కార్యాలయం జప్తునకు ఆదేశించడంతో ఎన్ఐఎ అధికారుల బృందం వెనువెంటనే శ్రీనగర్‌చేరుకుని సీల్ వేసింది. అంతేకాకుండా రాజ్‌బాగ్‌లోని బహుళ అంతస్తుల భవనంలో ఉన్న కేంద్రకార్యాలయం ముందుభాగంలో ఎన్ఐఎ బృందం ఒక నోటీసును అంటించింది. ఉగ్రనిధుల సమీకరణ, సాయం అభియోగాలపై ఎన్ఐఎ అధికారులు నమోదుచేసినకేసుల్లో అన్ని వేర్పాటువాద సంస్థల కూటమి హురియత్ కాన్ఫరెన్స్ కేంద్ర కార్యాలయాన్ని ముందు సీల్‌చేయాలని ఎన్ఐఎ అధికారులు భావించారు. ఇందులోభాగంగానే ఢిల్లీ కోర్టును సంప్రదించి కేసు విచారణలోభాగంగా ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనగర్ ప్రధాన కార్యాలయంలోని గేటుకు ఒక జప్తు నోటీసును అంటించారు. 2017 జులై 24వ తేదీ అరెస్టు చేసిన నయీమ్‌ఖాన్ దేశీయంగాను, విదేశాలనుంచి వివిధ మార్గాల్లో నిధులు సమీకరించారని, విరాళాలు వసూలు చేసారని హవాలా మార్గంలోకూడా వేర్పాటువాదుల కోసం ఆందోళనకోసం ఉగ్రవాద కార్యకలాపాలకోసం నిధులు సమీకరించినట్లు ఎన్ఐఎ అభియోగాలు నమోదుచేసింది. మహ్మద్ హాఫీజ్‌సయీద్ ఇతరులకేసులకు సంబంధించి కూడా ఇలాంటికేసులే నమోదయ్యాయి. అయితే నయీమ్‌ఖాన్‌కు సంబధించి పూర్తి ఆధారాలున్నాయని తేల్చింది. ఎన్ఐఎ హురియత్ ఇతర మిలిటెంట్ సంస్థల నిధుల సమీకరణ కార్యకలాపాలను దర్యాప్తుచేస్తోంది. 1993లో స్థాపించిన హురియత్ కాన్ఫరెన్స్ 26 వేర్పాటు వాద సంస్థలకూటమిగా ఏర్పడింది. 2019 ఆగస్టునుంచి ఈ హురియత్ కార్య కలాపాలు నిలిచిపోయాయి. అంతేకాకుండా కార్యాల యాన్ని కూడా మూసివేసారు. హురియత్‌కాన్ఫరెన్స్ వ్యూహాత్మక నిరసనలకు దిగుతూనే సెక్యూరిటీ దళాలపై రాళ్లు రువ్వడం, నిరుద్యోగ యువ తను రిక్రూట్‌చేసుకుని వారిని చట్టవ్యతిరేక కార్యకలాపాలవైపు ప్రోత్సహించడం,ఉగ్ర కార్యక లాపాలవైపు ప్రోత్సహించడం, భారత ప్రభుత్వంపై పాత జమ్ము కాశ్మీర్‌వైపు నుంచి యుద్ధం ప్రకటించడం వంటిచర్యలు చేపట్టిందని వీటికి హురియత్ ఆజ్యం పోసిందని కేంద్ర స్థావరంగా నిలిచిందని ఎన్ఐఎ వాదించింది. ఐపిసి, యుఎపిఎ చట్టాలకింద పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న హాఫీజ్, ఎపిహెచ్‌సి సభ్యులు, నిషేధిత మిలిటెంట్‌సంస్థలు హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తాయిబా వంటి సంస్థలనుంచి నిధులు సమీకరణ, నిధుల అందచేత కూడా చేపట్టినట్లు కేసులు నమోదుచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వీరు ఉగ్రకార్యకలాపాలకు ఊతం ఇచ్చారని చెపుతూనే యుఎపిఎ చట్టంలో సెక్షన్ 33 (1)కింద హురియత్ ఆస్తుల జప్తునకు కూడా చర్యలు తీసుకుంది.

## ఢిల్లీకి ఖలిస్థాన్ సంస్థల నుంచి ముప్పు

### ఇంటెలిజెన్స్‌వర్గాల నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 29: దేశ రాజధాని ఢిల్లీకి ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థల నుంచి ముప్పు ఉన్నదని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఉగ్ర సంస్థలకు చెందిన స్లీపర్ సెల్స్ చురుగ్గా పని చేస్తున్నాయని ఇంటెలిజెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీలోని చాలా చోట్ల ఖలిస్థాన్ అనుకూల పెయింటింగ్‌లు, గోడలపై రాతలు కనిపిస్తున్నాయి. వికాశ్‌పురి, జనక్‌పురి,పశ్చిమ్ విహార్, పీరాగర్హి, పశ్చిమ ఢిల్లీలోని ఇతర ప్రాంతాల్లో ఇలాంటి రాతలు కనిపించగా పోలీసులు తొలగించారు. రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలోని చాలాచోట్ల ఖలిస్థాన్ పోస్టర్లు వెలిశాయి. సిక్ ఫర్ జస్టిస్, ఖలిస్థానీ జిందాబాద్, రెఫరెండం 2020 నినాదాలతో ఇవి ఉన్నాయి. వీటిని అంటించినవారిని ఇప్పటివరకు గుర్తించలేదు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆ మార్గాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు సిక్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జె)కు చెందిన గురుపత్వంత్‌సింగ్ విడుదల చేసిన వీడియో కలకలం సృష్టించింది. రిపబ్లిక్ డే రోజున ఉగ్రదాడులకు పాల్పడ్తామని ఆ వీడియోలో హెచ్చరించారు. జనవరి 26న ఇళ్లల్లోనే ఉండండి. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఢిల్లీనే మా లక్ష్యం. అదే రోజున ఖలిస్థాన్ జెండాను ఆవిష్కరిస్తాం అని గురుపత్వంత్‌సింగ్ ఆ వీడియోలో హెచ్చరించాడు.

## ప్రపంచదేశాల్లో 67.48 కోట్లకు చేరిన కరోనా కేసులు

### 67.59 లక్షలకు పెరిగిన మరణాలు

జెనీవా, జనవరి 29: ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి ఇప్పటికీ ఎక్కడా తగ్గలేదు. చిన్నచిన్న దేశాల్లో వెలుగులోకి వస్తున్న ఉపవేరియంట్లు మరింత భయపెడుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.59 లక్షలమంది చనిపోయారు. మరో 42,237 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.61కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.11కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.47 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.04 లక్షలమంది చనిపోయారు. మరో 6556 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.32 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.95 లక్షలమందిచనిపోయారు. మరో 8796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.81 కోట్లకుపైగా నమోదుకాగామరో 34.87లక్షలమందిఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 15.27 లక్షలమందిచనిపోయారు. మరో 16,022 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.47 లక్షలమందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,487 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,808 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 25,205 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,47,485 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 109, మృతి ఒకరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,82,639

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి29: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 109 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,639కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,057మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,120కి చేరగా, 79,88,619 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,632కి చేరింది. అందులో 67,56,874మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,861 చేరింది.అందులో 40,32,371మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,647కి చేరింది. అందులో 35,56,549 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

## పాకిస్థాన్‌లో ఘాటెక్కిన ఉల్లి

### కరాచీలో కిలో ధర రూ.250



కరాచీ, జనవరి 29: పాకిస్థాన్‌లో ఉల్లిధర ఘాటెక్కింది. కరాచీలో ఉల్లిగడ్డలు కిలో ధర రూ.250కి చేరింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో ఉల్లి కిలో ధర రూ. 200 నుంచి రూ.320 వరకూ ఉన్నదని ఆ దేశ మీడియా కథనంలో పేర్కొన్నారు. సింధు, బలూచిస్తాన్ నుంచి సరఫరాలు తగ్గిపోవడం, దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై పన్నుల భారం అధికంకావడం వల్లే ఉల్లిధర అనూహ్యంగా పెరిగిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. అక్కడి సెన్సిటివ్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం జనవర్ 26తో ముగిసిన వారంలో ఉల్లి కిలో ధర జాతీయసగటు రూ.200 నుంచి 320. జనవరి 5తో ముగిసిన వారంలో సగటు ధర రూ.180 నుంచి రూ.280గా నమోదైంది. ఇస్లామాబాద్‌లో ఈ ధర రూ.260 నుంచి రూ.320గా నమోదైంది.దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై గతేడాది డిసెంబర్ 31 వరకూ ఎలాంటి పన్నులూ లేవని, ఇప్పుడు కిలోకు రూ.18 నుంచి రూ.20 వరకు పన్ను రూపంలోనే చెల్లించాల్సి వస్తోందని పాకిస్థాన్ ఎక్స్‌పోర్టర్స్, ఇంపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్ అహ్మద్ తెలిపారు.పంట దిగుబడి తగినంత లేకపోవడంతో అఫ్ఘానిస్థాన్, ఇరాన్‌ల నుంచి ఉల్లి సరఫరాలు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈజిప్టు, టర్కీ,చైనా, దుబాయ్ నుంచి వచ్చే ఉల్లి దిగుమతులపై ఆధారప డుతున్నామని ఆయన తెలిపారు. జాతీయ డిమాండ్ నెలకు 150,000 టన్నులు కాగా, బలూచిస్థాన్, సింధు రాష్ట్రాల నుంచి 25,000 నుంచి 30,000 టన్నులమేరకే ఉల్లి దిగుమతి అవుతోందని ఆయన తెలిపారు. ధర తగ్గాలంటే కనీసం నెలకు లక్ష టన్నుల ఉల్లి సరఫరా జరగాలని ఆయన పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా పూర్ణా-తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, జనవరి 29 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పూర్ణా-తిరుపతి-పూర్ణాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఫిబ్రవరి 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు పూర్ణానుంచి బయల్దేరి, నాందేడ్ 1:10/15, ముద్ఖేడ్ 01:58/2:00, ధర్మాబాద్ 02:50/51, బాసర్ 3:00/01, నిజామాబాద్ 3:20/22, కామారెడ్డి 04:10/12, మేడ్చల్ 05:30/31, సికింద్రాబాద్ సాయంత్రం 6:35/50, నల్గొండ రాత్రి 8:39/50, మిర్యాలగూడ 08:58/59, నడికూడి 9:29/30, సత్తెనపల్లి 10:09/10, గుంటూరు 11:00/05, తెనాలి 11:55/57, బోపట్ల అర్ధరాత్రి 12:38/40, ఒంగోలు 1:38/40, నెల్లూరు 03:25/27, గూడూరు 04:20/22, శ్రీకాళహస్తి 06:19/20, రేణిగుంట 6:58/7:00, తిరుపతికి మంగళవారం ఉదయం 7:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఫిబ్రవరి 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుంట 8:28/30, శ్రీకాళహస్తి 8:54/55, గూడూరు 9:48/50, నెల్లూరు 10:40/42, ఒంగోలు అర్ధరాత్రి 12:10/12, బాపట్ల 01:18/20, తెనాలి 02:00/02, గుంటూరు 02:30/35, సత్తెనపల్లి 3:05/06, నడికూడి 4:00/01, మిర్యాలగూడ 04:50/51, నల్గొండ 05:25/27, సికింద్రాబాద్ ఉదయం 07:30/50, మేడ్చల్ 08:30/31, కామారెడ్డి 10:00/02, నిజామాబాద్ 11:00/02, బాసర 12:00/02, ధర్మాబాద్ 12:00/02, ధర్మాబాద్ 12:20/21, నాందేడ్ 02:00/10, పూర్ణాకు బుధవారం మధ్యాహ్నం 03:10 గటలకు చేరుకుంటుంది.

## ఎల్‌ఎసి సమీపంలో వ్యూహాత్మక రహదారి నిర్మాణం ప్రారంభం

### రెండేళ్లలో పూర్తి కానున్న ప్రాజెక్ట్

న్యూఢిల్లీ, జనవరి 29: చైనాతో సరిహద్దుగా భావించే వాస్తవాధీన రేఖ(ఎల్ఎసి) సమీపంలోని తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో భారత్ సరికొత్త రహదారి నిర్మాణం చేపట్టింది. ఈ రహదారి నిర్మాణంతో పాంగాంగ్ సరస్సు దక్షిణ ప్రాంతంలోని చుషుల్‌కు, తూర్పు లద్దాఖ్‌లోని డెమ్‌చోక్‌కూ మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్ని కలిపే 135 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. ఇది టిబెట్ నుంచి వచ్చే శరణార్థులు మన దేశానికి చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇటీవల ప్రారంభమైన ఈ రహదారి నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తి కానున్నాయి. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ దీని నిర్మాణ పనులను చేపట్టింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా లోమా ప్రాంతంలోని సింధూ నదిపై ఉన్న ఇనుప వంతెనను తొలగించి కాంక్రీట్ వంతెన నిర్మించనున్నారు. చైనాతో సరిహద్దు వివాదం జరిగిన ప్రాంతానికి భారీ ట్యాంకులను ఈ రహదారి ద్వారా తరలించే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం చుషూల్ నుంచి ఉన్న రోడ్డు లోమా వంతెన మీదుగా వెళ్తుంది. అయితే, ఈ మార్గం తరచూ మట్టి లేదా ఇసుకలో కూరుకుపోతుంది. దాంతో,దాదాపు మట్టిరోడ్డుపైనే ప్రయాణించాల్సి ఉంటుంది. ఇప్పుడు చేపట్టిన రహదారి పనులు పూర్తయితే చుషూల్..డెమ్‌చోక్ మార్గంలో ఎల్‌ఎసి వెంట మౌలిక వసతులు మెరుగవుతాయని లద్దాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ తాషీ గ్యాల్సన్ తెలిపారు.


# 2025లో అమెరికా..చైనా మధ్య యుద్ధం?

### అమెరికా సీనియర్ సైనికాధికారి జనరల్ మైక్‌మినిహన్

వాషింగ్టన్, జనవరి 29: అమెరికా, చైనా మధ్య 2025లో యుద్ధం తలెత్తే అవకాశమున్నదని యుఎస్ ఎయిర్ మొబిలిటీ కమాండ్(ఎఎంసి) చీఫ్ జనరల్ మైక్ మినిహన్ అంచనా వేశారు. ఎఎంసిలో 50,000మంది సిబ్బంది పని చేస్తున్నారు. 500 విమానాలున్నాయి. సైనిక దళాలకు సంబంధించిన రవాణా, ఇంధన సరఫరాను ఈ కమాండ్ పర్యవేక్షిస్తుంది. ఇండో..పసిఫిక్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ రెండు దేశాలు ఇటీవల ఒకరికొకరు హెచ్చరికలు జారీ చేసుకున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో తరచూ ఈ రెండు దేశాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల పరిస్థితిని చూశాం. తైవాన్‌ను తమ దేశంలో ఒక భాగంగా చైనా చెబుతోంది. తైవాన్‌ను తమ నుంచి ఎవరూ వేరు చేయలేరంటూ పరోక్షంగా అమెరికాను హెచ్చరిస్తూ వస్తోంది. తైవాన్‌లో 2024లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 2025లో అమెరికా, చైనా మధ్య యుద్ధం జరిగే అవకాశమున్నదని జనరల్ మైక్ మినిహన్ అంచనా వేసి ఉంటారు. తైవాన్ విషయంలో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇప్పటికే తమ సైన్యాన్ని ఆదేశించారు. ఆ దిశగా తీసుకుంటున్న చర్యల్ని తనకు ఫిబ్రవరి 28 వరకెల్లా నివేదించాలని జిన్‌పింగ్ ఆదేశించారు. చైనా సన్నద్ధతపై అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ గత నెల స్పందించారు. తైవాన్ జలసంధి వద్ద చైనా తమ సైనిక కార్యకలాపాలను ముమ్మరం చేస్తోందని తాము అనుమానిస్తున్నామన్నారు. తైవాన్ ఆక్రమణకు చైనా సిద్ధమవుతోందనడానికి దానిని ఓ సంకేతంగా భావిస్తామన్నారు. అయితే, అమెరికా, చైనాల మధ్య యుద్ధం విషయంలో తన అంచనాలు తప్పయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని జనరల్ మైక్ మినిహన్ అన్నారు. మరోవైపు మినిహన్ వ్యాఖ్యల్ని అమెరికా రక్షణశాఖ అభిప్రాయంగా తీసుకోవద్దని ఆ దేశ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.

## పాకిస్థాన్‌లో భారీ భూకంపం

### 6.3 తీవ్రత, పలు ప్రాంతాల్లో ప్రకంపనలు



ఇస్లామాబాద్, జనవరి 29: పాకిస్థాన్‌ను భారీ భూకంపం కుదిపేసింది. దేశ రాజధాని ఇస్లామాబాద్‌తోపాటు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రాంతాలు భూకంపం ధాటికి కదిలిపోయాయి. భూకంపలేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. తజకిస్థాన్ సమీపంలో 150 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 12.54 నిమిషాలకు భూప్రకంపనలు మొదలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఈ భూకంపం ప్రభావం రావల్పిండి, ముర్రీ, ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా, పెషావర్‌లలో కనిపించిందని పాక్ మీడియా పేర్కొంది. ఈ భూకంపం ప్రభావం ఇరాన్, భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లోనూ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రాణ, ఆస్తి నష్టం గురించి సమాచారం తెలియా ల్సి ఉంది. 2005లో పాక్‌ను భారీ భూకంపం కుదిపేయగా దాదాపు 74వేల మంది ప్రాణాలు కోల్పోయారు.



ఆదివారం ముక్తేశ్వరం-నరసాపురం రేవు వరకూ అమలాపురం మీదుగా బైక్ ర్యాలీ చేపట్టిన కోనసీమ జిల్లా రైల్వేలైన్ సాధన సమితి సభ్యులు

### కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్‌ను

# త్వరితగతిన పూర్తి చేయాలి

## ముక్తేశ్వరం నుండి సఖినేటిపల్లి రేవు వరకూ బైక్ ర్యాలీ

**అమలాపురం,జనవరి 29, ప్రభాతవార్త:** కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ త్వరితగతిన పూర్తి చేసి కోనసీమవాసుల చిరకాలవాంఛను నెరవేర్చాలని, కోనసీమలో రైలుకూత వినిపించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్ నుండి సఖినేటిపల్లి రేవు వరకూ బైక్ ర్యాలీ చేపట్టారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ రైల్వే సాధన సమితి ఆద్వర్యంలో అఖిలపక్ష సంఘాలచే అమలాపురం, బోడసకుర్రు,మామిడికుదురు, తాటిపాక,రాజోలు,మలికిపురం మీదుగా ఆదివారం సాగిని ఈ బైక్ ర్యాలీని వర్తకసంఘం నాయకులు గుత్తుల భాస్కరరావు జెండా ఊపి ప్రారంబించారు.సాధిస్తాం...సాధిస్తాం..కోనసీమ రైల్వేలైన్‌ను సాధిస్తాం..అంటూ ర్యాలీలో నినాదాలు చేసారు.ఈ సందర్బంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కోనసీమ జిల్లా రైల్వేలైన్‌ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని,రాష్ట్ర ప్రభుత్వ వాటాను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.దివంగత లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సీ.బాలయోగి ఈ ప్రాంత ప్రజలకు రైలు ప్రయాణం అందించానే ధ్యేయంలో 2011లో ఈ ప్రాజెక్టు తీసుకువచ్చారని, ఆయన మరణానంతరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ ప్రాంతానికి చెందిన అనేక మంది ప్రజాప్రతినిధులు ఈ నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేసారు.2014 తర్వాత అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు కృషితో అప్పటి కేంద్రప్రభుత్వం రూ.650 కోట్లు విడుదల చేయడంతో మూడు నదీపాయలైన గౌతమి, వశిష్ఠ, వైనతేయలపై వంతెనల నిర్మాణం చేపట్టిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ రూ. 354 కోట్లు ఇవ్వలేదనే నెపంతో నిర్మాణ పనులు నిలిపి వేయడం అన్యాయమన్నారు.రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం విడుదల చేయాల్సిన వాటా విడుదల చేయకుండా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ప్రాంతాన్ని అభివృద్ధికి దూరంగా ఉంచడం దారుణమన్నారు.కోనసీమ ప్రాంతంలో చమురు, సహజవాయువులు,కొబ్బరి,వరి వంటి ఉత్పత్తులు ఎగుమతి చేయడానికి రైలు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం వాటాను విడుదల చేసి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంగా రైల్వేలైన్ నిర్మానాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేసారు.కోనసీమ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు రాష్ట్ర,కేంద్రప్రభుత్వాలపై వత్తిడి తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు.కోనసీమలో విస్తారంగా లభ్యమవుతున్న చమురు నిక్షేపాల ద్వారా వేలకోట్ల రూపాయలను సంపాదించుకుంటున్న చమురు సంస్థల నుండి నిధులు సేకరించి రైల్వేలైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.

రైల్వేలైన్ పూర్తి అయ్యేవరకు కోనసీమ రైల్వేలైన్ సాధన సమితి, ప్రజల పక్షాన నిలబడి, రైల్వేలైన్ సాధన ఉద్యమంలో బాగ స్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రైల్వే లైన్ సాధన సమితి ప్రతినిధులు,వివిద సంఘాల, పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డా.నానీల నాగేంద్రకు రాష్ట్రస్థాయి పురస్కారం



**అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీకృష్ణదేవర విశ్వవిద్యాలయం తెలుగు తులనాత్మక సాహిత్యశాఖలో అకాడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ నానీల నాగేంద్రకు రాష్ట్రస్థాయి కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం-2023కు నాగేంద్ర పిహెచ్‌డి సిద్దాంత గ్రంథం ఎంపిక కావడం జరిగింది. నాగేంద్ర శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం పెడపల్లి గ్రామంలో ఈరమ్మ, చిన్న గరుడప్ప దంపతులకు జన్మించారు. దళిత కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదుగుతున్న నాగేంద్ర ఎందరికో ఆదర్శం. అనంతపురం జిల్లా నుంచి నానీలు రాసి నానీల నాగేంద్రగా అందరికీ సుపరి చితుడు. జాతీయ అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొని దాదాపు 50 పరిశోధన పత్రాలను సమర్పిం చాడు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖకు ప్రధాన కార్యదర్శిగా ఉంటూ నిరంతరం సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తూ చురుకైన పాత్రను నిర్వహిస్తున్నాడు. ఈ పురస్కారం రావడం పట్ల ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ప్రధాన ఆచార్యులు ఆచార్య జిబాలసుబ్రహ్మణ్యం సౌరపు గోవిందరాజులు బి ఈశ్వర్‌రెడ్డి, పూజారి ఈరన్న నందవరం కేశవరెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్, తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తది తరులు డాక్టర్ నానీల నాగేంద్రను అభినందించారు.

## గ్రేడ్-2 విఆర్వోల ప్రొబేషన్‌పై చర్యలు తీసుకోవాలి

**విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త :** ఏపిలో పనిచేస్తున్న సుమారు 3795 మంది గ్రేడ్ విఆర్వోలకు ప్రొబేషన్ డిక్లేర్‌కోసం ఎదురు చూస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు అన్నారు. రాత్రి పగలు సమయంతో పనిలేకుండా విఆర్వోలు పనిచేస్తూ, ఎంతో త్రీవవత్తిడికి గురవుతున్నారని, 2021లో సర్వే ట్రైనింగ్ ఎగ్జామ్స్ నిర్వహించని కారణంగా వీరికి ప్రొబేషన్ ఆలస్యమైనదని, ప్రస్తుతం సర్వే ట్రైనింగ్ నిర్వహించి ఎగ్జామ్ రిజల్ట్స్ కూడా ఇవ్వడం జరిగింది. కాని ఇప్పటి వరకు కొన్ని జిల్లాల్లో రిజల్ట్స్ వచ్చిన 1800 మందికి ప్రొబెషన్‌పై చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఫెయిల్ అయిన వారికి 13జీవో అమెండ్‌మెంట్ చేసి వారికి కూడా న్యాయం చేయాలని అధికారులకు ఇచ్చిన వినతి పత్రాల్లో కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రేడ్-2 విఆర్వోల ప్రొబెషన్ విషయంలో చర్యలు తీసుకొని వారందరికి న్యాయం చేయాలని, రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవింద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు కోరారు.

## లోన్‌యాప్‌ల వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య



**విజయవాడ క్రైం,జనవరి 29,ప్రభాతవార్త:** లోన్ యాప్ వేధింపులు భరించలేక విజయవాడకు చెందిన రాజేష్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పు చెల్లించలేదని యాప్ నిర్వాహకులు రాజేష్ ఫొటోలను మార్ఫింగ్ చేసి అతని భార్యకు పంపడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాజేష్ ఆత్మహత్య చేసుకున్నాడు.కొద్ది రోజుల క్రితమే మరో వ్యక్తి కూడా యాప్ నిర్వాహకుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. లోన్ యాప్ నిర్వాహకుల బారిన పడవద్దని పోలీసులు ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినా ప్రజలు మాత్రం వారి మాటను పెడచెవిన పెడుతుండటం కలవర పెడుతోంది.

## తన జీతంలో కోత విధించాలని కోరిన గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 29:** మాంద్యం భయాల నేపథ్యంలో సిబ్బందిని తొలగిస్తున్న కార్పొరేట్ కంపెనీలు తమ కీలక ఉద్యోగుల జీత, భత్యాలను తగ్గించేందుకూ సిద్ధమయ్యాయి. గత వారం 12 వేలమంది ఉద్యోగులకు తొలగిస్తూ గూగుల్ సంస్థ లేఆఫ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ సంస్థ నిర్వహించిన కీలక సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఆపైస్థాయి ఉద్యోగుల జీతాల్లో కోత ఉంటుందని సుందర్‌పిచాయ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తన విషయంలోనూ సుందర్‌పిచాయ్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తన జీతంలో కోత విధించాలని సిబ్బందికి సూచించినట్లు తెలుస్తోంది. అయితే, కోత ఎంత అనే దానిపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఓ ఇ..మెయిల్ సందేశం ద్వారా 12 వేలమందిని తొలగిస్తున్నట్లు సుందర్‌పిచాయ్ వెల్లడించడం పట్ల గూగుల్ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులు ఆయణ్ని తీవ్రంగా తప్పుపట్టారు. యాజమాన్యానికి తమ వాదన వినిపించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఉన్నపళంగా తొలగించడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్నమయ్య ప్రాజెక్టు టెండర్ల ఖరారులో ప్రతిష్టంభన

### రూ.635కోట్ల వ్యయంతో పుర్నిర్మాణం

### సాంకేతిక బిడ్ తెరిచారు.. ఫైనాన్స్ బిడ్‌కు 'బేరం' కుదరలేదా?



కొట్టుకుపోయిన్న అన్నమయ్యప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్

**రాజంపేట అర్బన్, జనవరి 29 ప్రభాతవార్త:** అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ టెండర్లలో ఉన్నతస్థాయిలో అనుమతులు తీవ్ర జాప్యం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టెండర్లలో పారదర్శకత కోసం జగన్‌సర్కార్ రివర్స్ టెండరింగ్ విధానం అమల్లోకి తెచ్చిన ఆలస్యం కావడంపై ఉన్నతస్థాయిలో ఆర్థిక బేరసారాలు కుదరకనే అనుమతి ఇవ్వలేదనే ఆరోపణలకు బలం చేకూరుతున్నాయి. టెండర్లు పూర్తయి 17 రోజులైనా రాష్ట్ర జలవనరులశాఖ అనుమతి రాకపోవడంతో అన్నమయ్య ప్రాజెక్టు టెండర్ల ఫైనాన్స్ బిడ్ తెరిచే విషయంలో ప్రతిష్టంభన నెలకొంది. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలో 2021 నవంబరులో వరదలు పోటెత్తడంతో చెయ్యేరునదిపై నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయింది. డ్యామ్‌పునరుద్ధరణకు నిపుణుల కమిటి ఏర్పాటు, ఆ తర్వాత డిజైన్‌లు ఖరారు, ఇతరత్ర పనులు పూర్తయ్యేందుకు యేడాది పట్టింది. గత యేడాది నవంబరులో ప్రాజెక్టు పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు డిసెంబరులో జలవనరులశాఖ డిసెంబరు 24న అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి టెండరు నోటీసు జారీ చేసింది. డిసెంబరు 26 నుంచి టెండర్ల ప్రక్రియ మొదలైంది. ఈ యేడాది జనవరి 10 నాటికి టెండర్ల దాఖలుకు గడువు ముగిసింది. 11న జలవనరులశాఖ అధికారులు టెండర్లు పిలిచారు. టెండరు నిబంధనలో పేర్కొన్న మేరకు హైదరాబాదుకు చెందిన ఎం/ఎస్ రాఘవ కన్‌స్ట్రక్షన్, ఎం/ఎస్ శ్రీరాజ రాజేశ్వరి కన్‌స్ట్రక్షన్‌లు టెక్నికల్ బిడ్‌లో అర్హత సాధించి నిలబడ్డాయి. మరుసటిరోజే ఫైనాన్షియల్ బిడ్(కమర్షియల్ బిడ్)ను రివర్స్ టెండరింగ్ ద్వారా పూర్తి చేయాల్సి ఉండగా వాయిదా వేశారు. కమర్షియల్ బిడ్ తెరిచేందుకు ప్రభుత్వ అనుమతి రాలేదని అధికారికవర్గాలు చెబుతున్నాయి. ఇంత జాప్యం ఎందుకంటే వారివద్ద సమాధానం లేదు. కాగా అధికారిక వర్గాల్లో మాత్రం గత 4 నెలలుగా ప్రాజెక్టు అంచనాలు రూపొందించే నాటినుంచే హైదరాబాదుకు చెందిన ప్రముఖ నేత నిర్మాణ సంస్థ పాలోప్ చేస్తుందని ప్రచారం జరిగింది. ఉన్నతస్థాయిలో చర్చలు కూడ జరిగినట్లు తెలిసింది. రాష్ట్ర పెద్దలు కూడ ఆ నిర్మాణ సంస్థ వైపే మొగ్గు చూపినట్లు తెలిసింది. అంతా సంస్థ అనుకున్నట్లే జరిగింది. అయితే టెండర్ల ఖరారులో ఎందుకింత జాప్యం జరుగుతుందనేందుకు సమాధానం లభించడంలేదు. ప్రాజెక్టు టెండర్లు త్వరగా ఖరారు చేసి పనులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# టిటిడి ధార్మిక కార్యక్రమాలు అద్భుతం

## అఖిల భారత హిందూ సాధుసంఘం మద్దతు



**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మప్రచారానికి టిటిడి నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను అఖిల భారత హిందూ మహాసభ,సాధుసంఘం స్వాములు కొనియాడారు. హిందూ ధర్మప్రచారానికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. తిరుపతిలో అఖిల భారత హిందూ మహాసభ జరిగింది. ఆదివారం తిరుమలకు విచ్చేసిన పలువురు హిందూ సాధుసంఘం స్వాములతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అన్నమయ్యభవనంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా టిటిడి నిర్వహిస్తున్న పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను వారికి వివరించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఎస్సీ,ఎస్టీ ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల జీర్ణోద్ధారణ, శ్రీనివాసకల్యాణాలు, శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు, వేద పారాయణం, హోమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గోసంరక్షణ కార్యక్రమాలను వివరించారు. విద్య, వైద్య సామాజిక రంగాల్లో సేవా కార్యక్రమాలను ఇఒ ధర్మారెడ్డి స్వాములకు వివరించారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో 6కోట్లమంది సభ్యులు ఉన్నారని అఖిల భారత హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి, అయోధ్య కమలేష్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి యోగి అతిదేశ్వరానంద పర్వతస్వామి , సాధు సంఘం ఏపి చీఫ్ లలిత భరద్వాజ దత్తపీఠం స్వాఇ మహేశ్‌స్వామి, తెలంగాణా చీఫ్ సర్వేశ్వరానంద అంబికా శివాచార్యస్వామి, అయోధ్యరామ మందిరం ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కమల్‌నయన్‌దాస్, మహేంద్రదాస్, శరద్‌శర్మతో బాటు 77మంది స్వాములు పాల్గొన్నారు. హెచ్‌డిపిపి ఎఇఒ శ్రీరాములు, సూపరింటెండెంట్ క్రాంతి వీరికి శ్రీవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. భక్తులకు కల్పి స్తున్న సౌకర్యాలు, దర్శనం తదితర వాటిపై టిటిడి బోర్డునుఅభినందించారు.

# దేశ అభివృద్ధిని వెనక్కినెట్టిన ఘనత మోడీదే!

### ● కార్మికుల కడుపు కొట్టడంలో పోటీ పడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ● సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలు ●ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు



సభలో ప్రసంగిస్తున్న ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 29 ప్రభాతవార్త:** 100 లక్షల కోట్ల రూ॥లు అప్పులు చేసి దేశ అభివృద్ధిని వెనక్కు నెట్టిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు అన్నారు.ఆంధ్రప్రదేశ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బైరాగిపట్టెడలోని కృష్ణారావు ప్రాంగణంలో హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్న ఆంజనేయులు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓబులేసు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తూ కార్మికుల కడుపులు కొడుతూ నరేంద్ర మోడీ కార్మిక శాఖను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇదే దారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైతం పయనిస్తున్నారని మండిపడ్డారు.మూడు శాతం మాత్రమే కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వాలకు పన్నులు కడుతున్నాయని,97 శాతం కార్మికులు,ఉద్యోగులు పన్నులు కడుతున్నారనే విషయం మోడీ గ్రహించాలన్నారు.లక్షలాదిమంది పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,అలాగే వారికి పిఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఒక లారీ ఇసుక ధర లక్ష రూ॥లకు చేర్చాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉబలాటపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో భవన నిర్మాణ రంగం కుదేలయందని,కార్మికులు పనులు లేక రోడ్డుమీద పడ్డారని వాపోయారు.రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 1 కోటి 78 లక్షల మంది కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి మాట్లాడుతూ లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గతంలో గుజరాత్‌లో జరిగిన ఎన్నికల్లో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని,మళ్లీ అధికారంలోకి రావడానికి కార్పొరేట్ కంపెనీలకు అండగా ఉండాలని మోడీ ప్రధాన అజెండాగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. జీఓ నెంబర్ 1 తీసుకొచ్చి ధర్నాలు,సభలు పెట్టకూడదని నియంతృత్వ పోకడలతో జగన్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి,ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుమార్‌రెడ్డి,రాధాకృష్ణ,నగర అధ్యక్ష కార్యదర్శులు రాజా,ఎన్‌డి.రవి,నాయకులు అంజి బాబు, రమణ, సాంబశివరావు, చంద్రశేఖర్ నాయుడు, చిన్నం పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలను ప్రోత్సహించండి

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ వినతి



ఫెడరేషన్ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:** ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఇన్పుట్లను సమర్పించాలని కోరుతుందని, 2023-24 కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు అణచివేతకు పాల్పడే రాజకీయాలను ప్రోత్సహిస్తు, తక్కువ సమస్మతి ఖర్చులు, ఎగుమతులు పెంచడం, పొదుపు వ్యాపారంచేయడం ఖర్చు తగ్గించడం రాబోయే బడ్జెట్, మా ఎనమిక్ ఫోరమ్ నుండి వ్యాఖ్యల కోసం కొన్ని సూచనలతో ఫారెక్స్ గ్లోబల్ అనిశ్చితులు, గట్టిఆర్థిక పరిస్థితులను సాధ్యమైన ప్రపంచ మాంద్యం, కోవిడ్ తర్వాత పెరిగిన ఖర్చులు మన పరిశ్రమకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి తక్షణ శ్రద్ద అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఒక విజ్ఞప్తి చేశారు. జిఎస్సటికి జరిమానా రేటు 12 శాతం ఉండాలని, ప్రస్తుతం, జిఎస్టీ ఆలస్యంగా చెల్లింపులకు సంవత్సరానికి 18-24 శాతం వడ్డీ వర్తిస్తుంది. జిఎస్టీరిఫండ్ విషయంలో ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీరేటు మాత్రమే 6శాతం అందువల్ల వ్యాపార సౌలభ్యంకోసం, జిఎస్టీకి జరిమానా రేట్లు తప్పనిసరిగా ఉండాలని ఎపి ఛాంబర్‌ఆఫ్ కామర్స్ నుండి అభ్యర్థిస్తున్నామని తెలిపారు. ఐటి శాఖకు అనుగుణంగా 12 శాతానికి తగ్గింపు ఉండాలని, జిఎస్సటీ చెల్లింపు రసీదుపై చెల్లించాల్సి ఉంటుందని. ఇన్వాయిస్‌పై చెల్లింపు అందుకోకపోతే జిఎస్టీ చెల్లింపు ఆర్థిక వ్యాపారంలో భారం. ప్రత్యేకించి ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు ఇది జరుగుతందన్నారు. ఇన్వాయిస్‌లు సమర్పించిన రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ రంగ పనులు బిల్లు స్వీకరించబడిందా లేదీ అనేదానితో సంబంధం లేకుండా, వ్యాపారం చెల్లింపును ముగిస్తుంది జిఎస్టీ అని వివరించారు. మీ పరిశీలనకోసం మేము ఈ కింది ప్రతిపాదనలను ఇక్కడ సమర్పిస్తున్నాము. సిజిఎస్టీ నిబంధనలు, 2017లోని రూల్-37లో పేర్కొన్న 180 రోజుల సమయం కస్టమర్ బిల్‌మొత్తాన్ని చెల్లించడానికి వీలు కల్పించే విధంగా 30 రోజులకు తగ్గించబడింది 30 రోజుల్లోనేనని తెలిపారు. రెండో అంశంగా వ్యాపారాలు మరింత శ్రమతో కూడినసేవా పరిశ్రమకు సంబంధించి,రివర్స్ చార్ట్ మెకానిజం వంటి పద్ధతిని ప్రభుత్వం తీసకురావాలని (ఆర్సీఎం), వినియోగదారులు జిఎస్టీలో కొంత శాతంచెల్లించే టిడిఎస్ నిబంధనలు నేరుగా ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వడం. ఒకే జిఎస్టీ రేటు సమ్మతి భారం తగ్గిస్తుందని ఎంతో సహాయపడుతుందని ఎంఎస్ఎంఈలు తమ వ్యాపారాలపై దృష్టి సారించాయని విజ్ఞప్తిచేసారు. ఇది ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. బ్యాంకులు తమ వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా వడ్డీ రేటు తగ్గింపును ఆమోదించలేదని ఆర్బీఐ, ప్రభుత్వ ఆదేశాలు, ఎంఎస్ఎంఈలకు రుణ ఖర్చులు అధికంగా ఉంటాయని, ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులందరికీ ఆటోమేటిక్ ఇన్సూరెన్స్ కవర్, 50శాతం ప్రీమియం చెల్లించాలని శ్రీమతి నిర్మాలా సీతారాంను ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ కోరారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 6 లక్షలకు పెంచాలి జీవన వ్యయం, సామాజిక భద్రత ఉద్యోగాల విస్తరణ, నికర సృష్టి కోసం ఖర్చు చేసే కంపెనీల కోసం, మొత్తం ఇఎస్ఐ, పిఎఫ్ కంపెనీల వాటాను 3 సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు.. ఇది సామాజిక ఉత్సాహాన్ని పెంచుతుంది.

**పెట్టుబడి అవసరం :** అణు, సౌర, ప్రత్యామ్నాయ శక్తి వ్యయాన్ని తగ్గించడానికి భారీ పెట్టుబడి అవసరం ఉంది. భౌగోళిక రాజకీయ శక్తి స్వాతంత్ర్యం, విదేశీ కరెన్సీ అవసరాన్ని తగ్గించడానికి శక్తులు. మన జనాభా అధికంగా ఉన్నందన ఆహార భద్రతలో భారీ పెట్టుబడి అవసరం ఉంది. మనం దాదాపు ప్రతి పంటలో ఎకరానికి ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. పరిశోధనలో పెట్టుబడులు పెట్టాలి ఎకరానికి ఉత్పాదకతను పెంచండి. **నిరుద్యోగ బీమా :** నిరుద్యోగ బీమా కోసం ప్రభుత్వం ప్రణాళిక వేయాలి. యుఎస్ఎ మోడల్కు అనుగుణంగా తగ్గించడానికి భారీ తొలగింపులు, కంపెనీలు పోటీ ఉంటుంది.

**మూలధన లాభం :** ఆదాయం పెట్టుబడి పెట్టినప్పుడు భూమిపై మూలధన లాభం సున్నా చేయమని మేము అభ్యర్థిస్తున్నాము. స్టార్టప్లు లేదా స్టాక్స్ మార్కెట్ కంపెనీలకు మూలధన వ్యయాన్ని తగ్గించడానికి, ప్రోత్సహించడానికి పెద్ద ప్రాజెక్టులకు సులభంగా క్యాపిటలైజేషన్, ఇది భూమి నుంచి ఉత్పాదక ఆస్తులకు డబ్బును తరలిస్తుంది. ఉత్పాదకత.

**మూలధన లాభాల పన్ను మినహాయింపు :** దాయం పెట్టుబడి పెట్టినప్పుడు భూమిపై మూలధన లాభం సున్నా చేయమని మేము అభ్యర్థిస్తున్నాము. స్టార్టప్లు లేదా స్టాక్స్ మార్కెట్ కంపెనీలకు మూలధన వ్యయాన్ని తగ్గించడానికి, ప్రోత్సహించడానికి పెద్ద ప్రాజెక్టులకు సులభంగా క్యాపిటలైజేషన్, ఇది భూమి నుంచి ఉత్పాదక ఆస్తులకు డబ్బును తరలిస్తుంది. ఉత్పాదకత. మూలధన లాభాల పన్ను మినహాయింపు : మేము రాజధాని లాభాలు మినహాయింపు అభ్యర్థించవచ్చు. ఒక వ్యాపార వేత్త లేదా వ్యాపారం ఆస్తిని విక్రయిస్తుంది. ఉపయోగిస్తుంది. బ్యాంక్ రుణాన్ని క్లియర్ చేయడానికి అదే చర్యలు. అందుకే క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ బ్యాంక్ రుణం తిరిగి చెల్లించాల్సిన అవసరం ఎంత వరకు ఉందో మినహాయింపు ఇవ్వబడింది. ఎందుకంటే చాలా కొద్దిమంది వ్యాపారాలు ఆర్థిక ఒత్తిడికి గురయ్యాయి. ఎన్పిఎలుగా మారుతున్నాయి. బయటకు రావడానికి దీంతో కొన్ని కంపెనీలు, ఆస్తులను లిక్విడ్ చేసి ఎన్పీఎల నుంచి బయటకు రావాల్సి వచ్చింది. పైన పేర్కొన్న సూచనలను సానుకూలంగా పరిగణించాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పైడా కృష్ణప్రసాద్ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామ్‌కు విజ్ఞప్తి చేశారన్నారు.

# జాతీయస్థాయి నేతలొస్తున్నారు.. సౌకర్యాలపై శ్రద్ధ పెట్టండి

● నాందేడ్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పనులను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బోధన్ ఎమ్మెల్యే షకీల్, టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సభాస్థలితోపాటు పార్కింగ్ ప్రదేశాలు, బారికేడ్లు, ఇతర పనుల ప్రగతిని పర్యవేక్షిం చారు. సిఎం కెసిఆర్‌తోపాటు జాతీయస్థాయి నేతలు వస్తున్నందున ఎవరికి ఎలాంటి అసౌ కర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సభా ప్రాంగణానికి చేరుకునే మార్గాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలా మంది బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతు న్నారన్నారు. ఫిబ్రవరి 5న నిర్వహించనున్న సభలో సిఎం కెసిఆర్ సమక్షంలో మహారాష్ట్రకు చెందిన రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరను న్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు. అదేవిధంగా మహారాష్ట్ర ప్రజలకు సైతం తెలంగాణ మోడల్ తరహా పాలన కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికలకు తమ పార్టీ సమాయత్తం అవుతుందన్నారు. భావసారూప్యత కలిగిన వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

## థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు రూ.4,854 కోట్ల లాభం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,854.36 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని సంపాదించింది. ఈ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ నికర లాభం ఆర్జించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. క్రితం సంవత్సరంతో పోలిస్తే ఇది దాదాపు 5 శాతం ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 4,626.11 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో ఎన్టీపీసీకి వచ్చిన మొత్తం ఆదాయం 33,783.62 కోట్ల రూపాయల నుండి 44,989.21 కోట్ల రూపాయలకు పెరిగింది. కాగా 2022 సంవత్సరం ఏప్రిల్ నుండి డిసెంబరు నెల వరకూ కంపెనీ సగటు విద్యుత్ టారిఫ్ ఏడాది క్రితం యూనిట్‌కు 3.95 రూపాయలతో పోలిస్తే 4.96 రూపాయలుగా ఉంది.



## శ్రీనగర్‌లో భారత్ జోడోయాత్ర.. పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శ్రీనగర్ వెళ్లారు. భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ వద్ద భారత్ జూడో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రేవంత్‌రెడ్డితోపాటు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి నాయకులు చామల కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు. దీంతోపాటు సోమవారం ఉదయం గాంధీభవన్‌లో సైతం పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. గాంధీభవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణతోపాటు మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీకి నివాళులు అర్పించనున్నారు.

### ప్రతిపౌరుడు దేశభక్తితోపాటు

# సనాతన ధర్మాన్ని ఆచరించాలి

● నమో మిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు దేశభక్తితోపాటు సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని నమోమిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు అలవరుచుకుని సర్వేజనా సుఖినోభవంతు అనే ఉపనిషత్తు వ్యాఖ్యలను ఆచరణలో పెట్టాలని అఖిల భారత హిందూ మహాసభ పిలుపునిచ్చిందని తెలిపారు. అఖిల భారత హిందూ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పీఠాధిపతుల సమావేశంలో నిర్ణయించిన తీర్మానా లను సురేష్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విదేశీ, పాశ్యాత్య వ్యామోహంతో హిందు వులలో ఏర్పడిన నిర్లక్ష్యవైఖరితో హిందూ ధర్మానికి విఘాతం కలుగుతోందని మహాసభ అభిప్రాయం వ్యక్తం చేసిందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, గుడిగోపురాలను, నాగరికతను కాపాడుకోవడంతో రోజురోజుకు వెనుకబడుతున్నామని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ధర్మాని రక్షించండి ధర్మం మిమ్మల్ని రక్షిస్తుం దన్నది విస్తృతంగా ప్రచారం చేయాల న్నారు. మన సంస్కృతికి మూలాధారమైన గుడిగోపురాలు ధర్మరక్షణ కోసం అనేక కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ ధర్మచార్య సంస్థాన్ ప్రధాన కార్యదర్శి శ్రీయోగి పీఠం యోగి అతిద్వేశ్వరానంద పర్వత స్వామీజి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీనివాసవ్రతధార జీయర్, రామాయణం దాసస్వామిజీ, త్రిదండి కరపత్రి మహారాజ్‌తోపాటు దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల పీఠాధిపతులు పాల్గొన్నారు.

## జనవనరుల దోపిడీపై ఢిల్లీలో నేడు టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం దీక్ష

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** విభజన హామీలు, కృష్ణానదీ జలాల సమస్యలపై ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రో.కోదండరాం మౌనదీక్ష చేపడుతున్నారు. సోమవారం ఢిల్లీలో జంతర్ మంతర్‌వద్ద దీక్ష చేపడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న జలవనరుల దోపిడిపై ఈ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 31న కాన్సిట్యూషన్ క్లబ్‌లో కెసిఆర్ పాలనపై సెమినార్ ఉంటుందన్నారు. యోగేంద్ర యాదవ్ వంటి వక్తలు కెసిఆర్ పాలనపై మిగిల్చిన నష్టంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారన్నారు. పబ్లిక్ రంగ సంస్థలు, రాష్ట్ర స్థాయి సంస్థల విభజన ఇంకా జరగలేదని, విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో కీలక అంశాలు ఉన్నాయన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా వాటిపై దృష్టి పెట్టలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, పారిశ్రామిక రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం అడగకపోవడంతో కేంద్రం పట్టించుకోలేదన్నారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఏ అంశం కూడా అమలు కాలేదని కోదండరాం అన్నారు. కృష్ణానదీ జలాల్లో 170 టిఎంసిల నీరు మాత్రమే తెలంగాణకు దక్కిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటి వాటాతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం అసాధ్యం అన్నారు.

### ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మార్కుల అంశంపై

## ప్రభుత్వ సానుకూల నిర్ణయం.. బిజెవైఎం పోరాట విజయం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మల్టిపుల్ జవాబులున్న ప్రశ్నలకు మార్కులు కలపాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బిజెవైఎం కార్యకర్తలు, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పోరాట విజయం అన్నారు. హైకోర్టు ఆదేశాల అమలు కోసం పోరాడితే తప్ప స్పందించని నియంత ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగడం దురదృష్టకరం అన్నారు. 317 జిఓను సైతం సవరించి స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపా ధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వా లన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లున్న స్కూల్ అసిస్టెంట్‌లకు మాత్రమే స్పౌజ్ బదలీలను వర్తింపచేయడం అన్యాయం అన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లతో పాటు ఎస్‌జిటి టీచర్లకు సైతం స్పౌజ్ బదిలీల్లో అవకాశం కల్పించాలన్నారు.

# సాగుకు ప్రాధాన్యత ఇవ్వని బ్యాంకులు

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయానికి బ్యాంకులు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అభివృద్ధి పనులకే ఎక్కువ రుణాలు ఇస్తుండగా, వ్యవసాయానికి తక్కువగా ఉంది. జిల్లాలన్నింటిలో వివిధ రంగాలకు అన్ని బ్యాంకులు ఇచ్చిన రుణాల మొత్తం 6,43,750 కోట్ల రూపాయలుగా లెక్క తేలింది. అయితే యాసంగి సీజనులో 21 వేల కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలనే లక్ష్యానికి గాను దాదాపు 90 శాతంకు పైగా ఈ సీజనులో సాగు కాగా, రైతులకు బ్యాంకులు ఇచ్చింది మాత్రం 13 వేల కోట్ల రూపాయలుగానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు రుణాల పంపిణీ ఎక్కువగా ఉంది. ఈ మేరకు ప్రస్తుత యాసంగి సీజనుతో పాటు, 2022-23 ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం రుణాలు డిపాజిట్ల నిష్పతి రాష్ట్ర సగటు తెలంగాణలో 100 శాతంగా నమోదైంది. జాతీయ సగటుకు ఇది 74 శాతంగా ఉంది. కానీ జాతీయ సగటు కన్నా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తక్కువగా రుణాలు పంపిణీ చేశాయి. రంగారెడ్డి జిల్లాలో 68 శాతం, మేడ్చల్‌లో 70 శాతం తక్కువగా రుణాలు పంపిణీ చేసినట్లు నివేదికలో వెల్లడైంది. రాష్ట్రంలో కెల్లా అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలో డిపాజిట్లతో రుణాలు పోల్చితే 222 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 194 శాతం, నల్లగొండ జిల్లాలో 189 శాతం మేర అధికంగా రుణాలు ఇచ్చాయి. ఇదే సమయంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 35,496 కోట్ల రూపాయల మేర జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు ఉండగా, రుణాలు మాత్రం 68 శాతం చొప్పున 23,984 కోట్ల రూపాయలుగా ఉంది. అదేవిధంగా సొమ్ము ఎంత ఉందనే లెక్కలను పరిశీలిస్తే అత్యల్పంగా ములుగు జిల్లాలో 27 బ్యాంకుల్లో 861 కోట్ల రూపాయల డిపాజిట్లుగా ఉండగా, 1,025 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారు. అత్యధికంగా హైదరాబాద్‌లోని 1,210 బ్యాంకుల్లో 3,70,356 కోట్ల రూపాయల మేర డిపాజిట్లు ఉండగా, అంతకన్నా ఎక్కువగా 3,79,026 కోట్ల రూపాయలను రుణా లుగా పంపిణీ చేశాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లలో 63 శాతం కేవలం 3 జిల్లాల్లోనే ఉండటం విశేషం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లోని బ్యాంకుల్లో భారీగా డిపాజిట్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,582 వివిధ బ్యాంకు శాఖలు ఉండగా, వీటిల్లో డిపాజిట్లుగా 6,40,566 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ డిపాజిట్లలో కేవలం ఈ మూడు జిల్లాల్లోనే 63.7 శాతం డిపాజిట్ల సొమ్ము ఉండటం గమనార్హం.

> అన్ని రుణాలు రూ.6,43,750 కోట్లు
> యాసంగిలో ఇచ్చింది రూ.13 వేల కోట్లే
> రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదిక

## సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### పార్టీని బలోపేతం చేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి

గురువారెడ్డి భవన్‌లో అదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మేధావులపైన కుట్ర కేసులు పెడుతుందన్నారు. బిజెపి హయాంలో ప్రాథమిక హక్కులు కూడా దక్కకుండా పోతున్నాయన్నారు. దేశ సంపదను కొంత మంది గుప్పెట్లో ప్రధాని మోడీ దాచిపెడుతుండడంతో కార్పోరేట్ రంగం నిర్వీర్యమై 20 కోట్ల మంది వలస కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశంలో కోట్లా మంది ప్రజలు ఉపాధి కరువై ,విద్య వైద్యం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కెసిఅర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాన్నారు. పాలక ప్రభుత్వాలపై ఎప్పటికప్పుడు పోరాటలు చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే సీపీఐ ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్య వర్గ సభ్యులు వెల్పుల బాలమల్లు, యెడల వనేష్, కనుకంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండదండలు

### ఎన్ఎయుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూరి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో అవక తవకలపై అభ్యర్థులు పోరాటానికి ఎన్ఎస్‌యుఐ అండగా నిలిచిందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూరి అన్నారు. తమ పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిన టిఎస్ఎల్ పిఆర్‌బి మార్కులు కలిపిం దన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై అభ్యర్థుల న్యాయపోరాటానికి దిగివచ్చిన టిఎస్ఎల్‌పిఆర్‌బి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. తమ పోరాటం ఆగేది లేదన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో జరిగిన అవకతవ కలపై ముఖ్యంగా లాంగ్‌జంప్ విషయంలో అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

# వైద్యం అందని రోగుల అవస్థలు మీకు కనిపించడం లేదా?

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య అందక రోగులు పడుతున్న అవస్థలు, ఆర్తనాదాలు మీకు కనిపించడం లేదా? అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్లు ఉందని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విడుదల చేసిన హెల్త్ రిపోర్టు అన్నారు. అబద్దాలు అతికినట్లు చెప్పినా అవి నిజాలు అయిపోవు మంత్రి అన్నారు. పరికరాలు సమకూర్చినం, భవనాలు కట్టినం అన్ని గొప్పలు చెప్తే సరిపోతుందా అన్నారు. పిహెచ్‌సి నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వస్తున్న రోగుల సంఖ్య ఎంత? వారికి వైద్య అందిస్తున్న సిబ్బంది ఎంత అన్నారు. వైద్యం అందక రోగుల అర్ధనాదాలు మీకు కనిపించవు అన్నారు. సర్కారు దవాఖానాలో వైద్యం అందక చచ్చే చావులు కనిపించవు అన్నారు. మెటర్నిటీ మరణాలను ఆపలేని మీ ప్రభుత్వం, మెరుగైన వైద్యంలో తెలంగాణ నెంబర్ వన్ చెప్పడం సిగ్గు చేటు అనిపించడం లేదా అన్నారు. ఆసుపత్రుల్లో నర్సులు ఉంటే డాక్టర్ ఉండరు, డాక్టర్ ఉంటే ఇతర సిబ్బంది ఉండరన్నారు. ఎక్స్ రే, సిటీ స్కాన్, టీఫా స్కాన్ లాంటి యంత్రాలకు టెక్నిషియన్‌లు లేక ఎన్నో ఆసుపత్రులు మూలకుపడ్డాయన్నారు. జిల్లా ఆసుపత్రిలో 300 మంది సిబ్బంది ఉండాల్సిన చోట 30 మందితో వైద్య అందించడం అభివృద్ధి అంటారా అటూ ప్రశ్నించారు. మహానేత హయాంలో అద్భుతంగా అమలయిన ఆరోగ్యశ్రీని పథకాన్ని డెత్‌బెడ్ ఎక్కించా రన్నారు. రూ.800కోట్ల బకాయిలు పెట్టారు. మీరు బిల్లులు ఇవ్వడంలో కార్పోరేట్ దవాఖానాలు కేసులు తీసుకోవడం మానేసినట్లు తెలిపారు. 108ని కోమాలో, 104ను మాయం చేశారన్నారు. మొత్తం మీదరు చెప్పిన ఆరోగ్యశ్రీ ప్రగతిని మసిపూసి మారేడు కాయ చేసినట్లుగానే ఉందన్నారు.

> వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుపై
> వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం

## ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి



ప్రమాదం జరిగిన స్థలంలో బోల్తాపడిన ఆటో

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నేరడిగొండ మండలంలోని బోరిగాం రోడ్డువద్ద గల జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడి గొండ నుంచి వాంకిడి గ్రామానికి వెళ్తున్న ఆటో ను వెనక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఆటోలో ఉన్న షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. ఆటోలో ఉన్న మరో ఇద్దరు ప్రయాణీకులు రాజ్‌కుమార్, ఈశ్వర్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక ఎస్సై సాయ న్న సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాయ పడ్డవారిని చికిత్స నిమిత్తం నిర్మల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి అనీల్ జాదవ్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజు లో 2 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,41,494పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 2504 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,92,747మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,363మంది కోలుకోగా (99.51 శాతం) ఆదివారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 20కు చేరింది. ఆది వారం జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదు అయ్యింది.

# వీరశైవ లింగాయత్‌లను ఒబిసి జాబితాలో చేర్చాలి

### బిసి సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్, లింగ బలిజలను వెంటనే ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా డైరీని ఆవిష్క రించిన అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లకు రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులను కూడా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్‌లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, పంచాయత్, అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని అన్నారు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జాబితాలో తామున్నామని, ఉన్నామని, ఈ పార్లమెంట్‌లోనే తమను ఎంబీసీ జాబితాలో చేర్చే విధంగా తీసుకోవాలన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లతో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా ఈ వర్గాల కోసం 85శాతం మార్జిన్‌మనీతో రుణాలు మంజూరు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక భవనాలను నిర్మించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది జనాభా ఉన్న తామ సంక్షేమం విషయంలో విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాము బీసీ జాబితాలో ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.



సంఘీభావం తెలుపుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదెకరాల స్థలాన్ని కేటాయించి సంక్షేమ భవనాన్ని నిర్మించి రుణాలు మంజూరు చేయాలన్నారు. గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల సంఘమేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి జి.దినేష్ పాటిల్, సంఘం జిహెచ్ఎంసి విభాగం అధ్య క్షుడు పి.శివశరణ్, యువజన అధ్యక్షుడు కె.రాజప్ప, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు లక్ష్మీ సోమశేఖర్, అధ్యక్షురాలు శెట్టి మంజుల, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పి.భరత్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

### పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ అధ్యక్షుడు సత్యబాబుబోస్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతార్త:** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని అఃలభారత కిసాన్‌సభ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ బిడిఎ సత్యబాబుబోస్ డిమాండ్ చేశారు. ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో తెలంగాణ అగ్రి నెట్వర్క్, సిబిజిఎ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో హాజరై ప్రసంగించారు. తెలంగాణ అగ్రి నెట్‌వర్క్, సీబీజీఏ రాష్ట్ర సమన్వయకర్త సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10శాతంకుపైగా కేటాయించాలని, కనీస మద్దతు ధర అమలుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పూర్తి సబ్సిడీతో విత్తనాలు అందించాలని, తదనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, కెవిపిఎస్ రాష్ట్రకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీబీజీఏ ప్రతినిధి సోమశేఖర్, పిఎంసి నేతలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలతో రైతుల మెరుపు ధర్నా

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌ను కోతలు పెడుతుండడంతో సాగు నీరు అందక పంటలు ఎండి పోతున్నాయని వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం వరంగల్ జిల్లాలోని రైతులు మెరుపు ధర్నాకు దిగారు. జిల్లాలోని నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామంలో వ్యవసాయానికి సరఫరా చేస్తున్న కరెంటును ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని ఆగ్రహించిన రైతులు విద్యుత్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని చెబుతున్నా, అధికారులు వాటిని అమలు చేయడం లేదని మండిపడ్డారు. గ్రామంలో కనీసం 10 నిముషాలకు ఒకసారి కరెంట్ పోతోందని, ఇందువల్ల పంటల పొలాలకు తడులు అందక ఎండిపోతుండగా, మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ధర్నాతో కేసముద్రం-నెక్కొండ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# భారత్ స్పిన్నర్ల ధాటికి కివీస్‌కు వణుకు




### 99 పరుగులకే ఆలౌట్ అయిన న్యూజిలాండ్‌జట్టు
### ఆరు వికెట్ల తేడాతో భారత్ విక్టరీ
### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్

**లక్నో:** న్యూజిలాండ్‌తోజరిగిన కీలక రెండో టి20 మ్యాచ్‌లో ఆదివారం భారత బౌలర్లు ఈసారి సత్తాచూపించారు. న్యూజిలాండ్ బ్యాటర్లు మొత్తంచేతులెత్తేసారు. భారత్ స్పిన్ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడారు. దాంతోముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 99 పరుగులు మాత్రమేచేసి చెత్తరికార్డు తమపేరిట రాసుకుంది. టి20 ఫార్మాట్‌లో న్యూజిలాండ్‌కు ఇది అతితక్కువ స్కోరు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కెప్టెన్ మిచేల్‌శాంట్నర్ 19 నాటౌట్‌గా నిలిచాడు. ఒక్కడే టాప్‌స్కోరరుగా నిలిచాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ రెండు వికెట్లు తీయగా హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేంద్రచాహల్, దీపక్‌హుడా, కుల్దీప్‌యాదవ్ తలోవికెట్‌తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది.పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉండటంతో రెండో ఓవర్‌లోనే స్పిన్నర్‌ను రంగంలోకి దింపిన హార్దిక్ పాండ్యా ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో డేంజరస్‌ఫిన్ అలెన్‌ను యుజ్వేంద్రచాహల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా మరుసటిఓవర్‌లో సుందర్‌సూపర్‌ఫామ్‌లో ఉన్న డెవాన్‌కాన్వే 11 పరుగులకే క్యాచౌట్‌గా క్రీజును వీడేలాచేసాడు. దాంతో పవర్‌ప్లేలో న్యూజిలాండ్ 2 వికెట్లనష్టానికి 33 పరుగులేచేసింది. పవర్‌ప్లే తర్వాత దీప్‌హుడా స్టన్నింగ్ డెలివరీతో గ్లేన్‌ఫిలిప్స్ ఐదు పరుగులకే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బౌండరీతో జోరుచూపించిన డారిల్ మిచెల్‌ను కుల్దీప్‌యాదవ్ సూపర్‌స్పిన్‌తో విడదీసాడు డారిల్‌మిచెల్‌ఖ ఎనిమిదిపరుగులవద్దనే ఔట్‌చేసాడు. ఈ వికెట్ ఈమ్యాచ్‌కే హైలైట్ అని చెప్పాలి. ఈక్రమంలో ఆత్మరక్షణగా ఆడిన చాప్‌మాన్ 14ను కుల్దీప్ సూపర్‌ఫీల్డింగ్‌తో రనౌట్‌చేసాడు. ఈక్రమంలో నిదానంగా ఆడుతున్న బ్రేస్‌వెల్ 14ను పాండ్యా పెవిలియన్‌చేర్చగా అర్ష్‌దీప్‌సింగ్ తన 18వ ఓవర్‌లో సోదీ ఒకటి, ఫెర్గ్యూసన్ లను పరుగులులేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. 19వ ఓవర్‌లో జకోబ్ బౌండరీబాదడంతో 11పరుగులురాగా చివరి ఓవర్‌ను కట్టడిగా వేసిన అర్ష్‌దీప్‌సింగ్ ఐదు పరుగులు మాత్రమే ఇచ్చి కివీస్‌ను స్వల్పస్కోరుకు పరిమితంచేసారు. ఈమ్యాచ్‌లో 13 ఓవర్లు వేసిన భారత స్పిన్నర్లు 55 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లుతీసారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్ నిలిచాడు. రెండోమ్యాచ్ భారత్ విజయంతో టి20 సిరీస్ సమం అయింది. మూడో నిర్ణయాత్మక టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్ వేదికగాజరుగుతుంది. 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగినభారత్ 17 పరుగు లవద్ద గిల్ వికెట్‌ను కోల్పోయింది. రాహుల్ త్రిపాఠితోకలిసి మరో ఓపెనర్ ఇషాన్‌కిషన్ 32 బంతుల్లో 19 పరుగులుచేసి మెరుగుపరిచాడు. కానీ జట్టు స్కోరు 46 పరుగులవద్ద ఇషాన్ రనౌట్ అయ్యాడు. కాసేపటికే ఇష్‌సోదీ బౌలింగ్‌లో రాహుల్‌త్రిపాఠి స్వీప్‌షాట్‌కు యత్నించి బౌండరీలైన్‌దగ్గరున్న గ్లెన్‌ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 10.4ఓవర్లలో 50 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. బ్రాస్‌వెల్‌వేసిన 13వ ఓవర్ చివరిబంతికి సూర్యకుమార్‌యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను ఫీల్డర్ అందుకోవడంలో విఫలం అయ్యాడు. గ్లెన్‌ఫిలిప్స్ వేసిన మరుసటి ఓవర్‌లోడ్రామా చోటుచేసుకుంది. సూర్య రివర్స్ స్వీప్‌షాట్‌ఆడేందుకు యత్నించి విఫలం కాగా న్యూజిలాండ్ పీల్డర్లు అప్పీలుచేసారు. కానీ సూర్య సింగిల్‌కోసం పరుగెత్తి నాన్‌స్ట్రయికర్ ఎండ్‌లో ఉన్న వాషింగ్టన్‌సుందర్ వారించాడు. కానీ సూర్యపరిగెత్తుకుంట రావడంతో సుందర్ తన వికెట్ వదిలేసుకున్నాడు. దీనంతో భారత్ 70 పరుగులవద్ద నాలుగోవికెట్‌నష్టపోయింది. తర్వాత సూర్య 31 బంతుల్లో 26 నాటౌట్, హార్దిక్20 బంతుల్లో 15 నాటౌట్‌గా నిలిచారు. ఎలాంటి రిస్క్‌లేకుండా ఇద్దరూ ఐదో వికెట్‌కు 31పరుగులు జోడించారు. ఇక చివరి రెండు ఓవర్లలో టీమిండియా విజయానికి 13 పరుగులు అవసరం అయ్యాయి. ఫెర్గుసన్ వేసిన 19వ ఓవర్‌లో హార్దిక్ బౌండరీ బాదాడు. 47 బంతులతర్వాత ఫోర్‌రావడం ఇదే తొలిసారి. చివరిలో టీమిండియా విజయానికి ఆరుపరుగులు కావాల్సి వచ్చింది. 193.వ ఓవర్‌లోసూర్య ఇచ్చిన రిటర్న్‌క్యాచ్‌ను బౌలర్ టిక్నర్ అందుకోలేకపోవడంతో సింగిల్‌వచ్చింది. దీనితో భారత్ విజయానికి 3 బంతుల్లో నాలుగుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాత బంతికి సింగిల్‌రావడంతో రెండు బంతుల్లో మూడు పరుగులుగా మారింది. మిడాఫ్‌మీదుగా ఫోర్‌కొట్టిన సూర్య జట్టును గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో సూర్య బాదిన ఏకైక బౌండరీ ఇదేకావడం గమనార్హం.



## అండర్19 మహిళల టి-20
# ప్రపంచకప్ విజేతగా భారత్

### 68 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్
### భారత్ ఉమన్ బౌలర్ల సంచలన ప్రదర్శన

**పోచెఫ్స్‌రూమ్:** అండర్19 మహిళల టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సంచలన ప్రదర్శనలతో టైటిల్‌దిశగా అడుగులు వేసింది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో భారత బౌలర్లు విజృంభించడంతో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 17.4 ఓవర్లలో కేవలం 68 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌ను ముద్దాడారు. 14.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సాధించారు. దీనితో మొట్టమొదటి అండర్19 టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. టిటాస్ సాధు, అర్చనాదేవి, పర్శవిచోప్రా తలో రెండు వికెట్లుతీసి ఇంగ్లండ్ వెన్ను విరిచేసారు. మన్నత్ కశ్యప్, షెపాలివర్మ, సోనమ్ యాదవ్ చెరోవికెట్‌తీసి తమ పాత్రలకు న్యాయంచేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో నియామ్ హోలాండ్ 10, ర్యానా మెక్‌డొనాల్డ్‌గే 19, అలెక్సా స్టోన్‌హౌస్ 11, సోఫీ స్మేల్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా కూడా ఆరంభంలోనే తడబడుతోంది. 3.4 ఓవర్లలోనే భారత జట్టు ఫామ్‌లో ఉన్న ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఐదు ఓవర్ల తర్వాత టీమిండియా స్కోరు 27/2గా ఉంది. షెపాలి వర్మ శ్వేత్‌సెహ్రావత్ ఐదు తక్కువస్కోర్లకే పవిలియన్‌చేరారు. తెలుగు అమ్మాయి గొంగడి త్రిషతో కలిసి మూడో నంబర్ బ్యాటర్ సైమ్యతివారి స్కోరుబోర్డును ముందుకుతీసుకెళ్లారు. పదిఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్లనష్టానికి 48 పరుగులుచేసిన భారత్ విజయానికి చేరువయింది. ఆరంభంలో అప్రమత్తంగా బ్యాటింగ్‌చేసిన త్రిష జట్టును సురక్షిత స్థితిలో నిలిపాక బ్యాట్‌ఝుళిపించింది. 29 బంతుల్లో 24 పరుగులుచేసిన త్రిష విజయానికి మూడు పరుగుల దూరంలో ఔట్ అయింది. హ్రిశిత బసుతోకలిసి సౌమ్య తివారి 37 బంతుల్లో 24 నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు. ఇంగ్లండ్ జట్టులో హన్నా బేకర్, కెప్టెన్‌గ్రేస్ స్క్రివెన్స్ తలోవికెట్‌తీసారు.

# ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా నొవాక్ జకోవిచ్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా సెర్బియన్ టెన్నిస్‌స్టార్ నొవాక్ జకోవిచ్ నిలిచాడు. గ్రీస్‌కు చెందినమూడో సీడ్ సిట్సిపాస్‌తో ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో 6:3, 7:6, 7:6తేడాతో జకోవిచ్ వరుస సెట్లలో గెలుపొందాడు. దీనితో రికార్డుస్థాయిలో పదోసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించిన ఆటగాడిగా రఫెల్ నాదల్(22) రికార్డును జకోవిచ్ సమం చేసాడు. ఆస్ట్రేలియాఓపెన్ గెలవడంద్వారా జోకర్‌మరోసారి టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకోనున్నాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన ఫైనల్‌లో 35 ఏళ్ల జకోవిచ్ తన అనుభవాన్ని రంగరించి ఆడాడు. మూడోసెట్‌లోను ప్రత్యర్థిపై ఆధిక్యాన్ని కనబరిచాడు. 2021 ఫ్రెంచ్‌ఓపెన్‌ఫైనల్‌లో సిట్సిపాస్‌ను ఓడించిన జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్‌లోనూ అదేఫలితాన్ని పునరావృతంచేసాడు. దీనితో సిట్సిపాక్‌పై తన విజయాల రికార్డును జకోవిచ్ 11:2కు మార్చుకోగలిగాడు. ఆసీస్ ఓపెన్ ఫైనల్‌లో గెలవగానే జకోవిచ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లోజకోవిచ్‌వరుసగా 28 మ్యాచ్‌లు గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ గెలిచిన ఆటగాల్లపరంగాచూస్తే 22 టైటిళ్లతో నాదల్ తొలిస్థానంలో ఉన్నాడు. జకోవిచ్ ఇపుడు ఆతడినిసమం చేసాడు. రోజర్ ఫెదరర్ 20 గ్రాండ్‌స్లామ్ విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. కరోనా వ్యాక్సిన్ వేయించుకోలేదన్న కారణంతోయుఎస్ ఓపెన్‌కు దూరం అయ్యాడు. కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకుని జకోవిచ్‌ను అమెరికా దేశంలోకి అనుమతించలేదు. దాంతో తాను యుఎస్ ఓపెన్‌లో ఆడలేకపోతున్నట్లు జకోవిచ్ తెలిపాడు. జకోవిచ్ యుఎస్ ఓపెన్‌టైటిల్‌ఖ మూడుసార్లు గెలిచాడు. ఆరుసార్లు రన్నరప్‌గా నిలిచాడు.



# వన్డే ప్రపంచకప్ ఈ సారి భారత్‌దే

### బిసిసిఐ మాజీ ఛీఫ్ గంగూలీ ధీమా

**న్యూఢిల్లీ, జనవరి 29:** స్వదేశంలో ఈ ఏడాది జరగనున్న వన్డేప్రపంచకప్‌ను భారత్‌కచ్చితంగా గెలుచుకుంటుందని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయ పడ్డారు. భారత జట్టుకు అన్ని విభాగాల్లో సమంగా ఉందని ప్రపంచకప్‌లోకూడా అదరగొడుతుందని గంగూలీ జోస్యం చెప్పాడు. కాగా 2013లోఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటినుంచి ఒక్క ఐసిసి టైటిల్‌ను కూడా టీమిం డియా సొంతంచేసుకోలేకపోయింది. ఈ క్రమంలో వన్డేప్ర పంచకప్‌ను గెలిచి పదేళ్లనిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ప్రపంచ క్రికెట్‌లో భారతజట్టు ఎప్పటికీ బలమైన జట్టుగానే ఉంటుంది. భారత్‌వద్ద ఎంతోమందిప్రతిభ ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. ఎప్పటికీ టీమిండియా బలమైన జట్టుగారాదు. ప్రస్తుతం చాలామందిఆటగాళ్లకు ఆడేఅవకాశంకూడా రావడంలేదు.



రాహుల్‌ద్రవిడ్, రోహిత్‌శర్మ, సెలక్టర్లకు నేను ఒకే సలహా ఇవ్వాల నిభావస్తున్నట్లు గంగూలీ చెప్పాడు.ప్రపంచ కప్‌వ రకూ అదే జట్టును కొనసాగించాలని, ప్రపంచకప్‌లాంటి మార్క్యూ ఇవెంట్‌లో ధైర్యంగా ఆడాలని, ట్రోఫీని గెలిచిన ఆటడినా ఫియర్‌లెస్‌క్రికెట్ కావాలని శుభ్‌మన్‌గిల్, రోహి త్‌శర్మ, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్; హార్దిక్ పాం డ్యావంటిస్టార్ ఆటగాళ్లుప్రస్తుతం భారత జట్టులో ఉన్నా రని, బుమ్రా జడేజా కూడా తిరిగి జట్టులో చేరుతున్నా రని కాబటి భారత జట్టుకు తిరుగుండదని గంగూలీ వెల్ల డించాడు. కాగా వన్డే, టి20ల్లో టీమిండియా నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# వచ్చే నెల నుంచి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** 2023 సంవత్సరం మొదటి నెల ముగియబోతోంది. ఆ తర్వాత కొత్త నెల కొత్త మార్పులతో ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 1 నుంచి అనేక నియమాలు మార బోతున్నాయి. వీటి ప్రభావం సామాన్య ప్రజలపై కూడా ఉంటుంది. దీనితో పాటు ఆర్థిక మంత్రి




నిర్మలా సీతారామన్ కూడా ఇదే రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇందులో అనేక ప్రకటనలు ఉండవచ్చు. కొన్ని నియమాలు కూడా మార వచ్చు. నివేదిక ప్రకారం జనవరి 31 నుంచి ట్రాఫిక్, ప్యాకేజింగ్, గేమింగ్, ఆదాయపు పన్ను శాఖ, వేతనానికి సంబంధించిన కొన్ని నిబంధనలు ప్రారంభమవుతాయి. ముందస్తుగా కొన్ని నిబంధనలు తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే ప్రతి నెల కొత్త కొ రూల్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు, వాహనాలు, ఆదాయానికి సంబంధించి ట్యాక్స్ విషయంలో నిబంధనలు మారుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరంకానున్నాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు నేరుగా ఖాతా నుంచి తీసివేయబడతాయి. రూ.10వేల వరకు జరిమానా విధించవచ్చు. లేన్ వెలుపల డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయ్యే అవకాశం ఉంది. దీంతో వాహన దారుల జేబులకు చిల్లులుపడే అవకాశం ఉండడంతో పాటు కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ కోసం కొత్త నిబంధనలు ముసాయిదాను విడుదలచేసింది. ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీని ప్రకారం స్వీయ నియంత్రణ సంస్థతో నమోదు చేసుకున్న అన్ని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు రిజిస్ట్రేషన్ సైన్ తప్పనిసరి. దీనితోపాటు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో నమోదు చేసుకోవడం కూడా అవసరం. గేమ్‌లో పాల్గొన్న గేమర్‌ల ఉపసంహరణలు, రీఫండ్‌లు, ఫీజుల గురించిన సమాచారం కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి కొత్త ప్యాకే జింగ్ నిబంధనలుఅమలు చేయనుంది. కొత్త నిబంధనల వల్ల ప్రజలకు కూడా ప్రయోజనం ఉంటుంది. ఎడిబుల్ ఆయిల్, మైదా, బిస్కెట్లు, పాలు, నీళ్లు, బేబీ ఫుడ్, సిమెంట్ బ్యాగులు, డిటర్జెంట్లు, బ్రెడ్, పప్పులు, తృణ ధాన్యాలు వంటి 19 రకాల వస్తువుల ప్యాకింగ్‌పై సమాచారం అందించడం తప్పనిసరి. ఇందులో మూలం దేశం, తయారీ తేదీ, బరువు ఉంటాయి. జనవరి 31 తర్వాత ఆదాయపు పన్ను శాఖలోని అనేక నిబంధనలు మారవచ్చు. 2023-24 బడ్జెట్‌లో ప్రకటించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సి కింద ప్రభుత్వ పథకాలపై పన్నుమినహాయింపు సౌకర్యం అందుబాటులో ఉంది. ఇందులో కూడా మార్పులు ఉండ వచ్చు. 2014 సంవత్సరం నుంచి, మిన హాయింపు గరిష్టపరిపతి రూ.1.5 లక్షలు. కానీ నివేదిక ప్రకారం, దీని పరిమితి రూ.2.5 లక్షల వరకు పెరుగుతుంది. ఇది కాకుండా, గృహరుణ మినహాయింపును కూడా పెంచాలని భావిస్తున్నారు. 2023బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త అందించనున్నట్లుతెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతం ఫిట్‌మెంట్‌ఫ్యాక్టర్‌లో పెరుగుదలఉండవచ్చు. ప్రస్తుతం రూ.18వేలుగా ఉన్న కనీస వేతనం రూ. 26వేలకు పెంచవచ్చు.

# దిగిరానున్న గోధుమ పిండి ధర..

**ముంబై, జనవరి 29:** గత కొంత కాలంగా పెరుగుతూ వస్తున్న గోధుమల ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా క్వింటాల్ గోధుమలకు రూ.2,350 రిజర్వ్‌ధరతో పాటు రవాణా ఖర్చుతో పాటు ఫిబ్రవరి 1 నుంచి వారంవారీ ఇ-వేలాన్ని ప్రారంభిస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలిపింది. దీని కింద 25 లక్షల టన్నుల గోధుమలను బల్క్ వినియోగదారులకు విక్రయించాలని ఎఫ్‌సిఐ భావిస్తోంది. పెరుగుతున్న గోధుమలు, గోధుమ పిండి ధరలను నియంత్రించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద బహిరంగ మార్కెట్‌లో తన బఫర్ స్టాక్ నుంచి మూడు మిలియన్‌టన్నుల గోధుమలను విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ గోధుమలతో చేసిన పిండిని కిలో రూ.29.50-30 కంటే ఎక్కువ ధరకు విక్రయించారు. ప్రస్తుతం కిలో పిండిధర రూ.36-38గా ఉంది. ఈ కోణంలో చూస్తే పిండి రూ.6 నుంచి రూ.8 వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ 30లక్షల టన్నులలో ఎఫ్‌సిఐ 25 లక్షల టన్నుల గోధుమలను ఇ-వేలం ద్వారా పిండి మిల్లుల వంటి బల్క్ వినియోగదారులకు అమ్మనుంది. గోధుమలను పిండిగా మార్చేందుకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు 2లక్షల టన్నులు, ఇతర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు 3 లక్షల టన్నులు సబ్సిడీపై ఇవ్వనున్నారు. ఇలా తీసుకున్న వారు కిలో రూ.29.50 కంటే ఎక్కువ ధరకు విక్రయించకూడదు. నేడో రేపో టెండర్లు పూర్తవుతాయని, బుధవారం ఇ-వేలం నిర్వహిస్తామని ఎఫ్‌సిఐ ఛైర్మన్ తెలిపారు. ఫిబ్రవరి 1న తొలి వేలం నిర్వహిస్తామని, మార్చి 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. క్వింటాల్‌కు రూ.2,350 రిజర్వ్ ధరతో పాటు సరుకు రవాణా ఛార్జీలతో గోధుమలను అందిస్తామని చెప్పారు. మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో సుమారు 5లక్షల టన్నులు,



మహారాష్ట్రలో 4 లక్షల టన్నులు, రాజస్థాన్‌లో 2.5 లక్షల టన్నులు, బీహార్‌లో 1.55 లక్షల టన్నులు, పశ్చిమ బెంగాల్‌లో 1.25 లక్షల టన్నులు, హర్యానాలో లక్ష టన్నులు గోధుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గోధుమలకు నిర్ణయించిన రిజర్వ్ ధర సముపార్జన ధరకు సమానమని, క్వింటాల్‌కు ఆర్థిక వ్యయం రూ.2,654 కంటే తక్కువగా ఉంటుందన్నారు.

# వాణిజ్యం

# గూగుల్ ఆండ్రాయిడ్ ఫోన్లలో మార్పులు

**వాషింగ్టన్, జనవరి 29:** ఇప్పటి వరకు స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఇంటర్‌నెట్‌లో ఏమైనా సమాచారం వెతకాలంటే డీఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా గూగుల్ ఉంటోంది. కానీ ఇప్పుడు ఏ సర్వీస్ ద్వారా సమాచారం శోధించాలనేది పూర్తిగా వినియోగదారుని ఐచ్ఛికం కానుంది. ప్రస్తుతం ఈ అవకాశం ఉన్నా, వినియోగించుకోవాలంటే సెట్టింగ్స్ లోపలికి వెళ్లి పలు మార్పులు చేయాల్సి ఉంది. ఈ తరహా మార్పులను యూరప్ దేశాల్లో ఇప్పటికే గూగుల్ అమలుచేస్తోంది. ఈ మార్పు ద్వారా ఫోన్ తయారీదారులు ఆమోదించబడిన ఆండ్రాయిడ్ ఫోర్క్‌డ్ వెర్షన్‌లను రూపొందించే వెసులుబాటు లభిస్తుంది. తద్వారా భారత్‌లో స్థానికంగా తయారు చేయబడిన బార్‌ఓఎస్ ఇన్‌స్టాల్ చేసుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. అంటే ఆపరేటింగ్ సిస్టమ్స్ రూపొందించే మార్కెట్‌లో భారీ పోటీకి తెరతీసినట్లే. ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ అయినా, యాంటీ-ఫ్రాగ్మెంటేషన్ ఒప్పందాలు (ఎఎఫ్ఎ) అమలు చేయాలని గూగుల్ ఇప్పటి వరకు స్మార్ట్‌ఫోన్ల తయారీదారులపై ఒత్తిడి తెచ్చేది. అంటే ఎఎఫ్ఎ మీద సంతకం చేస్తే గూగుల్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందే. దేశంలోని స్మార్ట్‌ఫోన్ తయారీదారులు ఇప్పుడు వ్యక్తిగత గూగుల్ యాప్‌లకు లైసెన్స్ ఇవ్వగలరు. గతంలో జీమెయిల్, గూగుల్ మ్యాప్స్, గూగుల్ ప్లే స్టోర్ ఇన్‌స్టాల్ చేయడానికి గూగుల్ మొబైల్ సర్వీసెస్ (జీఎంఎస్) లైసెన్స్ తప్పదు. ఇప్పటి నుంచి గంపగుత్తగా అనవసరమైన యాప్‌అన్నీ ఇన్‌స్టాల్ చేయకుండా, కావాల్సిన వాటికి మాత్రమే లైసెన్స్ ఇవ్వచ్చు. జీఎంఎస్ లైసెన్సింగ్ ఫీజు తగ్గడం వల్ల చౌక ధరలకే ఫోన్లను




అందించే అవకాశం లభిస్తుంది. యాప్ స్టోర్‌లో కొనుగోళ్లు చేసేటప్పుడు దేశంలోని వినియోగదారులు గూగుల్ పే కాకుండా ఇతర బిల్లింగ్ సిస్టమ్‌ను ఎంచుకోవడానికి గూగుల్ అనుమతిస్తుంది. లాభాల్లో ఎక్కువ వాటాను పొందేందుకు యాప్, గేమ్ డెవలపర్‌లకు ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. సేవా రుసుమును మాత్రమే గూగుల్ వసూలు చేస్తుంది.

# 19 సంస్థలకు సెబి ఝలక్

**ముంబై, జనవరి 29:** సుపీరియర్ ఫిన్‌లీస్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) షేర్లలో మోసపూరిత ట్రేడింగ్‌కు పాల్పడినందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి 19 సంస్థలను సెక్యూరిటీల మార్కెట్ నుంచి నిషేధించింది. చట్టవిరుద్ధంగా రూ.3.89 కోట్ల లాభాలను సొంతం చేసుకున్న విషయం సెబిదర్యాప్తు చేసింది. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్‌లు, వాణిజ్య వివరాలు, కాల్ డేటా రికార్డులు, వాట్సాప్ చాట్‌లు, ఆడియో కాల్ రికార్డింగ్‌ల ఆధారంగా నిషేధం విధించింది. ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు మొదట మార్కెట్ ప్లాట్‌ఫారమ్ నుంచి కొనుగోలు చేశారు. తర్వాత టెలిగ్రామ్ ఛానెల్‌లను నిర్వహించే వ్యక్తుల సహాయంతో, ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లను కొనుగోలు చేయాలని తప్పుడు ప్రచారం చేయించారు. ఇది నమ్మిన చాలా మంది ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు కొనుగోలు చేశారు. దీంతో




స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. దీంతో వారు ప్రాఫిట్ బుక్ చేసుకున్నారని సెబి దర్యాప్తులో తేలింది. "మిలియన్ల మంది ప్రజలు ఉపయోగిస్తున్న టెలిగ్రామ్, వాట్సాప్ మొదలైన సోషల్ మీడియా మెసేజింగ్ అప్లికేషన్‌లనుఉపయోగించడం ద్వారా ఎవరైనా తప్పుడు ప్రచారం చేయడం వల్ల రిటైల్ పెట్టుబడిదారులు నష్టపోతారని సెబి పేర్కొంది. రెగ్యులేటర్, ప్రైమా ఫేసీ, 14 ఎంటిటీల ఖాతాలకు పెద్ద మొత్తంలో చట్టవిరుద్ధమైన లాభాలు వచ్చినట్లు సెబి కనుగొంది. మిగిలిన ఐదు ఎంటిటీలు వారి ట్రేడింగ్ ఖాతాలలో చట్టవిరుద్ధమైన లాభాలను పొందేందుకు వీలు కల్పించాయని తెలిపింది.

# హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, జనవరి 29:** దేశంలో అనేక కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే చాలా కంపెనీలు తమ ఉద్యోగాలను తొలగించగా, అదే దారిలో మరి కొన్ని కంపెనీలు వస్తున్నాయి. దానితో పాటు ఆ ఉద్యోగులకు మరో పెద్ద సమస్య రాబోతోంది. ఈ ఉద్యోగులను కంపెనీ అందించిన పర్సనల్ హెల్త్ కవరేజ్ ప్లాన్ ఇప్పుడు మూసివేసి అవకాశాలున్నాయి. ఉద్యోగం మానేసిన తర్వాత అటువంటి సమయంలో ఉద్యోగుల కోసం వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ ప్రణాళిక గతంలో కంటే చాలా ముఖ్యమైనది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, షేర్‌చాట్, స్విగ్గీతో సహా అనేక పెద్ద కంపెనీలలో తొలగింపులు జరుగుతున్నాయి. కంపెనీలు వేలాది మందిని ఉద్యోగాల నుంచి దూరం చేశాయి. మీడియా నివేదికల ప్రకారం, ఈ రిట్రెంచ్‌మెంట్‌లో తొలగించబడిన ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. అలాగే యజమాని అందించే ఆరోగ్య బీమాను కూడా కోల్పోయారు. ఈ పరిస్థితులలో తొలగించబడిన ఉద్యోగులకు వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ గతంలో కంటే చాలా ముఖ్యమైనదిగా మారింది. కరోనా మహమ్మారి కాలంలో ఆరోగ్య బీమా అనేది ముఖ్యమైనదిగా మారిపోయింది.




కోవిడ్ తర్వాత చాలా మంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకుంటున్నారు. ఇంతకుముందు వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీ సహాయంతో ఏదైనా తీవ్రమైన అనారోగ్యం లేదా ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు ఆర్థిక భద్రతను పొందుతారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా అవసరం. వ్యక్తిగత ఆరోగ్య బీమా కవరేజీ లేకుండా ఏదైనా వైద్య ఖర్చుల భారాన్ని వారు స్వయంగా భరించాలి. మెటా, అమెజాన్, గూగుల్, ఐబిఎం, మైక్రోసాఫ్ట్ వంటి పలు టెక్ కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై నలుగురిలో ముగ్గురు ఉద్యోగులు కోల్పోవాల్సి వస్తోందని నివేదికలు వెలువడుతున్నాయి. నలుగురు భారతీయులలో ముగ్గురు ఉద్యోగాలు కోల్పోతామనే భయంతో ఉన్నారు. ఇందులో ధనిక వర్గాల్లో 32 శాతం, 36-55 యేళ్లలోపు 30శాతం, జీత భత్యాల తరగతిలో 30శాతం ఉద్యోగాలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14